# పిడుగుపాటుకు ఎద్దు మృతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని బాలాజీ నగర్ గ్రామానికి చెందిన అజ్మీర సారయ్య అనే రైతుకు సంబంధించిన ఎద్దు మంగళవారం రాత్రి పిడుగు పడి మతిచెందింది. ఎద్దు విలువ 60 వేల రూపాయలు ఉంటుందని, అదును సమయంలో ఎద్దు మతి చెందడం బాధాకరమని గ్రామస్తులు తెలిపారు. వ్యవసాయంపై పూర్తిగా ఆధారపడి జీవించే సారయ్యకు ప్రభుత్వం సహకారం అందించాలని కోరుతున్నారు. మండలంలోని పస్రా గ్రామంలోని వైన్ షాప్ సమీపంలో కూడా తాడిచెట్టుపై పిడుగు పడి మంటలు చెలరేగాయి. మంగళవారం అంగడి కావడంతో ఆ ప్రాంతంలో జనం అధికంగా ఉండడంతో మంటలను చూసి బెంబేలెత్తిపోయారు.


నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

గురువారం 22 జూన్ 2023 1


# '19మంది ఉద్యోగులు' బదిలీ....



నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం స్టోర్ రూమ్ లో పనిచేస్తున్న 19 మంది ఉద్యోగులను జెన్కో సిఎండి ప్రభాకర్‌రావు బదిలీ చేశారు. స్టోర్ రూమ్‌లో రూ.80 లక్షల విలువచేసే సామాగ్రి దొంగతనంగా ఎత్తుకెళ్లడంతో సీరియస్ గా తీసుకున్న జెన్కో సిఎండి విచారణ చేపట్టారు. అనంతరం కొందరు ఉద్యోగులను బాధ్యులుగా చేస్తూ ఒక ఏడిఈ అధికారి. నలుగురు ఏఈలు. మిగతావారు జేపీఏలు, ఆర్టిజన్ కార్మికులు ఉన్నారు. మరింత విచారణ చేపట్టిన అనంతరం మరి కొంతమంది అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది ఈ విచారణ పూర్తి అయితే అధికారులను సస్పెండ్ చేసే అవకాశం ఉంది.

# మరోమారు వివాదంలో 'తాటికొండ'

- 'రాజీ'పై రచ్చ.. - 'స్టేషన్' బీఆర్ఎస్‌లో గందరగోళం..

నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మరోమారు వివాదానికి కేంద్రంగా మారారు. గతంలో ధర్మసాగర్ మండలం జానకీపురం సర్పంచ్ కుర్సపల్లి నవ్య తనపై ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని సంచలన ఆరోపణలు చేసిన విషయం విదితమే. నేడు తాజాగా నవ్య తనవద్దనున్న లైంగిక వేధింపులు టేపులు ఇవ్వమని వేధిస్తున్నారని, ఇందుకు రూ.20 లక్షలు ఇస్తామని ఎమ్మెల్యే, ఎమ్మెల్యే పీఏ, మరో మహిళా ప్రజాప్రతినిధి ప్రయత్నించారని నవ్య తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వ్యవహారం మరోమారు చర్చనీయాంశంగా మారింది. తన భర్త సైతం తనకు సహకరించడం లేదని, తన భర్తను ఎమ్మెల్యే సన్నిహితురాలు ఒక మహిళ ప్రజాప్రతినిధి ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. 'తాటికొండ' పీఏ తరుచూ ఫోన్‌లు చేస్తున్నట్లు నవ్య ఆరోపించారు. వీరందరిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తన కాపురంలో చిచ్చు పెట్టాడని జానకిపురం సర్పంచ్ కుర్సపల్లి నవ్య తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలోనూ ఎమ్మెల్యే రాజయ్యపై నవ్య ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఈ క్రమంలో పార్టీ నాయకత్వం ఆదేశాలతో 'తాటికొండ' సర్పంచ్ నవ్య వద్దకు వెళ్లి క్షమాపణలు చెప్పారు. తాజాగా నవ్య చేసిన ఆరోపణలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. గతంలో ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసిన సందర్భంలో తనకు సహకరించిన భర్త ప్రస్తుతం ఒక మహిళ ఉచ్చులో పడి సహకరించడం లేదని తెలిపారు. డబ్బుల కోసం తనపై ఒత్తిడి తెస్తున్నాడన్నారు. నలుగురిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని నవ్య ప్రకటించారు. రాజకీయ లబ్ది కోసమే నేను గతంలో ఆరోపణలు చేసినట్లు సంతకం పెడితే ఆర్థికంగా ఆదుకుంటామని తన భర్తపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. సర్పంచ్ నవ్య ఆరోపణలతో 'స్టేషన్' రాజకీయాలు మరింత వేడెక్కాయి. సర్పంచ్ నవ్య ఆరోపణల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందుల్లో వున్న నవ్య భర్త ప్రవీణ్ రాజీ కుదుర్చుకుంటే డబ్బులొస్తాయని భావించి ఆ ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది. ఇదే క్రమంలో గతంలో నవ్య చేసిన ఆరోపణలు రాజకీయ లబ్ది కోసమే చేసినట్లు లిఖితపూర్వకంగా రాయించి సంతకం చేయించి తీసుకురావాలని ఎమ్మెల్యే సన్నిహితులు చెప్పడంతో వ్యవహారం రచ్చకెక్కింది. ఈ విషయంపై నవ్య తీవ్రంగా స్పందించి మరోమారు మీడియా ఎదుట జరిగిన వ్యవహారాలను బహిర్గతం చేసింది.



### కాగితాలపై సంతకం కావాలన్నరు..

రూ.25 లక్షల నిధులిస్తామని చెబితే వెళ్లి ఎమ్మెల్యేను కలిసినట్టు నవ్య భర్త ప్రవీణ్ తెలిపారు. ఇప్పుడు నిధులు లేవు.. ఆర్థికంగా అప్పులపాలయ్యారు కాబట్టి ఆర్థిక సాయం చేస్తామని చెప్పి, అనంతరం రాజకీయ లబ్ది కోసమే గతంలో ఆరోపణలు చేసినట్లు నీ భార్య సంతకం చేసి ఇస్తే డబ్బులిస్తామని చెప్పారని ప్రశాంత్ స్పష్టం చేశారు. గతంలో నా భార్యను ఎమ్మెల్యే వద్దకు తీసుకువెళ్లే ప్రయత్నం చేసిన మహిళా ప్రతినిధే తాజాగా మళ్లీ రాజీ పేరిట తన భార్యతో సంతకం చేయించుకురావాలని చెప్పిందన్నారు. మొదట డబ్బులిస్తామని బతిమిలాడితే గొడవలెందుకని భావించి ఎమ్మెల్యే వద్దకు వెళ్లానే తప్పా నా భార్యను ఇబ్బంది పెట్టడానికి కాదని, రెండోసారి వెళితే కాగితాలపై సంతకాలు చేయాలని ఒత్తిడి తెచ్చారని చెప్పారు. దానికి నేను నిరాకరించానని స్పష్టం చేశారు.

### పోలీసులకు ఫిర్యాదు చేస్తా..

డబ్బుల కోసమే నేను ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నట్లు ఫోన్‌లలో నన్ను ఇబ్బందిపెడుతున్నారని సర్పంచ్ నవ్య ఆరోపించారు. నా భర్తతోపాటు నలుగురిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులతో డబ్బులతో రాజీ కుదుర్చుకుంటే పిల్లలను చదివించొచ్చనే నవ్య భర్త ప్రశాంత్ రాజీ ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తుంది. దీంతో తన భర్త వ్యవహారశైలిపై నవ్య తీవ్ర అసంతృప్తి, ఆగ్రహంతో వున్నారు. ఈ క్రమంలో నలుగురిపై పోలీసు అధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ఈ పరిణామాలు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టిస్తున్నాయి. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో డాక్టర్ తాటికొండ రాజయ్యపై నవ్య చేసిన ఆరోపణలు రాజకీయ దుమారాన్ని సృష్టించాయి.

# సీఎం కేసీఆర్ పేదలకు న్యాయం చేయాలి

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య

నవతెలంగాణ - హనుమకొండ



అమరవీరుల స్తూపం ప్రారంభిస్తున్న సందర్భం గా రాష్ట్రంలోని ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి స్థలం ఇస్తామని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లు పేదలకు పంచుతామని సీఎం కేసీఆర్ ప్రకటించి వారికి న్యాయం చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని వేణుమాధవ్ కళా ప్రాంగణంలో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా సమావేశం జరిగింది. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి అధ్యక్షత వహించగా ఎస్ వీరయ్య హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి పదవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి మాత్రం తీరని అన్యాయం చేస్తుందని అన్నారు.

అధికారంలోకి రాగానే పేదవారందరికీ డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. మరోవైపు కేంద్రంలో డిసెంబర్ 31 2022 వరకు దేశంలో ఇల్లు లేని పేదవారు ఉండరని చెప్పిన నరేంద్ర మోడీ ఇంతవరకు ఆ వాగ్దానం నెరవేర్చలేదన్నారు. దీంతో తిరిగి మళ్ళీ అధికారంలోకి రావడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆ వాగ్దానం నెరవేర్చాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 18న మహబూబాబాద్ లో ప్రారంభమైందని ఈ యాత్ర ఈనెల 27న రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో ముగుస్తుందని ఈ లోగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రతి పేదవాడికి ఇంటి స్థలాలు గానీ డబల్ బెడ్రూంలు గాని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈనెల 27 తర్వాత రాష్ట్రంలోని మిగతా రాజకీయ ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. 125 గజాలు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించే హక్కు అని గుర్తు చేశారు.అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకే కొమ్ముకొస్తున్నాయని అన్నారు. వందల ఎకరాలు భూకబ్జాదారులు కబ్జా చేస్తుంటే ఏమి చేయడం లేదని ఆరోపించారు. పేదవారు 100 గజాల్లో గుడిసెలు వేసుకుంటే పోలీసులతో దాడులు చేపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ పేదవారికి న్యాయం చేసేది ఎర్రజెండా మాత్రమేనని, గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చేవరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి , సిఐటియు కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర నాయకులు ఫైళ్ళ ఆశయ్య, పద్మ జగదీష్, సిఐటియు నాయకులు బోట్ల చక్రపాణి, రాగుల రమేష్, కేవి పీఎస్ నాయకులు మంద సంపత్, చుక్కయ్య ,ఉప్పలయ్య, వేల్పుల సారంగపాణి ,గొడుగు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక వేత్త సీఎం కేసీఆర్

భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేష్

నవతెలంగాణ-మహాదేవపూర్

ఆలయాలను అభివద్ధి చేస్తున్న ఆధ్యాత్మిక వేత్త సీఎం కేసీఆర్ అని భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేష్ కొనియాడారు. మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చండీ హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. 60 సంవత్సరాలు ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు స్పీకర్‌గా చేసిన నాయకులు దేవాలయాల అభివద్ధికి ఏమాత్రం కషి చేయాలేదన్నారు. స్వరాష్ట్రంలో బహుజన నాయకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కషితో కాళేశ్వరం దేవస్థానం అభివద్ధికి రూ.25 కోట్లు కేటాయించడంతో అభివద్ధి చెందుతుందని అన్నారు. గతంలో ధూప దీప నైవేధ్యాలకు కూడా దేవాలయాలు నోచుకోలేదన్నారు. మహాదేవ పూర్ మండలం ఐదు గ్రామాలు అన్నారం బ్రాహ్మణపల్లి సూరారం అంబటిపల్లి బెగుళూర్‌కు దేవాలయాల నిమిత్తం ప్రొసిడింగ్ కాపీలు అందజేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ దేశానికి నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఎంపీపీ బి రాణి బాయి రామారావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ గుడాల అరుణ , ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, ఆలయ ధర్మకర్తలు అరెల్లి సత్యనారయణ గౌడ్, కలికోట దేవేందర్, కుంభం పద్మ దేవుడా శ్యాంసుందర్ , సిర్ప రాజయ్య, రాజయ్య, కష్ణ మూర్తి శర్మ, ఆలయ ఈఓ మహేష్, సర్పంచ్‌లు శ్రీపతి బాపు, నాగుల లక్ష్మారెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, పార్టీ మంథని నియోజక వర్గ మహిళ అధ్యక్షురాలు కేదారి గీత, మండల మహిళా అధ్యక్షురాలు ఒడేటి స్వప్న, మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్ రావు, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ఆలిం ఖాన్, మండల ఉపాధ్యక్షులు చల్ల ఒదేల్, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్‌లు పోత వెంకటస్వామి, గుడాల కష్ణ మూర్తి, నాయకులు పెండ్యాల మనోహర్, తడాకల రమేష్, పోల్సాని వంశీ వర్ధన్ రావు, పూజారులు నాగేష్ శర్మ,ప్రశాంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# మహర్షి పాఠశాల పై చర్య తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహర్షి పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పేరిట విద్య వ్యాపారం చేస్తున్నాయని, అదే క్రమంలో కనీస మౌలిక వసతులు లేకున్నా వేల రూపాయలు ఫీజులు వసూల్ చేస్తున్నారని, ఆ పాఠశాల పై విచారణ జరిపి చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మహర్షి పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడారు. విద్యా సంస్థల్లో వేలాది మంది విద్యాభ్యాసం చేస్తున్నారనీ,పిల్లల పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫార్మ్ బెల్ట్స్ కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. విద్యా హక్కు చట్టాన్ని కనీసం అమలు చేయకుండా తుంగలో తొక్కుతూ పేద విద్యార్థుల రక్తం తాగుతున్నారని అన్నారు. ప్రతి ప్రవేట్ పాఠశాలలో ఎంఈఓ డీఈవోల పర్యవేక్షణ కరువైందని, పట్టించుకునే నాథుడే లేడన్నారు. మహర్షి స్కూల్ గుర్తింపు రిజిస్ట్రేషన్ రద్దుచేసి ఆయా స్కూల్ మూసివేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రకాష్,సింహాద్రి, పట్టణ నాయకులు రాజు,సాయి ధనుష్,సురేష్,నవీన్, పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ శిఖరం ఆచార్య జయశంకర్

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ- హన్మకొండ

ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత ఉద్యమ శిఖరం తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారంప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా హనుమకొండ ఏకశిలాఉద్యానవనం లోని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ ప్రజలను ఉద్యమ దిశగా దారి చూపెట్టిన మహానుభావుడు జయశంకర్ సార్ అని, ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ ప్రజలందరూ ఏకమై తెలంగాణ ఉద్యమం చేపట్టారని అన్నారు. కెసిఆర్ కూడా జయశంకర్ అడుగు జాడల్లో నడిచారని, కానీ, తెలంగాణ సిద్ధించిన తర్వాత జయశంకర్ సార్ లేకపోవడం తీరని లోటు అని అన్నారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి ,తదితరులు పాల్గొన్నారు.





## ఆదర్శప్రాయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్


ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆదర్శప్రాయుడని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ 12వ వర్ధంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శప్రాయుడు జయశంకర్ సార్ అని అన్నారు.నీళ్ల నిధులు నియామకాలు సార్ కల అని, సీఎం కేసీఆర్ ఆకలను నిజం చేసి చూపించారని ప్రశంసించారు. ఇలాంటి మహనీయుడైన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తామని తెలిపారు. జయశంకర్ సార్ తెలంగాణే ఊపిరిగా శ్వాస ఉన్నంత వరకు తెలంగాణ కోసం ఉద్యమించారని ఆయన సేవలను యావత్ సమాజం స్మరించుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జెడ్పి వైస్ చైర్ పర్సన్ కల్లపు శోభ రఘుపతిరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ బుర్ర సునీత, కౌన్సిలర్లు ముంజపల్లి మురళి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



**మహదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 12వ వర్ధంతిని విశ్వబ్రాహ్మణ సంఘం యువజన నాయకులు చీర్లవంచ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జయశంకర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. జయశంకర్ ఆశయ సాధనే కాళేశ్వరం ప్రాజెక్ట్ అని,నదీ జలాల అసమాన పంపిణీ,ఆంధ్ర వలస పాలకుల దోపిడీపై జయశంకర్ పోరాటం చేశారని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ అన్నారు. భూపా లపల్లి జిల్లాకు జయశంకర్ పేరు పెట్టడం,వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం, కులవృత్తుల సంక్షేమానికి రుణాలు అందిస్తున్నందుకు విశ్వ బ్రాహ్మ ణులుగా సంతోషిస్తు న్నామని చీర్లవంచ రమేష్ అన్నారు. వార్డు సభ్యులు కడార్ల శంకర్,కారెంగుల బాపురావు, జీపీ సిబ్బంది సంతోష్, సందీప్,రమేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



**మల్హర్‌రావు :** మండల కేంద్రమైన తాడిచర్ల లో నేషనల్ హుమన్ రైట్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్సీ) మండల కమిటీ అధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధాన కార్యదర్శి జంబోజు రవిందర్, ఉపాధ్యక్షులు బండి సుధాకర్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.



## జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం

కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని మొత్తం అంకితం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని టీపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు కొనియాడారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ 12వ వర్ధంతిని పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గండ్ర సత్యనారాయణ రావు గారు పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు జయశంకర్ సార్ అని అన్నారు. స్వరాష్ట్ర సాధనే ఊపిరి ఉన్నంత వరకు జీవించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. రాష్ట్ర సాధనలో వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈరోజు ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు పేరిట ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రెసిడెంట్ బట్టు కరుణాకర్, ముఖ్య నాయకులు తోట సంతోష్, అంబాల శ్రీనివాస్, బుర్ర కొమురయ్య, ఆకుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ తాగునీరు అందించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని 36 మున్సిపల్ వార్డులకు మిషన్ భగీరథ తాగునీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్లపు సోమయ్య కౌన్సిలర్ బానోత్ పద్మతో కలిసి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల ముందు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఇచ్చి తాగునీరు అందిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు దాటిన తాగునీరందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. పట్టణంలో 21 వేల కనెక్షన్లు ఇవ్వవలసి ఉండగా, 18 వేల కలెక్షన్స్ ఇచ్చామని అధికారులు చెబుతున్నా చాలా కనెక్షన్లకు నీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మరోపక్క 30 నుంచి 40 సంవత్సరాల క్రితం వేసిన పాత పైపులైన్లకు మిషన్ భగీరథ పైప్ లైన్ లింక్ చేయడంతో నీటి ఉధతికి తట్టుకోలేక పాత పైపులైన్లు పగిలి నీరు వృధాగా పోతోందన్నారు. పట్టణంలో మాణిక్య నగర్ తోట బిక్షం నగర్ ఇంకా కొన్ని కాలనీలకు ఇప్పటికీ పైపులైన్లు వేయలేదని దుయ్యబట్టారు. కొన్ని ఇళ్లకు తాగు నీరు రావటం లేదని, వెంటనే పైప్‌లైన్‌లు సరి చేయాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణంలో కొత్త పైపులైను వేసి ప్రతిరోజు మిషన్ భగీరథ తాగునీరు ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసన్నా రాణి, డిఇ ఉపేందర్, ఏ ఈ సురేష్ ధర్నా వద్దకు చేరుకుని నెల రోజులలో సమస్య పరిష్కరిస్తామని ఇంటింటికి నీళ్ళు అందిస్తామని హామీ ఇవ్వడంతో నిరాహార దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం, పట్టణ కమిటీ సభ్యులు రావుల రాజు, చీపిరి యాకయ్య, అల్లి శ్రీనివాస్ రెడ్డి, తోట శ్రీనివాస్, బానోతు వెంకన్న, యమ గాని వెంకన్న, కుమ్మరి కుంట్ల నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి : బీజేపీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నేడు జిల్లా కేంద్రంలో జరిగే బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి కోరారు బుధవారం జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవాలయం సమీపంలోని బహిరంగ సభ జరిగే ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు జరిగే భారీ బహిరంగ సభకు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తో పాటు రాష్ట్ర నాయకులు హాజరు అవుతున్నారన్నారు కావున జిల్లాలోని బిజెపి కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి, అర్బన్ ఉపాధ్యక్షుడు కోరే సుధాకర్, తోట ఓదెలు, కరివేద మనోహర్ రెడ్డి, జోగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయం

ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క

నవతెలంగాణ- ములుగు

దేశం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి బుధవారం పార్టీ కండువా కప్పి సీతక్క ఆహ్వానించి మాట్లాడారు. తొమ్మిదిన్నర యేండ్ల కెసిఆర్ పాలన పై ప్రజలు విసుకు చెందారని, అమలు గానీ హామీలు ఇవ్వడం మాట మార్చడం కెసిఆర్‌కు కొత్తేమీ కాదని విమర్శించారు. కెసిఆర్‌కు రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500 కే గ్యాస్ సిలిండర్, రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ, పోడు భూములకు పట్టాలు, అమరుల కుటుంబాలకు



అండగా ఉంటుందని అన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.

### కుసుమ జగదీష్‌కు ఘన నివాళి

ములుగు మండలం మల్లంపల్లి గ్రామములో జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ ఇటీవలే మరణించిన విషయం విధితమే. కాగా ఆయన దశ దిన కర్మకు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క హాజరై ఆయన చిత్ర పటంకు పూలమాలేసి నివాళులర్పించారు. అలాగే వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన



నూనె సంతోష్ మరణించగా అంతిమ యాత్రలో ఎమ్మెల్యే సీతక్క పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఆమె వెంట ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, ఎంపీటీసీ బానోత్ భాస్కర్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొంతర వేణి కుమార్, శ్యామల జయపాల్ రెడ్డి,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి సుక,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు విరేశ్‌తోపాటు సహకార సంఘం డైరెక్టర్ నక్క సదయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉన్నారు. మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, ఉన్నారు.

## మద్యం మత్తులో పురుగుల మందు తాగి.. వ్యక్తి మృతి

**నవతెలంగాణ-చిట్యాల**

మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గిద్ద ముత్తారం గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్సై ఎండి శకాహాస్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఆవుల సదయ్య (40) తన భార్య మరణించినప్పటి నుండి మద్యానికి బానిసై మద్యం మత్తులో ఈనెల 15న పురుగుల మందు సేవించాడు. వెంటనే బంధువులు గ్రామస్తుల సహకారంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి బంధువు పంచిక కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని పాత రుద్రారం గ్రామానికి జాడి లక్ష్మీకి మంజూరైన రూ 34 వేల విలువైన సీఎం సహాయ నిధి చెక్కును పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు బుధవారం అందజేశారు. అనంతరం రుద్రారం గ్రామంలో అనా రోగ్యంతో మృతి చెందిన స్వర్ణకర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి, యాదగిరి రావు, నారాయణ, వెంకటేష్, సదానందం, రజనీకాంత్ పాల్గొన్నారు.





## గొల్లబుద్దారం సీఆర్పికి ఎమ్మెల్యే అభినందన

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవం మంగళవారం టేకుమట్లలో జరగగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్ల బుద్ధారం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సుచిత్ర గత దశబ్ద కాలంగా విద్యారంగంలో విశిష్ట సేవలందించినందులకు గాను ఉత్తమ ఎంఆర్సిసి సిబ్బందిగా గుర్తించి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాలు శాలువాతో సత్కారించి ప్రశంస పత్రం, మేమోంటో అందించారు. ఈ సందర్భంగా గొల్ల బుద్ధారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.



## భవనంను జెడ్పీ చైర్‌పర్సన్ సందర్శన

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహాదేవపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల ప్రజా పరిషత్ కార్యాలయం భవనంను బుధవారం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ జక్కు శ్రీహర్షిని సందర్శించారు. నూతన భవనం నిర్మాణంలో అమర్చుతున్న వసతుల గురించి ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీపీ రాణిబాయ్ వివరించారు. ఈ నెలాఖరులోగా భవనం లోపల ఫర్నిచర్, ఇతర వసతులు కల్పించి పనులు పూర్తి చేయించాలన్నారు. వారి వెంట మండల పంచాయతీ అధికారి ప్రసాద్, బీఆర్ఎస్ మహాదేవపూర్ మండల శాఖ మహిళ అధ్యక్షులు కేదారి గీతాబాయి, నేతలు బన్సోడ రామారావు, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీధర్ బాబు, తదితరులు ఉన్నారు.



## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదం

**నవతెలంగాణ-మొగుళ్ళపల్లి**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని ఎస్సై జాడి శ్రీధర్ అన్నారు. బుధవారం మండలంలోని కాసులపాడు గ్రామంలో స్థానిక సర్పంచ్ గుంటి లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను నివారించవచ్చన్నారు. ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు.నేను సైతం అంటూ గ్రామస్తులు, దాతల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**నవతెలంగాణ-మహదేవపూర్**

జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ ఎంఆర్సి కార్యాలయంలో బుధవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు, జి. పార్వతి, సి. ఎచ్ మల్లమ్మ, సి. ఎచ్ బుజ్జమ్మ, జి.జిల్లా గౌరవ అధ్యక్షులు కుమ్మరి. చిన్న లక్ష్మయ్య ఉన్నారు.



## సీతక్కను విమర్శించే స్థాయి సతీష్ రెడ్డికి లేదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

ములుగు ఎమ్మెల్యే సీతక్కలు విమర్శించే స్థాయి రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల ఇన్చార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా వెంకటకృష్ణ హాజరై మాట్లాడారు.సీతక్క నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రతి ప్రజా సమస్యపై ప్రజా గళం వినిపిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఆదివాసీ గిరిజన నాయకురాలు అని అన్నారు. ప్రజల అభిమానంతో ప్రజా నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకుని కీర్తి, ప్రతిష్టలు సంపాదించారు తప్ప, శవ రాజకీయాలు చేసే వ్యక్తిత్వం సీతక్కది కాదని అన్నారు. బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్ష పదవి కోసం, ఎమ్మెల్యే పదవుల కోసం జగదీష్‌పై ఒత్తిడి తెచ్చి మతికి పరోక్షంగా కారణం అయ్యారని అన్నారు. సీతక్కని విమర్శించే స్థాయి కానీ, విలువలు కానీ రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి కి లేదని, శవ రాజకీయాలు చేసింది మీరని, జగదీష్ చనిపోయి పది రోజులు కాకముందే పదవులు పంచుకుంటూ నైతిక విలువలు లేకుండా ప్రవర్తిస్తున్నది మీరేనని అన్నారు. సీతక్క ప్రజా సేవ చేశారు తప్ప, మీ నాయకుల లాగా భూ దందాలు, అక్రమ మైనింగ్, మోసాలు చేయలేదని అన్నారు. వెంటనే సీతక్క పై చేసిన అనుచిత వ్యాఖ్యలను సతీష్ రెడ్డి ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంకోసారి సీతక్క గారిపై అసత్య ప్రచారాలు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జంపాల చంద్రశేఖర్, వేల్పుగొండ ప్రకాష్, పొన్నం సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సర్వ మతాలకు సమాన ప్రాధాన్యత

### ఆధ్యాత్మిక దినోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర

**నవతెలంగాణ-భూపాలపల్లి**

తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక అన్ని మతాలకు, తెలంగాణ ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు నడుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలోని బేతేస్తా ప్రార్థన మందిరంలో తెలంగాణ అవతరణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ క్రైస్తవులకు చర్చిల అభివద్ధికి,ముస్లింలకు మసీదుల అభివద్ధికి, హిందువులకు దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ఆధ్యాత్మికతను పెంపొందించిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి హిందువులకు దసరా పండుగ, ముస్లింలకు రంజాన్ పండుగ,క్రైస్తవులకు క్రిస్మస్ పండుగలను రాష్ట్ర పండుగలుగా నిర్వహించుకుంటూ సగర్వంగా పండుగ కానుకలను అందిస్తున్న ఏకంగా ప్రభుత్వం అని గుర్తు చేశారు.అనంతరం క్రైస్తవ సోదరులు ప్రభుత్వం ఎమ్మెల్యే కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జెడ్పి వైస్ చైర్ పర్సన్ కల్లపు శోభ రఘుపతిరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ బుర్ర సునీత, పాస్టర్లు రాజవీరు, సదానందం, స్థానిక కౌన్సిలర్లు ముంజపల్లి మురళి, ప్రజా ప్రతినిధులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

### మహదేవపూర్ మండలంలో...

**మహదేవపూర్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక దినోత్సవం పురస్కరించుకొని మహదేవపూర్ మండలంలోని వివిధ దేవాలయాలకు ధూప, దీప నైవేద్యం స్కీమ్ ద్వారా మంజూరైన ఆలయాలకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ జక్కు శ్రీహర్షిని ఆయా కాపీలను బుధవారం అందజేశారు. అలాగే మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయం యాగశాలలో శ్రీ రుద్ర సహిత చండీహవనం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఆలయ కార్య నిర్వహణాధికారి మహేష్, ఎంపీపీ బన్సొడ రానిబాయి కాళేశ్వరం ఎంపిటిసి రేవల్లి మమత, ఆలయ ధర్మకర్తలు కుంభం పద్మ వెంకట స్వామి, ప్రశాంత్ రెడ్డి, శ్యాంసుందర్ దేవ, ఆరెల్లి సత్యనారాయణ గౌడ్, జెడ్పిటిసి గుడాల అరుణ







కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత మహాదేవపూర్ పీఏసీఎస్ చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి తహసీల్దార్ మాధవి, సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు

### ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు

**చిట్యాల :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం మండలంలోని నైన్ పాక గ్రామంలో నా పాక లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆధ్యాత్మిక దినోత్సవం వేడుకల్ని నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు పెండ్యాల ప్రభాకరాచార్యులు, సహాయ అర్చకులు మియాపూరం రమేష చార్యులు ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పిటిసి గొర్రె సాగర్ సర్పంచి తొట్ల లక్ష్మి ఐలయ్య ఎంపీటీసీ కట్టెకొల్ల రమేష్, దేవాలయ చైర్మన్ బీరవోలు రామ్ రెడ్డి, డైరెక్టర్ దుద్దుకూరి పుష్పలీల గ్రామ కమిటీ అధ్యక్షులు కట్టే కొల్ల రాజు, గ్రామస్తులు నారాయణ నాగరాజు, శ్రీశైలం సంజీవరెడ్డి రమేష్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ హేమాచల లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకున్న కలెక్టర్

**నవతెలంగాణ - ములుగు**

మంగపేట మండలంలోని మల్లూరులోని శ్రీ హేమాచల లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య బుధవారం దర్శించుకున్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగపేట మండలంలోని మల్లూరులోని శ్రీ హేమాచల లక్ష్మినరసింహ స్వామిని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య సందర్శించగా, వేద పండితులు, ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్‌కు ఎదురేగి మేళ తాళాలతో, వేద మంత్రోచ్చారణలతో ఆలయంలోకి స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో నున్న ఈ దేవస్థానం చాలా అద్భుతమైన క్షేత్రం అని అన్నారు. జిల్లాకు సీనియర్ ప్రభుత్వ అధికారులు వచ్చినప్పుడు మేడారం, రామప్ప, లక్నవరం తో పాటు మల్లూరులో దేవస్థానంను కూడా సందర్శించాలని తెలపుతున్నానని అన్నారు. దేవాలయం వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా రోడ్డు, దేవస్తానంలో రేలింగ్ , మెట్లపై రేకుల ఏర్పాటుకు 80 లక్షలు వెచ్చించి అభివద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దూప దీప అర్చకులకు 6వేల నుండి 10 వేలకి గౌరవ వేతనం పెంచడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా దూప దీప నైవేద్యం క్రింద జిల్లాలోని 13మంది అర్చకులకు కొత్తగా మంజూరు ఉత్తర్వులను కలెక్టర్ అంధచేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ తుల రవి, దేవాలయ చేర్మెన్ ముకుందం, ఈఓ సత్య నారాయణ, మేడారం ఈఓ రాజేందర్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ హేమలత, ఎంపిడి ఓ శ్రీధర్, వేద పండితులు, ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తొలకరి రాలేదు.. తొందర పడొద్దు : ఏవో మహేష్

**నవతెలంగాణ-మల్హర్‌రావు.**

తొలకరి రాలేదు.. తొందర పడొద్దని మండల వ్యవసాయ అధికారి మహేష్ రైతులకు సూచించారు. బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ఈ సంవత్సరం వానాకాలంలో సాధారణ వర్షపాతం నమోదు ఇంకా నమోదు కాలేదని, రైతులు ఆందోళనన పడాల్సిన అవసరం లేదన్నారు. వివిధ పంటలను విత్తుకోవడానికి సమయం దాటిపోలేదన్నారు. వరి దీర్ఘ, మధ్య కాలిక రకాలు సాగు చేయాలనుకున్న రైతులు బోరు బావుల కింద నార్లు పోసుకోవచ్చున్నారు. స్వల్ప కాలిక రకాల సాగుకు ఇంకా అనుకల సమయం వుందని, నేరుగా విత్తు పద్ధతులపై (దమ్ముచేసి లేదా దమ్ము చేయకుండా) రైతాంగం ఇంకా వర్షం నమోదు అయ్యే వరకు వేచి చూడాలన్నారు. పత్తి జూలై 20వ తేదీ వరకు విత్తుకోవచ్చన్నారు. తేలిక నేలల్లో 50-60 మిమీ, బరువు నేలల్లో 60-75 మిమీ వర్షపాతం నమోదు అయిన తర్వాత మాత్రమే పత్తిని విత్తుకోవాలన్నారు. పత్తిలో అంతర పంటగా కంది మంచి లాభాలు ఇస్తుందన్నారు. కాబట్టి అంతర పంటల సాగు చేపట్టాలని సూచించారు. కంది పంటను పెసర, మినుము, వేరుశనగ, ప్రత్తి, ఆముదము మరియు ఇతర పంటలతో అంతర పంటగా విత్తుకోవచ్చన్నారు. సరైన యాజమాన్య పద్ధతులు చేపట్టడం ద్వారా ఆగష్టు 15 వరకు కందిని విత్తుకోవచ్చని రైతాంగం గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమయంలో రైతులు పొలాల్లో పెంట తోలుకోవడం , నిస్సారమైన భూములలో చెరువుల్లోని పుటిక మట్టి తోలుకోవడం, పొలం గట్ల పొంటి వుండే చెత్త పిచ్చి చెట్లను కాల్చి వేయడం, నాణ్యమైన విత్తనాలను సేకరించుకోవటం వంటి పనులు చేసుకోవాలని సూచించారు.



## జిల్లాలో తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించాం

### జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

**నవతెలంగాణ - ములుగు**

మనం ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశమందిరంలో తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ అధిత్య, ఎస్పీ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) వైవి గణేష్ లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నేతత్వంలో రాష్ట్రం సుభిక్షంగా, సుఖ సంతోషాలతో, అభివద్ధి చెందాలని పండితులు, ముస్లిం మత పెద్దలు, పాస్టర్ లు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్, బతుకమ్మ, రంజాన్, పండుగలను చాలా గొప్పగా నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేసిందని అన్నారు. జిల్లాలో ప్రసిద్ధి గాంచిన దేవాలయాలు రామప్ప, మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి, మేడారం జాతర అని అన్నారు. ఆలయ పూజారులకు ధూప, దీప గౌరవ వేతనం 6వేల నుండి పదివేల అందించడం జరుగుతుందని అన్నారు. మత పెద్దలతో మాట్లాడుతూ మండలాలలో దేవాలయాలు ప్రార్థన మందిరాలు మసీదులు నిర్మించుకొనుటకు ప్రభుత్వ పరంగా సహకారం ఉంటుందిని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడ్డాక జిల్లాలోని మేడారం జాతరకు 345 కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం కు రూ.50 వేల కోట్లు అభివీద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. పాఠశాల విద్యార్థులకు ఆధ్యాత్మిక దినోత్సవ గొప్పతనం గురించి వివరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో అన్ని మతాలకు అభివద్ధి ఫలాలను అందించిన వివరాలు వివరించారు. అసెంబ్లీ నియోజకవర్గంలో 01 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల సంఖ్య (640) విద్యార్థుల సంఖ్యకు ప్రయోజనం చేకూరుస్తోందని,6602 మంది విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ట్యూషన్ ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ కింద రూ. 4.8592 కోట్లు పొందుతున్నారని అన్నారు.02 మంది విద్యార్థులు ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల పథకం కింద రూ. 0.3091 కోట్లు,షాదీ ముబారక్ పథకం కింద 513 మంది అవివాహిత బాలికలకు రూ. 4.08 కోట్లు,రంజాన్ పండుగ సందర్భంగా 10500 సంఖ్య లో గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. క్రిస్మస్ పండుగ కింద 8000 సంఖ్యలో గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం పై అసెంబ్లీ నియోజకవర్గంలో దావత్ -ఇ- ఇఫ్తార్, క్రిస్మస్ విందు విందు ఏర్పాటు చేస్తున్నారని, 87మంది ఇమామ్‌లు మౌజన్‌లకు గౌరవ వేతనం రూ.2.7579 కోట్లు, 4 కార్లు పంపిణీ చేశారన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సదానందం, మేడారం ఈఓ రాజేందర్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత,జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణి ని, సివిల్ సప్లై జిల్లా అధికారి టి అరవింద్ రెడ్డి, మేనేజర్ పి రాములు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య విద్యుత్ శాఖ డిఇ పి నాగేశ్వరరావు, డిడబ్ల్యూఓ ప్రేమలత, తహశీల్దార్ సత్యనారాయణ స్వామి, అర్చకులు హరీష్, వి.నరేష్ శర్మ, ఎం నరసింహ చారి, డి పురుషోత్తం చార్యులు, నరేష్, క్రైస్తవ మత పెద్దలు బాబురావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 18 దేవాలయాలకు ధూప, దీప, నైవేద్యం పథకం కింద మంజూరు

### దేవాదాయ శాఖ మంత్రి, ప్రభుత్వానికి ప్రత్యేక కతజ్ఞతలు

### మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మంథని నియోజక వర్గంలోని పెద్దపెల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు దేవాలయాలలో చాలా పురాతన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలుగా ఉన్నాయని వీటిని అభివద్ధితోపాటు ధూప దీప నైవేద్య పథకం కింద మంజూరు చేయాలని ఇటీవల దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరుణకర్ రెడ్డికి మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు వినతి పత్రం ద్వారా కోరిన విషయం విధితమే. దీంతో ప్రస్తుతం మంథని నియోజక వర్గంలో 18 దేవాలయాలకు దూపదీప నైవేద్యం పథకం ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడారు. ఇంకా మంథనిలో చాలా దేవాలయాలు ధూప దీప నైవేద్యం మంజూరు లేక ఉన్నాయని వాటికీ కూడా పరిశీలించి మంజూరు చేయాలని కోరారు. మంజురైన దేవాలయాల్లో శ్రీ ఆంజనేయస్వామి సహిత శివ పంచయాన నవగ్రహ సుబ్రమణ్య స్వామి టెంపుల్ - పేరపల్లి కమాన్ పూర్, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం - శాలపల్లి - కమాన్ పూర్, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం - సురయ్య పల్లి - మంథని, శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయం - ఎక్లాస్పూర్- మంథని, శ్రీ విఘ్నేశ్వర మహాగణపతి దేవాలయం - మంథని టౌన్ - మంథని, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం - మైదంబండ - మంథని ముత్తారం,శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం - బుధవారం పేట - రామగిరి, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం - సుందిళ్ల - రామగిరి, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం - బేగంపేట - రామగిరి, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం బ్రాహ్మణవాడ- మాహదేవ్ పూర్, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ - సూరారం - మహాదేవపూర్, శ్రీ అభయ ఆంజనేయస్వామి, కాశీ విష్ణు వందన పంచత దేవాలయం - బెగులూర్- మహాదేవపూర్, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం - అంబటిపల్లి- మహాదేవపూర్, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం - మహా ముత్తారం - మహా ముత్తారం, శ్రీ శివాలయం దేవాలయము - పోతుల వాయి - కాటారం, భక్తాంజనేయ స్వామి దేవాలయం - కాటారం, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం - మలహర్రావు- మలహర్రావు, శ్రీరామ జయం దేవాలయం - అన్నరం- మహాదేవపూర్ ఉన్నాయి. మంథని నియోజకవర్గంనికి ధూప దీప నైవేద్య పథకం కింద 18 దేవాలయాలకు మంజూరు చేసిన దేవాదాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.





## ఏబీవీపీ నాయకులపై కేసు నమోదు చేయాలి

### ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

కరీంనగర్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ నాయకులు పై దాడి చేసిన ఏబీవీపీ నాయకుల పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ డిమాండ్ చేశారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లాలో ఒక ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బుక్స్ యూనిఫామ్ టై లాంటి సామాగ్రి అమ్ముతున్నారని తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం స్కూల్ ఎదుట శాంతియుతంగా నిరసన తెలుపుతున్న క్రమంలో స్కూల్ యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ ఏబీవీపీ గుండాలు ఎస్ఎఫ్ఐ నాయకులపై కర్రలతో దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తుందని ఆ పోరాటాలను చూసి ఓర్వలేకనే సైదాంతికంగ ఎదుర్కోలేక ఇలా భౌతిక దాడులు చేయడం సిగ్గుమాలిన పిరికిపంద చర్య అన్నారు. ఏబీవీపీ కి నిజంగానే విద్యారంగ సమస్యలపై విద్యార్థులపై విద్యా ర్థుల తల్లిదండ్రులు పడుతున్నబాధలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అనేకమైన సమస్యలు ఉన్నాయి వాటిపై పోరాటాల్లో ముందుకు రావాలన్నారు. ఏబీవీపీ కి సపోర్ట్ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలను ప్రభుత్వం సీజ్ చేయాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.



## రైతు బందు మండల కోఆర్డినేటర్‌గా మడికొండ రవీందర్‌రావు

**నవతెలంగాణ-చిట్యాల**

రైతుబంధు మండల కోఆర్డినేటర్‌గా మడికొండ రవందరావును నియమించారు. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి బుధవారం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు మండలంలోని చింత కుంట రామాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావును రైతుబంధు సమితి కోఆర్డినేటర్ గా ఏకగ్రీవంగా నియమించినట్లు రైతు బందు సమితి జిల్లా కో ఆర్డినేటర్ హింగే మహేందర్ జీ తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్రావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి గండ్ర జ్యోతి దంపతులకు కతజ్ఞతలు తెలిపారు. తనకు సహకరించిన మండల ప్రజా ప్రతినిధులు జడ్పీటీసి మండల పార్టీ అధ్యక్షులకు నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సాగర్,మండల అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మన్యం శ్రీనివాస్ రావు పిఎస్ఎస్ వైస్ చైర్మన్ గణపతి, జూకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయంలో ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహాదేవపూర్ మండలంలోని సూరారం శ్రీ హనుమాన్ శివకేశవ స్వామి దేవాలయంలో తెలంగాణ ఆధ్యాత్మిక దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం గ్రామ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి గ్రామ పెద్దలు ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. అభిషేక సహస్రనామాలు నిర్వహించారు. విద్యుత్ దీపాల కాంతులతో దేవాలయం అందర్నీ ఆకట్టుకుంది. ఆలయ అర్చకులు సత్యనారాయణ, ఆచార్యులు అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు అభిషేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : చంద్రుపట్ల సునిల్‌రెడ్డి

**నవతెలంగాణ - కాటారం**

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ఒడిపిలవాంచ గ్రామంలో శ్రీ భూలక్ష్మి, శ్రీలక్ష్మి సహిత విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవం బుధవారం ఘనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని విరాళం అందజేశారు. కమిటీ సభ్యులు సునీల్ రెడ్డి నీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీహరి, వేముల రమేష్, లింగయ్య, రవీందర్, రవి ,వెంకటయ్య ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
గురువారం 22 జూన్ 2023


## ఆంజనేయ స్వామి ఆలయానికి భూమిపూజ



**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలం లోని కల్లెడ ఊర చెరువు దగ్గర భైరవ గుట్ట మీద బుధవారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ లు బుధవారం భైరవ సమేత శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఎఫ్ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు ఎర్రబెల్లి రామ్మోహన్ రావు,ఎంపీపీ కమల, జడ్పీటిసి సింగులాల్,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్, తహసిల్దార్ కోమి అజ్మీరా,సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, ఏ ఎం సి డైరెక్టర్ లు ఏకాంతం, రతన్ రావు,రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్,స్థానిక సర్పంచ్ సంపెల్లి శోభ నాయకులు,ఆలయ నిర్మాణ కమిటీ నిర్వాహకులు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరూరి శంకుస్థాపన



**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని కల్లెడ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ భూమి పూజ చేశారు. అనంతరం ఎస్‌సి కాలనీలో సిసిరోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంపెల్లి శోభ, వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, రైతుబంధు కో-ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, తహసీల్దార్ కోమి అజ్మీరా, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అంతిమ పోరాటానికై సిద్ధంగా ఉండాలి



**నవతెలంగాణ-పరకాల**

ఎస్సీ వర్గీకరణ అంతిమ పోరాడడానికై ఎస్సీలు సిద్ధంగా ఉండాలని చంద్రమౌ ళి మహాజన్ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఎంఆర్‌పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పట్టణ ఎమ్మార్పీఎస్ నాయకులు బొచ్చు అనంత్ ఆధ్వర్యంలో జరగగా ముఖ్యఅతిథిగా అంబటి చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాటం నేటికి 29 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ ఎస్సీ వర్గీకరణ అంతిమ చివరి దశలో ఉందని అందుకు ఎస్సీలంతా ఐక్యతతో పోరాడి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు. బీజేపీప్రభుత్వం ఎస్సీరిజర్వేషన్లను ఏర్పాటు చేయడంలో నాన్చు డు ధోరణి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 30న ఢిల్లీలో జరిగే ఎస్సి వర్గీకరణ సభకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఐక్యతతో కలిసి రావాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దామెర :** ఎస్సీల వర్గీకరణ సాధన కోసం జరుగు అంతిమ పోరాటానికి మాదిగ లుసిద్ధం కావాలని పరకాల నియోజకవర్గ మహాజన సోషలిస్ట్ పార్టీ ఇన్చార్జ్ అంబాల చంద్రమౌళి మహాజన్ అన్నారు. దామెర మండలంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జిల్లెల్ల మురళి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా అంబాల చంద్రమౌళి హాజరై మాట్లాడారు. ఈసమావేశంలోగద్దలసుకుమార్ మాదిగ, పాముల సుబ్బయ్య మాదిగ ,గోవింద్ మైపాల్ మాదిగ, పెంచాల రవీందర్, కుమారస్వామి, రాజులు పాల్గొన్నారు.

## క్వారీ అనుమతులను నిలిపివేయాలి



**నవతెలంగాణ-శాయంపేట**

క్రషర్ యజమానులు మెటీరియల్ కోసం క్వారీలలో చేపడుతున్న బోర్ బ్లాస్టింగ్ లతో పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని సీపీఐ మండల నాయకులు బత్తిని సదానందం అన్నారు. క్రషర్ యజమానులకు కొత్తగా క్వారీ అనుమతులను ఇవ్వవద్దని డిమాండ్ చేస్తూ సీపీఐ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ చలమల్ల రాజుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ మండలంలోని పెద్ద కోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని సర్వేనెంబర్ 633/1 లో 7.81 హెక్టార్లలో క్వారీ అనుమతుల కోసం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలకు సమాచారం తెలియకుండానే కేవలం 25మందితో అభిప్రాయ సేకరణ చేయడం సరైనది కాదని మండిపడ్డారు. కేజీబీవీ పాఠశాలకు దగ్గర్లోనే గుట్టలు ఉన్నాయని, వీటిలో బ్లాస్టింగ్ చేయడం వల్ల వచ్చే దుమ్ము ధూళితో విద్యార్థులు అనారోగ్యాల బారినపడుతున్నారనీ తెలిపారు. సర్వే నెంబర్ 633లో గత ఆరు నెలల నుండి నిరుపేదలు నిలువనీడలేక గుడిసెలు వేసుకొని ఉంటున్నారని తెలిపారు. గుడిసెవాసుల ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కోరారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ యజమాన్యానికి క్వారీ అనుమతులను వెంటనే నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల గుడిసె వాసులతో కలిసి ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుకారి అశోక్, క్రాంతికుమార్, దేవయ్య, సుమన్, గుడిసెవాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరాలని అధ్యాపకుడి వినూత్న ప్రచారం

### గ్రామాల్లో ద్విచక్ర వాహనానికి ఫ్లెక్సీతో ఇంటింటికి చింతల శైలేందర్




**నవతెలంగాణ-శాయంపేట**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని కామర్స్ లెక్చరర్ చింతల శైలేందర్ అన్నారు. ప్రభుత్వ కళాశాల లో విద్యార్థులు చేరాలని ఫ్లెక్సీని ద్విచక్ర వాహనానికి కట్టుకొని బుధవారం వినూత్న ప్రచారం చేపట్టారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కళాశాలలో గత ఏడాది విద్యార్థులు సాధించిన ర్యాంకులు, పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గూర్చి ముద్రించిన కరపత్రాలను పంచిపెట్టారు. శైలేందర్ చేస్తున్న ప్రచారానికి ప్రతి ఒక్కరిలో ఆలోచనలు రేకెత్తాయి. అతన్ని పలువురు అభినందించారు.

## జోరుగా అక్రమ మొరం, మట్టి, ఇసుక దందా


### చోద్యం చూస్తున్న అధికారులు



**నవతెలంగాణ-వేలేరు**

మండలంలోని లోక్యతండా గ్రామపరిధి మిరపకుంటలోని మట్టిని జేసీబీతో అక్రమంగా అక్రమార్కులు మొరం,మట్టితవ్వుతూ విక్రయిస్తున్న పరిస్థితి ఉంది. తహశీల్దార్, పోలీసు కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఇట్టి మట్టిని తరలిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్న పరిస్థితి ఉంది. లోక్యతండా గ్రామ పరిధిలో ప్రతి సారి ఇలాంటి అక్రమ మొరం, మట్టి దందాలు జరగడం, జర్నలిస్టులు వెలుగులోకి తీసుకొని రావ డం అధికారులు నామమాత్రంగా చర్యలుతీసుకోవడం పరిపాటిగా మారింది. అక్రమ వ్యాపారులకు ఊతమివ్వడం అధికారుల నైజంగా మారింది. ఇప్పటికైనా జిల్లా మైనింగ్ అధికారులు అక్రమ మొరం, మట్టి దందాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## భీమదేవరపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా జాన రమేష్



**నవతెలంగాణ-భీమదేవరపల్లి**

భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా జాన రమేష్ నవతెలంగాణ భీమదేవరపల్లి భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సీనియర్ పాత్రికేయులు జాన రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గౌరవ అధ్యక్షులుగా గౌడ బాలాజీ అరకాల అజయ్ కుమార్ ఉపాధ్యక్షునిగా కొంద్రాజు ప్రవీణ్ కుమార్ కోశాధికారిగా నల్లగొండ నాగరాజ్ తోపాటు పలువురు నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.







# ప్రజా సంఘాల బస్సుయాత్రకు పేదల నీరాజనం



### రంగసాయిపేట బహిరంగ సభ విజయవంతం



**నవతెలంగాణ-మట్టెవాడ**

పేద ప్రజల హక్కులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీల అమలు, ఇళ్ల పట్టాల సాధన, డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం తోపాటు పేదలకు పక్కా ఇల్లులు నిర్మించాలనే ప్రధాన డిమాండ్‌తో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రలో భాగంగా బుధవారం వరంగల్ నగరానికి విచ్చేసిన ప్రజాసంఘాల నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రంగసాయిపేటలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఎర్రచీరలు ధరించి మహిళలు స్వాగతం పలకగా ఎర్రనిచొక్కల ధరించి పురుషులు సాధరంగా స్వాగతం పలికారు. అనంతరం ఖిలావరంగల్ మండలం రంగసాయిపేటలో ఆర్టీఏ జంక్షన్ సమీపాన ఏర్పాటు చేసిన ప్రజాసంఘాల ఐక్యవేదిక బహిరంగ సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిహెచ్.రంగయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు ముందుగా ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య ప్రసంగించారు. అనంతరం ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ ఏ ఉద్యమం అయిన మహిళల పాత్ర అత్యంత కీలకమని మంచికుటుంబం మంచి ఇల్లు నడవడికను మహిళ ఎలా ఉంచగలుగుతుందో మనహక్కుల సాధన కోసం మహిళలు పోరాడాల్సిన అవసరం అంతే ఉందన్నారు. ఇళ్ల పట్టాల సాధనకు వెనక్కి తగ్గకుండా ఎంత దూరమైనా వెళ్లి పోరాడి సాధించుకుందాం అని మహిళలకు పిలుపునిచ్చారు.

అనంతరం సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు మాట్లాడుతూ పాలకులకు కార్మికుల బలాన్ని తెలియజేయడం కోసమే అన్ని ప్రజాసంఘాల నాయకులు బస్సుయాత్రను చేపట్టడం జరిగిందని పేద ప్రజల హక్కుల కోసం ఎంతదూరమైన వెళతామన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు, జగదీష్ రాష్ట్ర నాయకులు ప్రజా ఉద్యమాలకు ఉన్న బలాన్ని ప్రజలకు తెలియజేస్తుంటే ప్రజలు హుషారుగా ప్రసంగాలను ఆలకించారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య ఎం.సాగర్, ఎం.రామస్వామి, ఎస్.రత్నమాల, బి.సమ్మయ్య, ఈ.బాబు, డి సాంబమూర్తి, ఎస్.బాబు, ఆరూరి కుమార్, ఎండి.బషీర్, ఎన్.స్వామి, హెచ్ శ్రీధర్, ఎ.రవి, ఈ.వెంకన్న, బి.సాంబయ్యసాయిలు, దుర్గయ్య, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ పాలన అంతంతోనే ప్రజలందరికీ న్యాయం



### ఇంటికో ఉద్యోగం ఇస్తామని మోసం చేసిన కెసిఆర్

### ఎమ్మెల్యే ధర్మారెడ్డి సార్ గ్రామానికి వస్తే తరిమికొట్టండి

### జయశంకర్ జన్మస్థానాన్ని మరచిన పాలకులు

### తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ప్రొఫసర్ కోదండరాం

**నవతెలంగాణ-ఆత్మకూర్**

ఎందరోఅమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుంటుందని ప్రజలందరికి న్యాయం జరగాలంటే కేసీఆర్ కుటుంబపాలన అంతంతోనే సాధ్యమని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్వగ్రామమైన అక్కంపేట గ్రామంలో జయశంకర్ వర్ధంతి సందర్భంగాతెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, ప్రొ ఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ బచావో యాత్రను ప్రొఫెసర్ కోదండరాం ప్రారంభించారు. అక్కంపేట నుండి మేడారం వరకు జరిగే యాత్రలో భాగంగా దళితకాలనీలో పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ప్రొఫెసర్ కోదండరాం ముందు వారి గోడు వెళ్లబోసుకున్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరోఅమ రుల త్యాగలు,విద్యార్థులు రైతులు, మహిళలు, ఉద్యోగులు, కులసంఘాలు సంఘటితంగా చేసిన పోరాటానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నమ్మించిన కేసీఆర్ అందలం ఎక్కగానే అందరిని మరిచి తన కుటుంబానికే ఉద్యోగాలు ఇప్పించుకున్నారని విమర్శించారు. తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ జన్మస్థానంమైన అక్కంపేటను ఆదర్శంగా అభివృద్ధి చేయాలని ఎన్నో కలలుగన్నారని అన్నారు. సారు సంతాప సభలకు వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు అక్కంపేటను రాష్ట్రానికే ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసేందుకు కెసిఆర్ తీసుకొని వస్తామని ఇచ్చిన హామీలు తొమ్మిదేళ్ల గడుస్తున్నా నేటి వరకు కార్యరూపం దాల్చలేదన్నారు. కనీసం జయశంకర్ సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సార్ పేరుతోస్మృతివనం, మ్యూజియం, జూనియర్ కాలేజీ, గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన నేతల హామీలను నీటి మూటలుగానే మిగిలిపోయాయని విమర్శించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా మారుస్తానని,అందరికి డబుల్ బెడ్‌రూంలు అందించి గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీని మరిచారని అన్నారు. దళిత కాలనిలో ఇంత అధ్వాన్నంగా ఉన్నా ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో టీజేఎస్ నాయకులు చిల్ల రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ వడ్డెపెల్లి విజయ్‌కుమార్, షైక్ జావీద్, పిల్లి సుధాకర్, డాక్టర్ తిరుపతి,ఆర్ కిరణ్,ధర్మార్జున్,అంబటి శ్రీనివాస్, బైరి రమేష్,డోలి సత్యనారాయణ,బొనగాని రవిందర్,గోపగాని శంకర్, మారం లక్ష్మారెడ్డి,పన్నాల గోపాల్ రెడ్డి, మారబోయిన శ్రీధర్,పల్లె వినయ్,ఎలిశాల రాజేష్,చిల్లా రాజేంద్ర ప్రసాద్,తిరుపతి, శిలువేరు బిక్షపతి,టీజెఫ్ సిలువేరు ప్రదీప్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందిస్తాం



### మంత్రి ఎర్రబెల్లి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

**నవతెలంగాణ-హనుమకొండ**

హనుమకొండ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అతిత్వరలో ఇళ్ల స్థలాలు అందిస్తామని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినయ్‌భాస్కర్ స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జర్న లిస్టులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మంత్రి ఎర్రబెల్లి, ప్రభుత్వ చీఫ్‌విప్‌దాస్యం, ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, సిపి రంగనాథ్‌లు హాజరయ్యారు. ముందుగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని జర్నలిస్టు సంఘాలన్నీ ఏకమవుతామని వారంరోజుల్లో జాబితా సిద్ధం చేస్తామని ఇప్పటికైనా మంత్రి ఎర్రబెల్లి,దాస్యం వినయభాస్కర్ చొరవ తీసుకుని వెంటనే అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ మొన్న కేటీఆర్ పర్యటనలో కలెక్టర్, చీఫ్‌విప్, ఎమ్మెల్యే ఆరూరిలతోదాదాపు గంటసేపు సమావేశమై అధికారి నవీన్ మిట్టల్‌తో ఫోన్లో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న రెండు సొసైటీలకు డబ్బులు చెల్లించే విధంగా అకౌంట్ నెంబర్‌ని పంపించాలని కోరామని కేటీఆర్ కూడా సానుకూలంగా స్పందించారని జిల్లాలో ఎంత మంది జర్నలిస్టులు ఉన్నా అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని ఇంటి స్థలాలు ఇవ్వడానికి మావైపు నుండి అన్ని ప్రయత్నాలు పూర్తయ్యాయని ఇక జర్నలిస్టుల సంఘాలన్నీ ఏకమై జాబితాఎప్పుడు ఇస్తే అప్పుడు వెంటనే ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీఇచ్చారు. సిపి రంగనాథ్ మాట్లాడుతూ జర్నలిస్టులు పైకి ఎంత గొప్పగా అనిపిస్తున్న లోపల పేదరికం అనుభవిస్తున్నారని తన వైపు నుండి జర్నలిస్టుల ఇంటిస్థలాల కోసం ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధానకార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్, బిఆర్.లెనిన్, బొక్క దయాసాగర్, గాడిపెల్లి మధు, తోట సుధాకర్, గడ్డం కేశవమూర్తి, టివి.రాజు గౌడ్, మెండు రవీందర్ తదితరులు హాజరయ్యారు.

# సమస్యలపై ఎలుగెత్తిన ప్రజాప్రతినిధులు - వాడీవేడిగా సాగిన మండల సభ




**నవతెలంగాణ-ఖానాపురం**

అధికారులపై ప్రజా ప్రతినిధులు సంధించిన ప్రశ్నలతో మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సభకు అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సర్పంచులు హాజరయ్యారు. సర్వసభ్య సమావేశాలకు హాజరుకాని తహశీల్దార్ సుభాషినిపై చర్యలు తీసుకోవాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. నాజీ తండా గ్రామంలో ఆశ వర్కర్ పనిచేస్తున్న కునుసోతు నీలా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వర్తిస్తుందని గత రెండు సర్వసభ్య సమావేశాలలో విధుల నుండి తొలగించాలనని తీర్మానం చేసిన తొలగించలేదని వైద్య అధికారిపై నాజీ తండా సర్పంచ్ బాదావత్ బాలకిషన్‌ఆగ్రహం వ్యక్తంచేశారు. విధుల నుండి తొలగించాలని సర్వసభ్య సమావేశంలో తిరిగి తీర్మానించారు. పక్క జిల్లాలలో పంట నష్ట పరిహారాలు రైతులకందాయని మన మండలంలో మాత్రం ఇంతవరకు పంట నష్ట పరిహారం అందలేదని మంగళారిపేట ఎంపీటీసీ పూల్ సింగ్ ఆరోపించగా స్పందించిన వ్యవసాయ అధికారి 24నుండి చెక్కుల పంపిణీ చేస్తామని వెల్లడించారు. గత రెండు సంవత్సరాల క్రితం పూర్తి చేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇంతవరకు బిల్లులు, ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయలేదని బుధరావుపేట సర్పంచ్ కాస ప్రవీణ్ ఏఈ మౌనికపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు సుమారు రూ.12 లక్షల మేర ఖర్చు వచ్చిందని అప్పుతెచ్చి పని చేస్తే రూ.4 లక్షలు మిత్తి కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని బిల్లులు చేయకపోవడానికి కారణాలు వెల్లడించా లని ఆగ్రహించారు. స్పందించిన ఏఈ సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైందని మండలానికి సంబంధించిన అన్నిబిల్లులు ఆన్లైన్ ప్రక్రియ పూర్తయిందని తెలి పారు. మహిళా సంఘాలకు విడుదల చేసే రుణాలకు సంబంధిత సీఎలు రూ.3 వేల నుండి రూ.5వేల వరకు వసూలు చేస్తున్నారని దబ్బీర్‌పేట ఎంపీటీసీ బట్టు శంకర్ ఆరోపించగా స్పందించిన ఏపీఎం సుధాకర్ రుణాల విషయంలో డబ్బులు వసూలు చేయవద్దని ఆదేశించినట్లు తెలిపారు.

అనంతరం ఏపీఓ సునీత మాట్లాడుతూ చిన్న గ్రామపంచాయతీలలో ఉన్న ఉపాధి హామీ పనులు చేపట్టకుండా ఉండడం వలన మెటీరియల్ కాంపోనెంట్ రావడం లేదని తెలిపారు. మంగళవారిపేటలో మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి డిజిటల్ పాఠశాలను విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని ఎంపిటిసి పూల్‌సింగ్ కోరగా స్పందించిన ఎంఈఓ మొదటి దశగా హైస్కూల్లో మాత్రమే డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేశామని మలివిడతలో ప్రాథమికపాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. వ్యవసాయదారులు పట్టు పెంపకం చేపడితే ప్రోత్సాహకంగా షెడ్డు నిర్మాణానికి ఎస్సీ,ఎస్టీలకు రూ.2.69 లక్షలు, ఇతరులకు రూ.2.50 లక్షలు, నీటి వసతికి రూ.60వేలు, అంతర్గత పనిముట్లకి రూ.25వేలు మంజూరు చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో ఎంపీడీఓ సుమనవాణి, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, ఎంపీటీసీలు షేక్ సుబాన్ బీ మౌలానా,బట్టు శంకర్, బొడ పూలు భారతి, సర్పంచులు గొర్రె కవిత,భూక్య పద్మావతి, భాష బోయిన ఐలయ్య, కాస ప్రవీణ్ కుమార్, బాదావత్ బాలకిషన్, విద్యుత్ ఏఈ సంపత్, ఏపీఓ సునీత, ఏపీఎం సుధాకర్, వెటర్నరీ డాక్టర్ శ్రీలక్ష్మి, తదితర శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాస్టారు మన్నించు...!

### తెలంగాణ సిద్ధాంతకర్తను మరచిన నేతలు

### ఓట్ల కోసమే సారు పేరు వాడుకుంటున్న ప్రజా ప్రతినిధులు



**నవతెలంగాణ-ఆత్మకూర్**

తెలంగాణ సాధన కోసం జీవితాన్ని త్యాగం చేసిన సిద్ధాంత కర్త కొత్తపెల్లి జయశంకర్ వర్ధంతిని మరిచిన బిఆర్ఎస్ నేతల తీరు పై మండల ప్రజలు మండిపడుతున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిని అనుకోని ఉన్న తెలంగాణ జాతిపిత కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతిని మరచిన బిఆర్ఎస్ నేతలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆ విగ్రహాన్ని శుభ్రం చేయలేదు కనీసం పూలమాల వేయలేదు నివాళులు అర్పించలేదు. జాతీయ రహదారి కావడంతో అందరు కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్నిఆసక్తిగా తిలకిస్తూ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు ఉన్నా కూడా ఎవరు కూడా ఎవరు పూలమల వేయకపోవడంపై తెలంగాణ ప్రజలు వారి తీరుపై మండపడుతున్నారు. ఎన్నికలప్పుడే సారు పేరు చెప్పుకొని ఓట్లు, సీట్లు పొంది అందలం ఎక్కడం తప్ప ఆయన జయంతిని, వర్ధంతిని విస్మరించడం సిగ్గుచేటనే విమర్శలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.


## జయశంకర్ సార్ ఆశయాలను అమలుచేయాలి



**నవతెలంగాణ-హన్మకొండ**

దివంగత ఆచార్య జయ శంకర్ ఆశయాలను ఆచరణ లో పెట్టాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కష్ణమాచార్యులు అన్నారు. విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజారావు ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రం జయశంకర్ స్మృతివనంలో బుధవారం జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని జయశంకర్ విగ్రహానికి వోపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వోపా అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం బిక్షపతి, కోశాధికారి శ్రీరామోజు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ములుకోజు ప్రకాశం,హన్మకొండ జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నాగసోమేశ్వరాచారి, వోపామహిళా కార్యదర్శి శ్రీరామోజు నాగరాణి,జాయింట్ సెక్రటరీ కలకొండ రాంప్రసాద్, ఆడిటర్ కందుకూరి బ్రహ్మం,అడ్లూరి మల్లిఖార్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులకు ఆర్థిక సహాయం గడువు పొడిగించాలి



**నవతెలంగాణ-హనుమకొండ**

సరైన ప్రచారం చేయకుండా, అధికారులను అందుబాటులో ఉంచకుండా13రోజుల్లోనే దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో 10లక్షల మంది కులవృత్తుల వారు ఆర్థిక సహకార పథకానికి దూరమయ్యారని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య ఆందోళన వ్యక్తం చేశారు. గడువు తక్షణమే పెంచాలని, అధికారులను అందుబాటులో ఉంచి వృత్తిదారులకు అవసరమైన ఆదాయ, కుల సర్టిఫికెట్ల జారీని పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరిట గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు ఎవరూ అందుబాటులో లేరని, అందుకే సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న 5 లక్షలపై చిలుకు మందికి అందలేదని ఆశయ్య అన్నారు. దీంతో సేవా కులవృత్తులవారు, సంచార జాతుల వారు, అర్హత కలిగిన వృత్తిదారులకు దరఖాస్తు చేసుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల కుమారస్వామి, చిట్యాల మహేష్, అక్కనేపల్లి రాజు, నాగిళ్ళ విజయ్, గుడికందుల వీరేశం, బి.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


## శంకుస్థాపనలు తప్ప అభివృద్ధి శూన్యం



**నవతెలంగాణ-ఐనవోలు**

ప్రచార ఆర్భాటం, ప్రజల మెప్పుకోసమే శంకుస్థాపనలు చేస్తూ పనులను విస్మరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి సామాన్యుడు సమస్యను విన్నవించుకోలేని విధంగా బీఆర్ఎస్ నాయకులుమార్చారని దుయ్యబట్టారు. అభివృద్ధిలో మండలాన్ని అందలంఎక్కించామని చెబుతున్న ఎమ్మెల్యే, జెడ్పీ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్, ఎంపీపీలు చేసింది శూన్యమన్నారు. ఇప్పటికైనా గొప్పలు చెప్పడంమాని తహశీల్దార్, ఎంపీడీవో, పోలీసుస్టేషన్ కార్యాలయాలను స్థానికంగా నిర్మించేలాచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేటే చిరంజీవి, మండల అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, మైనార్టీ మండల్ అధ్యక్షులు రహీంపాషా, బొల్లెపెల్లి సంపత్, గడ్డం శ్రీనివాస్, గడ్డం రమేష్, గ్రామ అధ్యక్షులు బరిగెల భాస్కర్, రాజరాపు వెంకన్న, బండి రమేష్, మజ్జిగ శ్రీకాంత్, నీలం యాదగిరి, కందిక నర్సయ్య, జిల్లా యాకయ్య, కొత్తూరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారు-ద్విచక్ర వాహనం ఢీ : ఇద్దరు మృతి



**నవతెలంగాణ-వర్ధన్నపేట**

వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం కారు ఢీకొని ఇద్దరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజున సాయంత్రం 4గంటల సమయంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలానికి చెందిన బుసాని యాకయ్య, తన చిన్న కుమారుడు బుసాని విజయ్‌తో కలిసి ఐనవోలు మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో దర్శనానికివెళ్ళి తిరిగి గ్లామర్ బైక్ తొర్రూరు వెళుతుండగా వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామ శివారు హిందుస్థాన్ పెట్రోల్ పంపు వద్ద ఎదురుగా వస్తున్న కారు అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున్న యాకయ్య అక్కడికక్కడే మతి చెందగా బూసాని విజయ్, కారు నడుపుతున్న మొగిలి పాపయ్యలు తీవ్రంగా గాయపడడంతో వీరిని 108 సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన మొగిలి పాపయ్య మతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్సై ప్రవీణ్ తన సిబ్బందితో సందర్శించి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆరెకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**

ఆరెకుల సంక్షేమ సంఘం మండల కమిటీ, ఆధ్వర్యంలో, ఎల్కతుర్తి లోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుడితాడి రాజు అధ్యక్షతన మండలంలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన ఆరెకుల విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలతో సత్కరించడంజరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ, జిల్లా ఉపాధ్యక్షులు సుకిని సుధాకర్‌రావు హింగే భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని విద్యార్థులను శాలువా మెమెంటోలతో సత్కరించారు. ఈ సమావేశంలో , మండల ప్రధాన కార్యదర్శి, హింగే రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు రవి, ఫిరోజ్, కిషన్ రావు, ఎనుకమూరి బిక్షపతి, సూపినే రామచంద్రరావు, మరియు గ్రామాలలోని అధ్యక్ష,కార్యదర్శులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యావనరుల కేంద్రంలో పుస్తకాలు పంపిణీ



**నవతెలంగాణ-నరసింహులపేట**

మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో బుధవారం నోట్ బుక్స్‌ను వివిధ పాఠశాలకు పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి గుగులోతు రాము తెలిపారు. 2023-2024 విద్యా సంవత్సరంగాను 13,367 రాత పుస్తకాలు వచ్చాయి. ఈ విద్యా సంవత్సరం నుండి 6వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు నోట్ బుక్స్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 6వ తరగతి విద్యార్థులకు 6 నోట్ బుక్‌లను, 7వ తరగతి విద్యార్థులకు 6 నోట్ బుక్‌లను, 8వతరగతి విద్యార్థులకు 7 నోట్ బుక్‌లను, 9వ తరగతి విద్యార్థులకు 14 నోట్ బుక్‌లను, 10వ తరగతి విద్యార్థులకు 14 నోట్‌బుక్‌లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు శేషుకుమార్, రవి, వీరన్న, నాగేశ్వరరావులు, ఎంఐఎస్ భూక్యా లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆ కార్యాలయంలో... ఐదు నెలల నుంచి జీతం చేయట్లేదు..!?

**నవతెలంగాణ-నర్సింహులపేట**

నర్సింహులపేట ఎంపీడీవో ఆఫీస్‌లో గత ఐదు నెలల నుంచి జీతంలేక (పిఆర్) ఏఈ నర్సింగ్ నాయక్‌కు, స్థానిక ఎంపీడీవోకు వాగ్వివాదం చోటుచేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత ఐదు నెలల నుండి జీతాన్ని ఆపడంతో ఎంపీడీవోకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకపోవడంతో చివరి దశలో వాగ్వివాదం జరిగినట్లు తెలుస్తుంది. కొన్ని సంవత్సరాలుగా (పిఆర్) ఏఈ నర్సింగ్ నాయక్ ఇక్కడ పనిచేస్తున్నారు. ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీడీవో పలుమార్లు విన్నవించుకున్న కూడా పట్టించుకోవటం లేదని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. కింది స్థాయి ఉద్యోగులపై కూడా ఎంపీడీవో ఇలాంటి ధోరణి అవలంభిస్తున్నట్లు ప్రజా, కుల సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఆ అధికారి వింత పోకడ ఏంటని..? వివిధ ప్రజా, కుల సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. 2018 నుండి 2023 వరకు సుమారు ఐదు సంవత్స రాలుగా ఎంపీడీవో ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని, ఇతనిని బదిలీ చేయకపోవడం పలు విమర్శలకు దారి తీస్తున్నట్లు ప్రజా, కుల సంఘాల నాయకులు ఆరోపించడం విశేషం. ఏది ఏమైనాప్పటికీ ఈ అధికారిపై ఏలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## నిరుపేద విద్యార్థికి అండగా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



**నవతెలంగాణ-దేవరుప్పుల**

బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ మంత్రి దయాన్నే ఆదర్శంగా ముందుకు సాగుతూ పలువురు మన్ననలు పొందిన పెద్దమడూరు గ్రామానికి చెందినబిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. మండలంలోని ధరావత్ తండ గ్రామానికి చెందిన నిరుపేద (తల్లిదండ్రులు లేని)విద్యార్థి భూక్య వినయ్‌కు స్కూల్ బుక్స్ ఇతర మెటీరియల్‌కు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు ఎంపీటీసీ పానుగంటి గిరి ఉప సర్పంచ్ మానుపాటి వెంకటేష్ చేతుల మీదుగా బుధవారం వారికీ అందజేశారు. ఈ సందర్భంగా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్ యువసేన సభ్యులు బోరం నరేందర్ రెడ్డి, నాయకపు శ్రీనివాస్ ఆదర్శ మండలి అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, నాయకపు శేఖర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుషి గంపల మల్లయ్య,పెద్దగోని వెంకటయ్య, కారుపోతుల రాజు వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ధరావత్ స్వామి నాయక్, బికోజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 12వ వర్ధంతి



**నవతెలంగాణ-నరసింహులపేట**

తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని మండల వ్యవసాయ విస్తరణఅధికారి రామకృష్ణ, తొర్రూర్ ఉద్యాన శాఖ ధికారి రాకేష్ బుధవారం అన్నారు. నర్సింహులపేట రైతు వేదిక కార్యాలయంలో జయశంకర్ సార్ 12వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జయశంకర్ చేసిన పనులు ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు కరిష్మా, మౌనిక, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం



**నవతెలంగాణ-తరిగొప్పుల**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినంగా ప్రకటించటంతో మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ అమీర్‌శెట్టి వీరేందర్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల శ్రీ వీర హనుమాన్ ఆలయంలో స్వామివారికి చందనం అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆలయాలు పునర్ వైభవం సంతరించుకున్నాయని,ధూప,దీప, నైవేద్యాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని తెలిపారు. అర్చకులను ఆదుకునేందుకు ప్రత్యేక నిధి కేటాయించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ దేవేందర్‌రెడ్డి,వార్డ్ సభ్యులు యాదగిరి అంగ న్వాడీ రమ, రజిత, రమేష్, కనకరాజు, సుధాకర్, కిష్టయ్య, ఉమేష్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు శిరీషకు సన్మానం



**నవతెలంగాణ-పెద్దవంగర**

మండలంలోని బొమ్మకల్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పూసల శిరీష ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. పాఠశాలఅభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి ఆమె విశిష్ట సేవలందించారు.శిరీష సేవలను గుర్తించిన ప్రభుత్వం మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో నిర్వహించిన 'విద్య దినోత్సవం' సందర్భంగా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే శంకర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు చేతుల మీదగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడానికి సహకరించిన జిల్లా, మండల స్థాయి విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈసందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు శిరీషను అభినందించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు జనార్ధన్, రమేష్, సురేష్, ప్రభాకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## రజక యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా రాజు



**నవతెలంగాణ-తొర్రూరు**

తొర్రూర్ పట్టణ రజక యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారని రజక సంఘం తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు లొంక శ్రీకాంత్ తెలిపారు.పట్టణ కేంద్రంలో ఈ ఎన్నిక చేపట్టడం జరిగిందన్నారు. రజక యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన చింతల రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడిగా ఉల్లెంగుల నరేష్, ప్రధాన కార్యదర్శిగా పైండ్ల హరిశంకర్, ప్రచార కార్యదర్శిగా చింతల వినయ్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన యువజన సంఘం అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పట్టణ యువజన సంఘం నాయకులకు, పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు పైండ్ల మనోజ్, సాయి, వినయ్, కృష్ణ, వెంకటేష్, కార్తీక్, మధు, లొంక రాజ్ కుమార్, తొర్రూర్ డివిజన్ డ్యాన్సర్ అసోసియేషన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, చింతల సందీప్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## తామేవ్వరినీ కావాలని అగౌరవ పరచలేదు

### దాతలను నొప్పించే తీరు భాదాకరం : తోట వెంకన్న



**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

గ్రామాభివృద్ధికి దాతల సహకారం అవసరమని, వేదిక పెద్దగా లేనందున, సమయానుభావంతో చిన్న పొరపాట్లు జరిగుండవచ్చునేమో కానీ, తామేవ్వరిని అగౌరవ పరచలేదని రైతు సమన్వయ సమితి కన్వీనర్ జిల్లా నాయకులు తోట వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని రంగరాయి గూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ గ్రామానికి దాతల సహకారం ఎంతో ఉందని, అంగన్ వాడీ నిర్మాణదాత పాల్వాయి వెంకట రెడ్డి, లక్ష్మీ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ అనూషకు జరిగిన విషయంపై వివరణ ఇస్తూ, ప్రత్యేకంగా సమావేశ వేదిక ఏర్పాటు చేయలేదని, కేవలం ప్రారంభం, వెంటనే సన్మాన కార్యక్రమంలో ఉద్దేశించి, ఉన్న కొద్ది కుర్చీలలో ముందుగా సర్పంచ్ కూర్చున్నారని, సన్మానం చేసే క్రమంలో సర్పంచ్ వేదిక నుండి దిగివచ్చినారని, తద్వారా సభా మర్యాదతో నిలబడ్డారని అనుకున్నామే తప్ప, తామెవ్వరమే అగౌరవ పర్చలేదని, పొరపాటు ఎక్కడా జరగలేదని, ఒకవేళ అలాభావిస్తే క్షమించాలన్నారు.

దురుద్దేశంతో కొందరు వ్యక్తులు రాజకీయం చేయాలని చూస్తున్నారని గ్రామాభివృద్ధి కాంక్షించి సహకారం చేసేందుకు వచ్చిన దాతలను నొప్పించే తీరు బాధాకరమన్నారు. తాను 94 నుంచి రాజకీయాల్లో ఉన్నామని, దళిత, బహుజన సబ్బండ వర్గాల తరపున నిలిచినవారమని, అహంకారపూరితంగా వ్యవహరించే శైలి తమదికాదన్నారు. సమాచారం లోపంతో కొందరూ మాట్లాడుతున్నారని, వేదిక చిన్నదైనందున ఏ నాయకునికి వేదికపై ఆహ్వానం పలకలేదని, భవన నిర్మాణంలో సర్పంచ్ పాత్ర లేదని మేం అనలేదని అన్నారు. నాయకురాలు ఇందిర తమ గ్రామానికి రాలేదని, ఇదంతా మరచి అర్థరహితమైన ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు నెలమంచ అజయ్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చట్ల సురేష్, పిఎసిఎస్ డైరెక్టర్ తోట అంజయ్య, వార్డు సభ్యులు అబ్రహం, మంద ప్రభాకర్, మల్లయ్య, మహేష్, ఉప్పలయ్య, జిల్లపల్లి ప్రభాకర్, అనిల్, బ్రమ్మచారి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషిస్తే...**

# సంధ్య పై కుట్ర చేస్తారా..?

## తాడ్వాయి కుట్రకేసు 146 మంది పై ఎత్తివేయాలి - పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకె పద్మ

**నవతెలంగాణ-బయ్యారం**

ప్రగతి శీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య తదితర 146 మందిపై ఉపాచట్టం కింద ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు గత సంవత్సరం ఆగస్టు 19న కేసు నమోదు చేసి అత్యంత రహస్యంగా ఉంచారని, ఇటీవల అది బయటికి రావడంతో రాష్ట్రంలో దేశంలో ఉన్న ప్రజలు తాడ్వాయి కేసును ఉపసంహరించుకోవాలని ఆందోళన చేయడంతో ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు ఆరుగురు మేధావుల పై మాత్రమే తొలగించారని కామ్రేడ్ సంధ్య పైన ఇతర మేధావులు, హక్కుల కార్యకర్తలు 146 మంది పై అలాగే ఉంచడం అత్యంత దుర్మార్గమైనదని అందరి పై కేసును ఎత్తివేయాలని ప్రగతి శీల మహిళా సంఘం (పీఓడబ్ల్యు) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊకె పద్మ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గురిమళ్లలో సంధ్యతో పాటు 146 మంది పై పెట్టిన తాడ్వాయి కుట్ర కేసును నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించి అనేక సభల్లో ఉద్యమాలలో నేటి ముఖ్యమంత్రితో కలిసి వేదికలపై పాల్గొన్న పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ వీ.సంధ్యను అజ్ఞాతవాసిగా పేర్కొంటూ కేసీఆర్ ప్రభుత్వం కుట్ర కేసులు పెట్టడం అత్యంత మోసపూరితమైనదన్నారు. ములుగు పోలీసుల కేసులో ఆధారాలు లేవని ఆరుగురి పై కేసు ఎత్తివేసిన రాష్ట్ర ప్రభుత్వం సంధ్య తదితరుల పై ఆధారం లేనప్పటికీ కేసును ఎత్తివేయకుండా ఎందుకు కొనసాగిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం వామపక్ష మేధావుల పై, లౌకిక ప్రజాస్వామిక శక్తుల పై, దేశ ద్రోహం కేసులు, కుట్ర కేసులు బనాయిస్తూ జైళ్లలో నిర్బంధిస్తుండగా కేసీఆర్ కూడా మోదీ బాటలోనే పయనిస్తూ మేధావులు పై, హక్కుల కార్యకర్తల పై కాలం చెల్లిన ఉపా చట్టం కింద కుట్ర కేసులను మోపుతున్నాడని విమర్శించారు. 2015లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 100 మంది న్యూడెమోక్రసీ నేతల పై ఉపా, రాజద్రోహం సెక్షన్ల కింద కుట్ర కేసు నమోదు చేశారని, నాటి నుండి ఇప్పటి తాడ్వాయి కుట్రకేసు వరకు అనేక తప్పుడు కేసులను తెలంగాణ ప్రభుత్వం మేధావుల పై, ఉద్యమ కార్యకర్తల పై బనాయిస్తున్నదన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కి నియంతత్వ పాలన సాగించేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నాడని ఆమె అన్నారు. తాడ్వాయి కుట్రకేసును ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వజ్జ వీరమ్మ, కుర్సం రమణ, తోలెం సూరమ్మ, ఎఐకెఎంఎస్ నాయకులు తోలెం నర్సయ్య, ఊకె సమ్మయ్య, వజ్జ యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# జనగామ అభివృద్ధిలో ఆకుల పెంటయ్య పాత్ర కీలకమైంది

## సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

**నవతెలంగాణ-జనగామ**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కార్మిక ఉద్యమ నేత జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మాజీ ఇన్చార్జి చైర్మన్ ఆకుల పెంటయ్య పాత్ర జనగామ పట్టణ అభివృద్ధిలో కీలకమైనదని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక గ్రేయిన్ మార్కెట్ వద్ద అమరజీవి కార్మిక పక్షపాతి ఆకుల పెంటయ్య విగ్రహావిష్కరణ కరపత్రాని ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ మాజీ ఎమ్మెల్యే సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ ఎసిరెడ్డి నరసింహారెడ్డి సహచరునిగా సాయుధ పోరాట కాలంలో జనగామ పట్టణంలో కామ్రేడ్ ఆకుల పెంటయ్య పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించారని తెలిపారు. సాయుధ పోరాట విరమణ అనంతరం సీపీఎం జనగామ ప్రాంతంలో విస్తరించే దాంట్లో ఏసిరెడ్డి చేదోడువాదోడుగా ఉంటూ డివిజన్ కమిటీలో అనేక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ముఖ్యంగా జనగామ పట్టణంలో హమాలి కార్మికుల సమస్యలపై యాజమాన్యాలతో రాజీ లేకుండా పోరాటాలు నిర్వహించి యాజమాన్యాలను కూడా మెప్పించాడన్నారు. వారి సేవలు కార్మిక వర్గంకు ఎంతో మేలు చేశాయని తెలిపారు. షాప్స్ అండ్ గ్రెయిన్ మార్కెట్ హమాలీ యూనియన్ స్థాపించి వారికోసం భవనిర్మానం చేపట్టారని అలాగే వారి భవిష్యత్తు కోసం భవిష్యత్తు నిధిని కూడా ఏర్పాటు చేసి కార్మికుద్యమాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిల్చారని వారి సేవలను కొనియాడారు. అలాగే సీపీఎం పార్టీ పక్షాన జనగామ పట్టణ మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా, ఇన్చార్జి చైర్మన్‌గా నీతివంతమైన పరిపాలన అందించి పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఇలాంటి గొప్ప వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు తెలవాల్సిన అవసరం ఉందని, అందుకోసం గ్రేయిన్ మార్కెట్ ప్రాంతంలో వారి స్థూప నిర్మాణం చేపట్టడం జరిగిందని, అలాగే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ఆవిష్కరణ కోసం ఈనెల 27 వారి 11వ వర్ధంతి సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని పెంటయ్య అభిమానులు, కార్మికులు వ్యాపార వర్గాలు సిపిఎం కార్యకర్తలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజార్, సీనియర్ నాయకులు ఎండి దస్తగీర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా చందు నాయక్, అమరుడు పెంటయ్య కుమారులు ఆకుల శ్రీనివాస రావు, ఆకుల వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులు ఒలంపిక్స్‌లో రాణించేలా సాధన చేయాలి

## ఎమ్మెల్యే శంకర్ నాయక్, కలెక్టర్ కె.శశాంక

**నవతెలంగాణ-మహబూబాబాద్**

క్రీడాకారులు ఒలంపిక్ క్రీడల్లో రాణించేలా క్రీడల్లో సాధన చేయాలని దేశానికి రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మహబూబాబాద్ కలెక్టర్ కె.శశాంక, ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. బుధవారం ఒలంపిక్ డే రన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో విద్యార్థులు యువకులు, క్రీడాకారులు, వాకర్స్, వ్యాయామ ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని నిత్యం సమపాళ్లలో తీసుకుంటూ వ్యాయామం చేస్తూ ప్రత్యేకించి విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండేలా వారి వారి జీవనశైలి మెరుగుపరుచుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ఉత్తమ క్రీడాకారులుగా రాణించి జాతీయ, అంతర్జాతీయ, ఒలంపిక్ క్రీడల్లో కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చేలా ప్రతి క్రీడాకారుడు వారి వారి క్రీడల్లో సాధన చేయాలని అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. నిత్యజీవితంలో వ్యాయామం అనేది ప్రధాన భూమిక పోషిస్తోందని,అంతర్జాతీయ స్థాయిలోఒలంపిక్‌డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి వ్యక్తి వ్యక్తిగత వ్యాయామం అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించిన నాడే ఒలంపిక్ డే రన్‌కి సార్థకత ఉంటుందని కలెక్టర్, ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక జండా ఊపి రన్ ప్రారంభించిన అనంతరం ఒలంపిక్ టార్చితో ఎమ్మెల్యే శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ శశాంక ఎన్టీఆర్ స్టేడియం నుండి ఒలంపిక్ రన్ మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డివైఎస్ఓ అనిల్ కుమార్, ఒలంపిక్ డే రన్ కార్యక్రమం కన్వీనర్ చాంప్లానాయక్, కో-కన్వీనర్ కల్లూరి ప్రభాకర్ రావు, క్రీడా సంఘాల బాధ్యులు వెలిశాల కుమారస్వామి, మద్ది వెంకటరెడ్డి, రాగం వీరభద్రం, శివ, వర్మ ,గోగుల రామకృష్ణ, ఇమామ్ పాషా, పుష్పలీల, అవారి శ్రీను, పద్మావతి, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ ఓ జ్యోతి, మాజీ కేజీఎఫ్ సెక్రటరీ శంకర్ నాయక్, టీఎస్జీవోస్ జిల్లా అధ్యక్షులు వద్దెబోయిన శ్రీనివాస్, మహంకాళి వెంకటేశ్వర్లు, ప్రవీణ్, వ్యాయామ ఉపాధ్యాయులు, గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, మా అసోసియేషన్ బాధ్యులు మందు రఘు, కాళోజీ, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ల సభ్యులు, క్రీడాకారులు, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





## సికిల్ సెల్ వ్యాధిని ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళిక : కలెక్టర్ శశాంక

**నవతెలంగాణ-మహబూబాబాద్**

సికిల్ సెల్ వ్యాధి జన్యు పరమైనదని పారపర్యంగా వస్తున్న వాటిని ఎదుర్కునేందుకు పక్క ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశం మందిరంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో సికిల్ సెల్ వ్యాధిని నిరోధించడంపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో చేపడుతున్న ఈ సికిల్ సెల్స్ కార్యక్రమం త్వరలో మొదలుపెట్ట నున్నందున ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సికిల్ సెల్స్ వల్ల గార్ల, బయ్యారం, గూడూరు, గంగారం, కొత్తగూడ మండలాలలో ప్రభావం ఎక్కువగా ఉన్నందున పక్కా ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు. జిల్లాలో 0-40 సంవత్సరంలలోపు గిరిజన ప్రజలకు పరీక్షలు నిర్వహించాలన్నారు. సికిల్ సెల్స్ ప్రభావం గిరిజన ప్రాంతాలలో నే ఎక్కువగా ఉన్నందున వైద్యులు గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో, తహసిల్దార్ ప్రజాప్రతినిధులు పాల్గొంటూ ప్రతి ఒక్క విద్యార్థికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైమరీ స్కూల్స్ 100శాతం ఆధార్‌కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతిరోజు 200 మందికి రక్తహీనత పరీక్షలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.మండల స్థాయిలో ఎంఈఓ అధికారులు పాల్గొనాలని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థిని విద్యార్థుల వాస్తవ నివేదికను రూపొందిస్తూ వ్యాధి నిర్ధారణకు చేపట్టవలసిన కార్యక్రమాలపై సిబ్బందికి అవగాహన పరచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి హరీష్ రాజు,మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు కొమరయ్య, రమేష్, డీఈవో రామారావు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి, ఉప వైద్యాధికారులు అంబరీష, మురళీధర్ ఎంసిహెచ్ డాక్టర్ బిందు శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**నవతెలంగాణ-రఘునాథపల్లి**



మండలంలోని మాదారం గ్రామానికి చెందిన మద్దే బోయిన కృష్ణమూర్తి(25) అనే యువకుడు బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలను సబ్సీడీపై అందించాలి

### ఏఐకేఎంఎస్



**నవతెలంగాణ-గార్ల**

ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ప్రభుత్వం సబ్సిడీపై అందించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జి.సక్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో వెంక టనారాయణ అధ్యక్షతన బుధవారం జరిగిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందుబాటులో ఉంచి ఉచితంగా సరఫరా చేయాలని కానీ ప్రభుత్వం వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రైతులు ప్రైవేటు షాపులలో అధిక ధరలతో కొనుగోలు చేస్తున్నారని,కొన్ని సందర్భాలలో మొలకెత్తక పోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కేసిఆర్ ఎన్నికలలో రుణాలు మాఫీ చేస్తామని చెప్పి కాలయాపనకే పరిమితమయ్యాడని, ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణాలను మాఫీ చేసి, కొత్త రుణాలను ఇవ్వాలని, పోడు సాగు దారులందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల చివరిలో జిల్లా స్థాయి సదస్సు గూడూరులో నిర్వహిస్తున్నా మని, రైతు సమస్యలపై ఈనెల 21 నుండి 26 వరకు మండల కేంద్రాలలో నిరస న ప్రదర్శనలతో తహసీల్దార్‌లకు వినతి పత్రాలు, జూన్ 26న జిల్లా కేంద్రంలో ప్రదర్శన కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించే కార్యక్రమాలలో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలోజిల్లా నాయకులు టి.సమ్మన్న, సిహెచ్. వెంకన్న, టి.వెంకన్న, యం.వీరభద్రం, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**నవతెలంగాణ-నర్సింహులపేట**

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం జరిగింది. స్థానిక సిఐ మంగిలాల్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లోక్యతండ గ్రామ పంచాయతీ పరిధిలోని తీర్యా తండాకు చెందిన భూక్య లాల్‌సింగ్ (45)ఆర్థిక ఇబ్బందులతో మంగళవారం సాయంత్రం పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆయన మరణించాడు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భార్య కొత్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మంగిలాల్ తెలిపారు. మృతిని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో నర్సింహులపేట మండల మాజీ సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు కాలసాని దామోదర్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కర్ల నాగన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్, మండల యూత్ మాజీ అధ్యక్షుడు బండి రమేష్ ఉన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసకారాదు : కలెక్టర్



**నవతెలంగాణ-మహబూబాబాద్**

యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్‌తో కలిసి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి యువతకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు తీసుకునే చర్యలను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంపై కమిటీని ఏర్పాటు చేస్తూ కమిటీ చైర్మన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా జిల్లా ఎస్పీ మిగతా ఐదుగురు కమిటీ సభ్యులుగా, ఆర్డీవో డ్రగ్ ఇన్స్పెక్టర్ విద్యాశాఖ అధికారి వ్యవసాయ శాఖ అధికారి కోర్టు నుంచి ఒకరు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎక్సైజ్ శాఖ అధికారి రైల్వే శాఖ నుండి ఒకరు కమిటీలో ఉండి పర్యవేక్షిస్తారన్నారు.జిల్లాల వారీగా ప్రస్తుత పరిస్థితులను సమీక్షిస్తూ జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ (ఎన్‌సిఓఆర్‌డి)కి అందజేస్తు కూలంకషంగా చర్చించిన అనంతరం డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాల్సి ఉంటుందని అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆరోగ్యం, విద్య, పోలీసు, వ్యవసాయం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కూడిన కమిటీ సమర్థవంతంగా సమన్వయం చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న మాదకద్రవ్యాలకు సంబంధించిన వస్తువుల విక్రయాలపై నిఘా పెట్టాలని, అక్రమ రవాణా, వ్యసనం సంబంధించిన వాటిపై దృష్టి పెట్టాలన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు విస్తృత పరచాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో ఉండాలని, మాదకద్రవ్యాల వ్యాప్తికి వ్యతిరేకంగా కార్యక్రమాల రూపొందించి కళాశాలల్లో పాఠశాలల్లో ప్రదర్శింపచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో రమేష్, డీఈవో రామారావు, వ్యవసాయ శాఖ అధికారి ఛత్రు నాయక్, సి సెక్షన్ అధికారి నాగ భవాని పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో వెనుకబడిన మానుకోట

### సీపీఎం నాయకులు గునిగంటి రాజన్న



**నవతెలంగాణ-మహబూబాబాద్**

మానుకోట జిల్లాగా ఏర్పడినప్పటికి అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నదని పాలకులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న విమర్శించారు. బుధవారం మండల కమిటీ సమావేశం చేపూరి గణేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అత్యధికంగా గిరిజనులు ఉన్న మానుకోట జిల్లా ఇది అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. జిల్లాలో ఒక భారీ పరిశ్రమ లేదని, విభజన చట్టంలో ఇచ్చిన హామీ ప్రకారం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో కేంద్రం బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. వ్యవసాయం ప్రధానంగా ఉన్న ఈ జిల్లాలో నీటిపారుదల రంగంపై సరైన పథకాలు లేవని,రిజర్వాయర్లు లేవు ఎస్ఆర్ఎస్పి కాలువను ఆయకట్టు స్థిరీకరణ లేదన్నారు. తులారం బీఎన్ గుప్తా ప్రాజెక్టు, ఆకేరు, మున్నేరు, పాలేరు వాగులు, బయ్యారం పెద్ద చెరువు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించుకునే ప్రణాళికలు లేవు అన్నారు.విద్య, వైద్యాన్ని మరింత అభివృద్ధి చేయాలని, గిరిజన యూనివర్సిటీ, వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. పోడు వ్యవసాయం చేస్తున్న రైతులందరికీ వెంటనేపట్టాలి ఇవ్వాలని,వారికి రైతుబంధు ఇవ్వాలి అని కోరారు. జిల్లా కేంద్రంలో రింగురోడ్డు, ఇండస్ట్రియల్ పార్కు, అండర్ డ్రైనేజీ మరొక రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం ఆధ్వర్యంలో కోల్డ్ స్టోరేజీలు, పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. వీటి కోసం సీపీఎం నిరంతరం పోరాడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్, నాయకులు నాగేల్లిసురేష్, ధారావత్ బాలు, చందా నరసింహారావు, గణేష్, సుధాకర్ పాల్గొన్నారు.

## అనుమతి లేని నలందా పాఠశాలను మూసేయ్యాలి

### విద్యార్థి సంఘాలు ఎంఈఓ కార్యాలయంలో ఫిర్యాదు



**నవతెలంగాణ-తొర్రూరు**

అనుమతి లేని నలంద పాఠశాలను వెంటనే మూసివేయాలని తెలంగాణ ఎస్సీ విద్యార్థి జనసమాఖ్య, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘం నాయకులు పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్‌లు బుధవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరంలో నలంద పాఠశాలకు అనుమతి లేదని అనేక ఉద్యమాలను చేసిన అనంతరం విద్యాశాఖ అధికారులు పాఠశాలను మూసివేసి పాఠశాలపై క్రిమినల్ కేసు కూడా నమోదు జరిగిందన్నారు. అదే నలంద పాఠశాల ఈ విద్యా సంవత్సరంలో మళ్లీ పాఠశాలను తెరిచి విద్యార్థులను అడ్మిట్ చేసుకోవడం జరుగుతుంది. ఎలాంటి అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులు చేరితే విద్యార్థుల జీవితాలు ఆగమయితాయని ఒకటి నుండి 5వ తరగతి వరకు అనుమతి లేదని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారని ఐదు నుండి పదవ తరగతి వరకు ఆర్జేడి తాత్కాలిక పర్మిషన్ ఇచ్చారన్నారు. నలంద పాఠశాలలో విద్యార్థులను చేరిస్తే విద్యార్థుల జీవితాలను ఆ పాఠశాల యాజమాన్యం తాకట్టు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు పాఠశాలను సందర్శించి పాఠశాలను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు కూడా పాఠశాల అనుమతి ఉందో లేదో తెలుసుకొని పాఠశాలలో చేర్చాలని కోరారు. విద్యాశాఖ అధికారులు పాఠశాల పై చర్యలు తీసుకోని ఎడల విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమా లుచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన బంధు అమలు చేయాలి : గిరిజన సంఘం



**నవతెలంగాణ-మహబూబాబాద్**

గిరిజన బందును తక్షణం అమలు చేయాలని, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లోనే ప్రభుత్వంప్రకటన చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం కురవి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన నిర్వహించారు. కురవి మండల అధ్యక్షులు భానోత్ దేవా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కిషన్ నాయక్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీని వెంటనే అమలు చేయాలని గిరిజనులకు గిరిజన బంధు, డబల్ బెడ్ రూమ్, మూడెకరాల భూమి, ఇంటి స్థలం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భానోత్ కిషన్ నాయక్, తేజావత్ రాజా నాయక్, జాటోతు హేమరాజు నాయక్, భూక్యా సుందర్, మాలోతు ఈర నాయక్, మాలోత్ మంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-4 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**నవతెలంగాణ-గూడూరు**

త్వరలో నిర్వహించనున్న గ్రూప్ ఫోర్త్ పరీక్ష నిర్వహణ కేంద్రాలను మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు. జెడ్పిపిఎస్ బాలుర, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల ఆశ్రమ పాఠశాల చంద్రు గూడెంలో పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లను పరిశీలించారు పలు సూచనలు ఇచ్చారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి సమస్యలను ఎదుర్కోకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్ వెంట గూడూరు తహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్ ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్



మండలంలోని బొద్దుగొండ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ ఎం.అశోక్ కుమార్ పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఓటర్ జాబితా ఇంటింటా సర్వే పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాన్ని, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజన సదుపాయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో ప్రత్యేక సదుపాయాలు



**నవతెలంగాణ-పర్వతగిరి**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం వసతి గృహాలలో ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తోందని హెచ్‌డబ్లుఓ కంజర్ల రవికుమార్ తెలిపారు.మండల కేంద్రంలోని ఎస్సీబా లుర వసతి గృహంలో బుధవారం ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. 2023-24కుగాను 75 ఖాళీలు ఉన్నాయన్నారు. ఎస్సీ బాలుర విద్యార్థులు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఏఎస్‌డబ్ల్యూ ఓ ఎస్ వెంకటరెడ్డి, విద్యార్థుల కలిసి వసతి గృహం ఆవరణలో మొక్కలు నాటారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలం లోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో బుధవారం స్థానిక సర్పంచ్ రమేష్ ఉచిత ఇంగ్లీష్ మీడియం పుస్తకాలు,ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.అలాగే పిల్లలు ఆడుకోవడానికి బాల్, బ్యాట్, చెస్, క్యారమ్ బోర్డు, రింగులు వివిధ ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్లావత్ పీర్యా నాయక్, ప్రధానోపాధ్యాయులు మోసీన్, ఉపాధ్యాయుడు అనిల్ కుమార్ స్థానికులు,విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జీవన విధానం యోగా : కేయూ రిజిస్ట్రార్


























**నవతెలంగాణ-కేయూ క్యాంపస్**

భారతీయ జీవన విధానం యోగ అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ టి. శ్రీనివాసరావు అన్నారు. విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు ప్రాంగణం లో విశ్వవిద్యాలయ యోగా సెంటర్, జాతీయ సేవా పథకం ఆధ్వర్యం లో నిర్వహించిన 'ప్రపంచ యోగా దినోత్సవం-వసుదైవ కుటుంబం' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రోజు వారి మన జీవనం లో యోగా భాగం కావాలి అన్నారు, లైఫ్ స్టైల్ మారుతున్నా ప్రస్తుత పోటీ ప్రపంచం లో మనముందు ఉన్న ఒకే ఒక ప్రత్యామ్నాయం యోగా అన్నారు. ప్రతి ఒక్కరు యోగాతో ధ్యానంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి, కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి సురేష్ లాల్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ ప్రసాద్, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య టి సవితా జ్యోత్స్న, కాంపస్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య వై వెంకయ్య, డాక్టర్ మొహమద్ అసిం ఇక్బాల్, సంధానకర్తలు గా యోగ సెంటర్ సంచాలకులు ఆచార్య ఎస్ జ్యోతి, జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ వ్యవహరించారు. సీఆర్‌పీఎఫ్ అధికారులు కమాండెంట్ ఎం మోహన్, సెకండ్ ఇన్ కమాండెంట్ ఎం. జి నాయర్. డిప్యూటీ కమాండెంట్ కే ఎల్ తులసి. చంద్ర మోరే అనిల్, ప్రసాద్ కె.వి, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పద్వీ రాజు పాల్గొనగా యోగా గురు మొగిలయ్య ను శాలువా, జ్ఞాపిక, బోకే తో సన్మానించారు. రోజు వారి యోగాసనాలు వేయించారు, ధ్యానం పై అవగాహనా కల్పించారు.

**హనుమకొండచౌరస్తా** :శారీరక శ్రమ కోసం వ్యాయామం ఎంత ముఖ్యమో మానసిక ప్రశాంతత కోసం యోగా చేయడం భిన్నమైన రెట్టింపు అని ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికృష్ణ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం వరంగల్ ఐసిఏ ఐ బ్రాంచ్ లో యోగా గురువు శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ సి ఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ హరికష్ణ మాట్లాడుతూ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిత్యం మానవ జీవన క్రమంలో ఉదయం నుండి రాత్రి వరకు శారీరక శ్రమ చేస్తున్న తరుణంలో మానసికంగా ఎన్నో బాధలను అనుభవిస్తూ ఉంటాము. అలాంటి తరుణంలో మనసు ప్రశాంతతకు, మనసు నిలకడగా ఉండేందుకు ఒక స్థిరమైన కలిగింప జేసేది యోగా అని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందిన యోగాను పిల్లలనుండి వద్దుల వరకు ఎంతో ఆచరిస్తున్నట్లు తెలుస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఉదయాన్నే యోగా చేయడం వలన పూర్తి ఆరోగ్యవంతులుగా ఉంటారని చైర్మన్ రాయబారపు హరికష్ణ తెలిపారు.యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ. 24 గంటల్లో అరగంట యోగాకు కేటాయిస్తే మంచి ఆరోగ్యం వంతులుగా ఉండి ఒత్తిడి లేని జీవనాన్ని కొనసాగించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆహారపు అలవాట్ల విషయంలో సరైన పద్ధతులను పాటించి శరీరంలోని మార్పులను ఎప్పటికప్పుడు మన్నన చేసుకుని పున ప్రయోజనం పొందాలంటే యోగ ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు.

యోగా చేయడానికి వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ చేయవచ్చని యోగ గురువు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ చైర్మన్ సీఏ రాయబారపు హరికృష్ణ, కార్యదర్శి సీఏ సత్యనారాయణ పూజారి , వైస్ చైర్మన్ సీఏ భగవన్‌దాస్ ముందడ, కోశాధికారి సీఏ మన్నెం రామకష్ణ, స్టూడెంట్స్ అసోసియేషన్ చైర్మన్ సీఏ మదరపు సుజిత్ , సీఏ రాజు కొయ్యల , సీఏ చంచల్ అగర్వాల్, సీఏ వినీల్, సీఏ వంశీకృష్ణ, సీఏ పర్మేష్, సీఏ తిరుపతి , సీఏ లు, సీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

**శాయంపేట** : ప్రతి ఒక్కరు యోగ సాధన చేయడం వల్ల ఆరోగ్యవంతంగా జీవిస్తారని యోగ ట్రైనర్ డాక్టర్ అన్వేష్ అన్నారు. మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ యోగ దినోత్సవంను పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పద్మ ఆధ్వర్యంలో యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు.విద్యార్థులకు యోగ ట్రైనర్ డాక్టర్ అన్వేష్ యోగ ఆసనా లను నేర్పించారు. ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు పాల్గొని యోగ ఆసనాల ప్రాము ఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వెంకట్, స్వాతి, మాధవి, జయ, మౌనిక, సౌమ్య, ఐశ్వర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం విజయ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేద, సల్మా, కీర్తిరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడుపల్లిలో మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆవరణలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని సర్పంచ్ ఆకుతోట రాజేష్ ఆధ్వర్యంలో యోగ ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఆయుర్వేదిక్ డాక్టర్ మంజుల, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పరకాల** : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో యోగా దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని యోగ శిక్షణ తరగతులను యోగ గురూజీ కొలుగూరి రాజేశ్వర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక బీజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనునది మానసిక ఆరోగ్య స్థితికి, శారీర ఆరోగ్య స్థితికి ఎంతో దోహదపడుతుందని యోగా ఒక మతం కాదని అన్నారు .ప్రతి దినం యోగ ఆసనాలు వెయ్యడం వల్ల సర్వ రోగాలు పోవుటకు ఆరోగ్యం చక్కగా ఉండుటకు వీలుంటుందని అన్నారు .అనంతరం యోగ గురూజీ కొలుగూరి రాజేశ్వరరావు స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు పూర్వ ప్రముఖులకు యోగ ప్రాముఖ్యతను వివరించి తెలిపారు .అనంతరం వారిని సన్మానించారు .

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఆర్య వైశ్య సంఘం నాయకులు నాయకులు డాక్టర్ విద్యాసాగర్ ,స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

యోగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ, శిక్షణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్** : రోజువారి మన జీవనం లో యోగా భాగం కావాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.బుధవారం యోగా దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి గ్రామంలో పాల్గొని మాట్లాడారు. లైఫ్ స్టైల్ మారుతున్నా ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనముందు ఉన్న ఒకే ఒక ప్రత్యామ్నాయం యోగా అన్నారు. ప్రతి ఒక్కరు యోగాతో పాటు ధ్యానం పై దష్టి పెట్టాలి అన్నారు. ఈ కార్యక్రమం జడ్పిటిసి కక్కెర్ల రాధికా రాజు,వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి,ఎంపీఓ చేతన్ రెడ్డి, సర్పంచ్ రంపిసా మనోహర్, నాయకులు భగవాన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**కాశిబుగ్గ** : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హై స్కూల్ లో కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ మెడిటేషన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ కు చెందిన బ్రహ్మ కుమారిస్ రాజయోగ శిక్షణకేంద్రం శిక్షకుల ఆధ్వర్యంలో యోగ మెడిటేషన్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ముస్కు రోజా శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తనువును మనసును ఏకం చేసే గొప్ప సాధనం యోగ అని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా బుధవారం ఎల్బీనగర్‌లోని లక్ష్మీ గణపతి దేవాలయం ప్రాంగణంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శ్రీరాములు మాట్లాడుతూ ధాన్య యోగం ఆధ్యాత్మిక సాధనకు, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. హఠయోగంలోని ఆసనాలు శరీరారోగ్యానికి తోడ్పడి ఔషధాల వాడకాన్ని తగ్గించి దేహదారుధ్యాన్ని ఇనుముడింప చేస్తాయన్నారు. ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ అని అన్నారు.

ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు సముద్రాల పరమేశ్వర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ 21వ డివిజన్ అధ్యక్షుడు భవాని శంకర్ నాయకులు కోమాకుల నాగరాజు, కోట సతీష్, మురళి కష్ణ, మధు, ప్రకాష్, రజనీష్, సత్యం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**హనుమకొండ** : యోగాలో విశ్వ విజేతగా భారత్ విలసిల్లుతోందని ప్రముఖ యోగా గురువు పోషాల శ్రీనివాస్ అన్నారు. బుదవారం హనమకొండ జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నక్కలగుట్ట హరితా కాకతీయ లో 9 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని ప్రముఖ యోగా గురువు పో శాల శ్రీనివాస్ తెలియజేశారు.

ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన యోగ విశ్వవిజేతగా వెలుగొందడం చాలా గర్వకారణమని తెలియజేశారు. ప్రతిరోజు యోగా చేయండి ఆరోగ్యంగా జీవించండి అనే నినాధాన్ని అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరితయోగ సాధకులు, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేట** : యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని లింగాపురం సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని లింగాపురం గ్రామ శివారులో గల గోబ్రియా కుంట కట్టపైన అమత్ సరోవర్ పనులు చేస్తున్న ఉపాధి కూలీలతో యోగాసనం చేయించారు, ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ, ప్రతి రోజు క్రమం తప్పకుండ యోగా చేయడం వల్ల పూర్తి ఆరోగ్యకరంగా ఉండవచ్చని యోగాతో చాలా ప్రయోజనాలు వుంటాయని అన్ని రకాల వ్యాధులను యోగాతో నివారించవచ్చని ప్రజలు అందరు యోగాపై అవగహన పెంచుకొని రోజు క్రమం తప్పకుండ యోగా చేయాలనీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఈసి కిషోర్,పంచాయతీ కార్యదర్శి శ్వేత,టీఏ మనోహర్,వార్డ్ మెంబెర్ బరిగేల రాములు,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్,తాడేం శంకర్,వేములపెల్లి మనోహర్,ఆకులపెల్లి సుధాకర్,మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రస్తుత పోటీ ప్రపంచం లో మన ముందు ఉన్న ఒకే ఒక ప్రత్యామ్నాయం యోగా అని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి అన్నారు. దేశవ్యాప్తంగా తొమ్మిదవ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ లో యోగ గురువు ముల్క ఐలయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు రోజువారి యోగాసనాలు వేయించారు .ధ్యానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు యోగా తో పాటి ధ్యానం పై దష్టి పెట్టి టెన్షన్ లు నుంచి బయటపడాలి అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుండే మల్లయ్య, జెడ్పిటిసి పత్తి నాయక్, జెడ్పి కో ఆప్షన్స్ సభ్యుడు ఎండి రఫీ, టిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కష్టారెడ్డి, మాజీ జెడ్పిటిసి జున్ను తల రామ్ రెడ్డి, చీర కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

**పర్వతగిరి** : ప్రతి ఒక్కరూ యోగా తో పాటు ధ్యానం పై దష్టి సారించాలని చింతనెక్కొండ సర్పంచ్ గటికసుష్మ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో యోగా ఆయా పాఠశాలల విద్యార్థులతో కలిసి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, స్థానికులు పాల్గొన్నారు.అలాగే మండల కేంద్రంలోని విశ్వ జెనిత్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్‌లో అంతర్జాతీయ యోగ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ఎర్రబెల్లి హరికుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం చేయడం ద్వారా ఆరోగ్యానికి మంచిదని, మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉపాధి కూలీలతో యోగా

**నెక్కొండ** : ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండలంలో ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఉపాధి హామీ కూలీలతో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఉపాధి హామీ ఏపీఓ జాకబ్‌లు నెక్కొండ మండలంలోని పనికర గ్రామంలోని కార్నలకూంటలో ఉపాధి హామీ కూలీలతో యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యోగా వాలన మానవునికి ఎంతో మేలు జరుగుతుందని, ప్రతినిత్యం అందరూ యోగ చేస్తే వందలో 90శాతం చిన్నచిన్న వ్యాధులకు దూరంగా ఉండి ఆరోగ్యంగా మనిషి జీవి స్తారని, ఇది మన పూర్వీకులు మనకు ఇచ్చిన వరమని, మారుతున్న కాలం వింతపోకడలతో మనిషి సున్నితంగా తన శరీరాన్ని రోగాల పుట్టగా మార్చుకుంటున్నాడని యోగాతో దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమవుతాయని ఆయన కూలీలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ జాకబ్ ,ఎం పీ ఓ పర్వీన్ , ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రజిత ఉపాధి కూలీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఐనవోలు** : ఉడుత గూడెం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను మండల ప్రాథమిక పాఠశాల ఉడుతగూడెం నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు, ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి, అంగన్వాడీ టీచర్ కొండేటి ప్రణీత, ఆయా బరిగెల రాధిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎల్కతుర్తి** : అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్కతుర్తి లోని ఆల్టిట్యూడ్ హై స్కూల్‌లో, యోగడేని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి నుండి ఆచర్య విష్ణు పాల్గొని విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. వందేమాతరం ఫౌండేషన్ నుండి విష్ణు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు యోగాని రోజు వారి ధినచర్యలొ భాగంగా చెర్చుకొవాలని వివరించారు. స్కూల్ కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ మాట్లాడుతూ, యోగ ప్రాముకృతను వివరించారు. యెగా వలన మానసికంగా, శారీరకంగా ఎంతొ మెలు చెస్తుందని పెర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఉపద్యాయులుల విద్యార్థులు పాల్గొన్నారు.

### జిల్లా న్యాయ సేవా సదన్‌లో....

**ఎన్‌జీవోస్ కాలనీ** : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కే.రాధాదేవి, యం.కష్ణమూర్తి పాల్గొని, యోగ వలన కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు. ఈ యోగ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి జె.ఉపేందర్ రావు మరియు కోర్టు సిబ్బంది, హనుమకొండ జిల్లా న్యాయవాదుల అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.శ్యామ్ సుందర్ రెడ్డి, న్యాయవాదుల అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు యోగాసనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి మాట్లాడుతూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని అన్నారు. యోగ మానసిక ప్రశాంతతను ఇస్తుందన్నారు. యోగా ఆరోగ్యానికి మంచిది. యోగ వల్ల మనిషికి అత్యవసరమైన ఆత్మవిశ్వాసం, దఢచిత్తం కలుగుతాయి అని తెలిపారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.కష్ణమూర్తి మాట్లాడుతూ, యోగా వల్ల శరీరం అలసట నుంచి దూరమై ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు యోగ వల్ల రోగ నిరోధక శక్తి కూడా బాగా మెరుగుపడుతుంది, తద్వారా ఎలాంటి వ్యాధినైనా తట్టుకోగల శక్తిని పొందగలరు. కనుక ప్రతి ఒక్కరూ యోగాసనాలు చేస్తూ, ఆరోగ్యంగా, మానసిక ఉల్లాసం గా, క్రమశిక్షణగా ఉండాలని తెలిపారు.

### యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం : డిఎంహెచ్ఓ

**హసన్‌పర్తి** : భారతీయ వారసత్వ సంపదగా పూర్వ కాలం నుంచి ఆచరిస్తున్న యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా వైద్య అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. మండల కేంద్రంలోని యూపీహెచ్‌సీ ప్రాథమికోన్నత వైద్య శాలలో బుధవారం అంతర్జాతీయ యోగా డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది యోగాసనాలు వేసి వాటి యొక్క ప్రయోజనాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రస్తుతం యోగాతోనే మానవ మనుగడ ముడిపడి ఉందన్నారు. పూర్వకాలంలో మానవుడు కష్ట పడి చేసే పనులు వ్యాయామంగా ఉండేవని ప్రస్తుతం యాంత్రిక జీవనం సాగించడం వల్ల ఎన్నో రోగాల బారిన పడి తమ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని అన్నారు. మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలోనే వ్యాయామం కలిసి ఉందని అది మనిషి గుర్తించక యాంత్రిక జీవనం సాగిస్తున్నాడని అన్నారు. గొప్ప గొప్ప మహా రుషులే యోగాను అలవాటు చేసుకొని వాటి ద్వారా ప్రయోజనాలను పొందించి భావితరాలకు అందించేవారని అన్నారు. ప్రతి ఒక్కరు భారతీయ వారసత్వంగా వస్తున్న యోగాను అనుసరించి ఆరోగ్యమైన జీవితాన్ని గడపవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో పీఓడీటీటీ డాక్టర్ మహెందర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ యాకూబ్‌పాషా, ఎన్‌సీడీ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ ఉమశ్రీ, డీటీసీఓ డాక్టర్ హిమబిందు, డాక్టర్ విజయరావు, డాక్టర్ క్రాంతికుమార్, భగవాన్‌రెడ్డి, సీహెచ్ఓ మాధవరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు లచ్చులు, లీలా, కందుకూరి సంతోష్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, నాగయ్య, ఫార్మసిస్టు అజిత, హెల్త్ సిబ్బంది స్వప్న, సునిత, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిస్తాం





**నవతెలంగాణ-హన్మకొండ**

ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశలను కొనసాగిస్తామని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఏకశిలా పార్క్‌లో జయశంకర్ సార్ విగ్రహానికి టీపిటిఎఫ్ జిల్లా కమిటి అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడ మరో సామాజిక ఉద్యమం చేపట్టవలసి ఉన్నదని జయశేంకర్ సార్ అనేక సమావేశాల్లో చెప్పాడని జయశంకర్ సార్ ఉద్యమస్ఫూర్తితో ఫెడరేషన్ ముందుకు వెళ్తుందని ప్రజలను చైతన్య పరిసి వారు ఆశించినట్లు తెలంగాణ ప్రజలకు పౌర స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్ర్యం, సమానత్వం కోసం నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. వారు ఆశించిన తెలంగాణ కొరకు నిరంతరం ఉద్యమం కొనసాగిస్తామని ,పేద వర్గాలకు ఉచితవిద్య, వైద్యం అందేవరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్ గౌడ్, వేల్పుల రవీందర్ ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు బైరి స్వామి, బాసరి శ్రీనివాస్‌రావు, బిమళ్ళ సారయ్య,రాధ కష్ణ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లి** : తెలంగాణ స్వరాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త తొలి దశ ఉద్యమకారుడు జయశంకర్ సార్ తెలంగాణ ప్రజల యాదిలో చిరస్మరణీయగా ఉంటారని బి.ఆర్.ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌సార్ 12వ వర్ధంతి వేడుకలను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం జయశంకర్ సార్ చేసిన సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నానేబోయిన రాజారాం, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీఓ కూచన ప్రకాష్, పంచాయితీ కార్యదర్శి ధర్మేందర్, కో-ఆప్షన్ సభ్యురాలు నజీమా, వక్కల చంద్రమౌళి, వార్డు సభ్యులు బుస కుమారస్వామి, పరికి నవీన్, ప్రదీప్, పెండ్యాల మహేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవల ఉపాధ్యాయులకు ఘన సన్మానాలు



**నవతెలంగాణ-వర్ధన్నపేట**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీహెచ్‌ఎస్ వర్ధన్నపేటలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు, కవి, రచయిత తాటిపాముల రమేష్ కు జిల్లా ఉత్తమఉపాధ్యాయ అవార్డు లభించింది. శంభుని పేట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, అడిషనల్ కలెక్టర్ జైస్వాల్, డీఈవో వాసంతి చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగింది. 2022-23 విద్య సంవత్సరంలో పదవ తరగతిలోని సాంఘిక శాస్త్రంలో అత్యధిక 10 జీపీఏ సాధించడం వలన ఈ పురస్కారానికి ఎంపికచేసినట్లు వరంగల్ విద్యాశాఖ్య తెలిపింది. 'తాటిపాముల రమేష్ సాంఘికశాస్త్రం రాష్ట్రంలో నూతన బోధనా విధానాలు, మెలకువలు, తక్కువ శ్రమతోటి ఎక్కువ మార్కులు. సాధించడంతో పాటు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌ఇస్తూ వారి భవితకు పునాదులు వేస్తున్నారు. గత కొన్నేళ్లుగా తన కవిత్యం తోటి సామాజిక, పర్యావరణ, స్త్రీలు, విద్య మొదలగు అంశాలపై కవితలు, వ్యాసాలు రాస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. తాటిపాముల రమేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడంపట్ల ప్రధానోపాధ్యాయులు అడప సురేందర్, ఎస్ ఎం సీ చైర్మెన్ నీరటి ఎల్లయ్య, ఉపాధ్యాయులు రమేష్‌కు అభినందన లు తెలిపారు.

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బ్రహ్మాచారి

**ఐనవోలు** : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో జరిగిన విద్యా దినోత్సవంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మండలంలోని రాంనగర్ పీఎస్‌లో పనిచేస్తున్న ఎస్‌జీటీ బాలోజు బ్రహ్మాచారి అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు బ్రహ్మాచారిని టీఎస్ యూటీఎఫ్ ఐనవోలు మండల శాఖ ఇన్చార్జ్, జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మాలిక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు, మండల అధ్యక్షులు ఎ.రవీందర్, మండల బాధ్యులు పరమేశ్వర్, విజయభాస్కర్ రెడ్డి, పద్మలత, సురేఖ, జ్యోతి తదితరులు అభినందించారు.

### హెచ్‌ఎం అచ్చ సుదర్శన్‌కు సన్మానం

**నడికుడ** : విద్యా దినోత్సవం సందర్భంగా నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అచ్చ సుదర్శన్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా టీచర్స్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, డీఈవో అబ్దుల్‌హై, కుడా చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్, డిప్యూటీ కలెక్టర్ సంధ్యారాణిలు సన్మానించగా చర్లపల్లి ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంఈవో రమాదేవి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం నామాని సాంబయ్య, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ చంద్రమౌళి, పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, మందల తిరుపతిరెడ్డి, ఫలిత శ్రీహరి, సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, ఎంపీపీ మచ్చా అనసూయ రవీందర్, జడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్, తదితరులు అభినందించారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన సదస్సు భారతీయ రిజర్వ్ బ్యాంక్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. చిల్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగిస్తున్న స్కూల్ బ్యాంక్ ఆఫ్ చిల్పూర్ పాఠశాలకు ఆర్బీఐ వారు బీరువా, ఆఫీస్ బల్లా వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎల్డిఓ బెహరా మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే చదువుకునే రోజుల్లోనే డబ్బులను ఎలా పొదుపు చేయడం నేర్చుకోవడం జీవితంలో ఎంతో ఉపయోగకరమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పీఎంజేజేబీవై, పీఎంఎస్బీవై, ఏపీవై వంటి బ్యాంకు సేవలను వివరించారు. మొబైల్ లో వచ్చే ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎల్డీఎం శ్రీధర్, డీఆర్డీఏ ఏపీడీ నూరుద్దీన్, ప్రధానోపాధ్యాయులు లీల, స్కూల్ బ్యాంక్ ఆఫ్ చిల్పూర్ ఫౌండర్ వెంకటేశ్వర్లు, ఏపీఎం రమేష్, కౌన్సిలర్లు సంతోష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు సీఐగా ఫణీధర్ బాధ్యతల స్వీకరణ



**నవతెలంగాణ-గూడూరు**

గూడూరు సీఐగా ఫణీధర్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. గూడూరు సిఐ యాసిన్ ఇటీవల బదిలీకాగా ఫణీధర్‌కు గూడూర్ పోస్టింగ్ ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. 2009 బ్యాచ్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించి మొదట జాఫర్‌ఘడ్, మట్వాడ, కేసముద్రం, తొర్రూరు ట్రాఫిక్, ఇంటెలిజెన్స్, నెల్లికుదుర్‌లలో విధులు నిర్వహించారు. 2021లో పదోన్నతి పొంది ఆదిలాబాద్ ట్రాఫిక్, మహబూబాబాద్ డిసిఆర్బి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి ప్రస్తుతం గూడూరు సీఐగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన సిఐ ఫణీధర్‌ను ఎస్సై రాణా ప్రతాప్, ఎస్సై దిలీప్, పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజక వర్గ ప్రజలే నిన్ను బర్తరఫ్ చేస్తరు
### సర్పంచ్ అనూషకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు



**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

దళిత నియోజక వర్గం, దళిత ఎమ్మెల్యే రాజయ్య ఆత్మగౌరవం పేరు చెప్పుకుంటూనే గ్రామ ప్రథమ పౌరురాలు, దళిత మహిళా సర్పంచ్ అనూష పట్ల ప్రోటోకాల్ పాటించకుండా అగౌరవ పర్చడం సిగ్గు చేటని, రానున్న రోజుల్లో నియోజక వర్గ ప్రజలే బర్తరఫ్ చేస్తారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి విమర్శించారు. బుధవారం మండలంలోని రంగరాయి గూడెం సర్పంచ్ మోదుంపల్లి అనూష నివాసంలో మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి అధ్యక్షతన పత్రికా సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అంగన్ వాడీ ప్రారంభంలో ప్రోటోకాల్ పాటించలేదని, గతంలో కూడా పలు మార్లు అవమానపర్చినట్లు పేర్కొన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతో స్వంత పార్టీ కార్యక్రమంలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ ఆర్టికల్ 73, 74ప్రకారం స్థానిక సంస్థల పదవులు కేటాయించబడితే, దళిత సోదరికి కుర్చీ వేయకుండా అవమానపర్చడమేంటని ప్రశ్నించారు. ఇందుకు బాధ్యులుగా మంత్రి, ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ పై కూడా పిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికైనా దళితుల పట్ల వివక్ష మానకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డీసీసీ డైరెక్టర్ చింత ఎల్లయ్య ఉపసర్పంచ్ ఐత రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నలిమెల ఏలీయా, ఇల్లందుల బాబు, సింగపురం వెంకటయ్య, కొయ్యడ శోభ, ముసిగుంపుల వెంకన్న, రవి, రాంచందర్, కుమార్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ఇలాఖాకు కూత వేటు దూరంలో రాజకీయ హత్యలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

సీఎం కేసీఆర్ ఇలాఖాకు కూత వేటు దూరంలో రాజకీయ హత్యలు చోటుచేసుకుంటున్న సీఎంకు కనబడుట లేవని రాష్ట్రాన్ని హత్యలు చేసే విధంగా తయారు చేస్తున్నాడని బీఎస్పీ స్టేట్ ప్రెసిడెంట్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో దళిత రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణ హత్యలో రాజకీయ కుట్ర దాగి ఉన్నదని, దళిత అట్టడుగు పేద వర్గాల పక్షాన తమ వాయిస్ వినిపిస్తూ చైతన్యం చేస్తున్న అడ్డువస్తున్నారనే కుట్రతోటే సుపారీ గ్యాంగ్‌తో కిడ్నాప్ చేసి హతమార్చడం దారుణమైన చర్యఅని,హత్యకు కారకులైన సూత్రధారులను పాత్రధారులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, ఘటన జరిగిన చోటే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పరచి విచారణ జరపాలనీ కోరారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఘటన వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కిడ్నాప్‌కు గురైన రోజే కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదును పోలీసులు తీసుకొని సత్వరమే విచారణ జరిపితే అనుమానితులను అదుపులోకి తీసుకుంటే హత్య జరిగేది కాదన్నారు. కుటుంబ సభ్యుల అభిప్రాయం మేరకు ఈ హత్య ఎమ్మెల్యే ప్రోద్భలంతో తన అనుచరవర్గం పాల్గొన్నారని, హత్యతో సంబంధం ఉన్న వారిని గుర్తించి శిక్షించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించి హత్యకు పరోక్షంగా సహకరించిన ఎస్ఐ, సీఐలను స్పస్పెండ్ చేసి నిందితుల జాబితాలో చేర్చి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.దళితులపై హత్యలు ఆగాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ పోరాటాలను ఉధృతం చేస్తామని, ఉద్యమ కార్యాచరణ రూపొందించి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధపడుతామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి కఠినంగా వ్యవహరించాలని కోరారు.

## పద్మశాలీలకు బీసీ బంధు ప్రకటించాలి

**నవతెలంగాణ-పాలకుర్తి**

రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలిలకు బీసీ బంధు అందించి ఆర్థికంగా ఆదుకోవాలని పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో గల బస్టాండు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర సామాజిక వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల రుణ సహాయాన్ని పద్మశాలీలకు అందించాలన్నారు. గ్రామాలలో పవర్ లూమ్స్ నడుపుకునే వారికీ షరతులు లేకుండా 10లక్షల వడ్డీ లేని రుణాలను అందించాలన్నారు. డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని తెలిపారు. జులై 10న పాలకుర్తిలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవసాని కపాకర్, చిలకమారి వెంకటేశ్వర్లు, వైట్ల రామ్మూర్తి, శ్రీరామ్ వెంకటేశ్వర్లు, శ్రీరామ్ సుధాకర్, దేవసాని నరేష్, రాపోలు రాము, బిర్రు వెంకటేశ్వర్లు, పోగు వాసుదేవ్, గజ్జెల్లి వెంకన్న, పిండిపోలు సత్యనారాయణ, పసునూరి బిక్షపతి, బిర్రు సోమేశ్వర్, బైరు భార్గవ్, మాచర్ల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నవతెలంగాణ-పాలకుర్తి**

మండల కేంద్రానికి చెందిన చిన్నాల అభిసారిక ఇటీవలే మతి చెందడంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ బుధవారం మతురాలి కుటుంబ సభ్యులకు రూ 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పేదలకు అనాథలకు అండగా ఉంటానని తెలిపారు. పేద కుటుంబానికి శ్రీకాంత్ గౌడ్ ఆర్థిక సహాయం అందించడంతో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో తీగారం యువ నాయకులు బాలగాని కుమార్ గౌడ్, గాధగాని అరవింద్, మొగుళ్ళ మధు, మొగుళ్ళ ప్రదీప్, కమ్మగాని ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తుల పై కేసు నమోదు

**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్/తొర్రూరు**

గంజాయి తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గంద్రతి సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఎస్సై రాంజీ నాయక్ పోలీస్ సిబ్బందితో మడిపల్లి క్రాస్‌రోడ్ వద్ద వాహనా తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై మడిపల్లి వైపు నుండి వస్తూ పోలీస్ సిబ్బందిని చూసి పారిపోతుండగా అనుమానంతో వారిని వెంబడించి పట్టుకోగా ద్విచక్ర వాహన డిక్కిలో మూడు కేజీల ఎండు గంజాయి విలువ 30 వేల రూపాయలు ఉంటుందని వారిని తహసీల్దార్ సమక్షంలో పంచనామా జరిపి 70 వేల రూపాయల విలువైన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు పనికర రాహుల్ రాయి, పస్తం పవన్‌లపై ఎస్ఐ రాంజీ నాయక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. నిందితులు జల్సాలకి అలవాటు పడి మైనర్స్ కి గంజాయి అలవాటు చేస్తూ వారికి గంజాయి అమ్ముతూ వారిచ్చే డబ్బులతో జల్సాలు చేస్తూ అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారని ఎస్ఐ తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో మాజీ ఎంపీటీసీ నల్ల యాదమ్మ భర్త నల్ల అబ్బయ అనారోగ్యంతో ఇటీవల మరణించగా బుధవారం తెలంగాణ ఎమ్మెల్యే రాజయ్య వారి స్వగృహం నందు వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటుగా గ్రామశాఖ అధ్యక్షులు మోటే వీరాస్వామి, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, కొత్తకొండ గోవర్ధన్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు జెగ్గం ఆనంద్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల రాహుల్, కొత్తకొండ గంగాధర్, నల్ల అశోక్ తదితరులు ఉన్నారు.



# పురాతన ఆలయాల అభివృద్ధే లక్ష్యం

### టూరిజం కారిడార్‌గా పాలకుర్తి - ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధిపై దృష్టి - పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

**నవతెలంగాణ-పాలకుర్తి**

పురాతన ఆలయాల అభివృద్ధిని గత పాలకులు పట్టించుకోకపోవడంతో సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్నాడని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి ఎర్రబెల్లికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చైర్మన్ వెనకదాసుల రామచంద్ర శర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సహకారంతో పాలకుర్తి, బమ్మెర, వల్మిడిలను టూరిజం కారిడార్‌గా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుచున్నామని తెలిపారు. పాలకుర్తి, బమ్మెర, వల్మిడిదేవాలయాలను రూ.62.50 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.పాలకుర్తిలో తొలి తెలుగు విప్లవ కవి సోమనాథుడు పుట్టాడని అన్నారు. భాగవతం రాసిన పోతన బమ్మెరలో జన్మించాడని, రామాయణం రాసిన వాల్మీకి వల్మిడిలో జన్మించాడని తెలిపారు. కొంతకాలం ఉండి మునుల గుట్టల తపస్సు చేశాడని చరిత్ర చెబుతుందన్నారు.కవులు, కళాకారులకు పుట్టినిల్లు పాలకుర్తి ప్రాంతం టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పర్యాటకులకు అందుబాటులో ఉండే విధంగారూ. 25 కోట్లతో టూరిజం హరిత భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 7 కోట్లతో వల్మిడి, 14 కోట్లతో బమ్మెర పోతన మందిరం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి ఎర్రబెల్లి అన్నారు.150 కోట్లతో పాలకుర్తి చుట్టు రోడ్లను డబుల్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్లు పూర్తి చేశామన్నారు. ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పాలకుర్తిలో ఎకరం స్థలంలో రూ.3 కోట్లతో సేవాలాల్ ఆలయ నిర్మాణం, రూ. కోటితో చెన్నూరు త్రికూటాలయం నిర్మాణాలకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. తెలంగాణలోని గ్రామీణ ప్రాంత ఆలయాలను గుర్తించి ధూప దీప నైవేద్యాలతో అర్చకులకు జీవనోపాధి కల్పిస్తున్నామని తెలిపారు. టిఎస్‌కే తండాలో సేవాలాల్ ఆలయంలో ధూప దీప నైవేద్యాలకు గిరిజన పూజారిని నియమించడం రాష్ట్ర చరిత్రలోనే మొదటిదని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ గూడూరు రామ్ రెడ్డి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, ఈవో లక్ష్మి ప్రసన్న, టిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పసునూరి నవీన్,మాచర్ల ఎల్లయ్య, పాలకమండలి సభ్యులు నరసింహారెడ్డి, చిక్కుడు రాములు, వేణుగోపాల్‌లతో పాటు ఆలయ అర్చకులు దేవగిరి రామన్న, డివిఆర్ శర్మ, దేవగిరి లక్ష్మన్న, మత్తగజం నాగరాజు శర్మ పాల్గొన్నారు.



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు







**నవతెలంగాణ-చిన్నగూడూరు**

మండలంలోని జెడ్పీహెచ్ఎస్ జయ్యారం పాఠశాలలో మంగళవారంతెలంగాణ జాతిపిత తొలి,మలిదశ ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 13వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాచకొండ ఉపేందర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మురళి, మధు, నవీన్ ,రామ్మోహన్ రెడ్డి ,సాదిక్ పాషా, కిషన్, రత్తు నాయక్, రహీమున్నీసా, శ్రీనివాస్, పీఈటీ అవారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**గార్ల :** అన్యాయాలు, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేసి తెలంగాణ ఉద్యమానికే జీవితాన్ని అంకితం చేసిన తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్‌లు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్సు స్టేషను ప్రాంగణంలో ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అవశ్యకత గురించి ప్రసంగాలు చేస్తూ, పుస్తకాలు రాస్తూ తెలంగాణ ఉద్యమాన్ని గల్లి నుండిఢిల్లీ వరకు వ్యాప్తి చేయడంలో జయశంకర్ సార్ పాత్ర మరువలేనిదన్నారు. జయశంకర్ సార్ ఆశయసాధనకొరకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బానోత్ వెంకన్న, ఎంపిటీసిల ఫోరం మండల అధ్యక్షుడు శీలం శెట్టి రమేష్, ప్రభుత్వ వైద్య అధికారి ధారావత్ రాజ్ కుమార్ జాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జి.గణేష్, ఐ.రావూజీ, మానవ హక్కుల సంఘం జిల్లా నాయకులు వేషమల్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

**మలిదశ ఉద్యమకారుల నివాళులు...**

తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ ఉద్యమానికి ఊపిరులు ఊదిన తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఇల్లందు ఎంయంసి మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జయశంకర్ సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనకు జయశంకర్ సార్ చేసిన కృషిని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో కోళ్ల కుమార్ గౌడ్, తోటేటి శ్రీనివాస్, వీరాస్వామి,షేక్ యాకూబ్ పాషా, ఏఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మాగం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవంగర :** ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు బోగోజు భద్రయ్య చారి ఆధ్వర్యంలో జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను స్థానిక విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన 1969 నుంచి నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సుదీర్ఘ పోరాటంలో కీలకంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, కవి రాజు, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, ఉపాధ్యాయులు సదయ్య, రాజలింగం, శ్రీధర్, విజయ్ కుమార్, శ్రీనివాస్, వెంకన్న, సువర్ణ, హైమా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందని గ్రామం అమ్మాపురం

### వృతి సంఘాల జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్



**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళితులకు అందని గ్రామం అమ్మాపురం గ్రామం అని వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని అమ్మపురం గ్రామంలో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్, వృత్తిసంఘాలు, సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో భాగంగా, ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్ మాట్లాడుతూ అమ్మాపురం గ్రామంలో దళిత కాలనీలలో ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి వచ్చే దళిత పథకాలు ఏ ఒక్కరికి అందలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అమ్మాపురం గ్రామంలో దళితుల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒకటి కూడా మంజూరు కాలేదు. ఇప్పటికీ కూడా మట్టి గోడలు పెంకుటి ఇంటిలోనే, వర్షం వస్తే కురవకుండా పరదాలు కట్టుకొని దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారు ప్రభుత్వానికి గుర్తుకు చేశారు.దళిత బంధు పథకం, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎంపికలు చేశారే తప్ప ఒకరికి కూడా ఇవ్వలేదని వారు ఎద్దేవా చేశారు. మొత్తం గ్రామంలో ఇప్పటివరకు ఒక డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టలేదని, అన్ని గ్రామాల్లో ఎన్నో కొన్ని ఇల్లు కట్టిన అమ్మాపురంలో మాత్రం ఒక ఇల్లు నిర్మించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రెండువేల రేషన్ కార్డులు గ్రామంలో ఉన్నాయి. 500 రేషన్ కార్డులకు ఒక డీలర్ ఉండాల్సిన గ్రామంలో, 2000 కార్డులకు ఒకే డీలరు ఉన్నారు. ఇన్ని కార్డులకు ఈ గ్రామం మొత్తంలో ఒకటే డీలర్ ఉండడం చాలా దుర్మార్గం అని, రేషన్ బియ్యం కోసం రోజుల తరబడి డీలర్ షాపు దగ్గర ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తున్నాయని, పలుసార్లు అధికారులకు, మంత్రికి విన్నవించుకున్నా కూడా ఫలితం లేదని ప్రజల ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. వెంటనే ముగ్గురు డీలర్లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా రాలేదని, పెళ్లి అయిన కుటుంబాలు ఏర్పడ్డ కూడా రేషన్ కార్డు లేదని, దానివల్ల లబ్ధిదారులు నష్టపోతున్నారని వారు అన్నారు. గ్రామంలో అనేక సమస్యలు మిగిలిపోయాయని వాటిని వెంటనే నాయకులు అధికారులు పట్టించుకోని పరిష్కరించాలని లేనియెడల ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకుబ్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డోనక దర్గయ్య, సిఐటియు మండల నాయకులు తిమ్మిడి రవి, యాకంత, డోనక యాకయ్య, మంజుల ఎల్లమ్మ సోమక్క, యాసారపు యాకయ్య, లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు



**నవతెలంగాణ-లింగాలఘనపురం**

మండలంలోని జీడికల్ గ్రామంలో స్వయంభుగా వేలసిన శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామ చంద్ర స్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా శ్రీ రామ మూల మంత్ర హవనం(హోమం) చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, వైస్ ఎంపిపి కిరణ్ కుమార్, ఆలయ అర్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా నవాబు పేట గ్రామంలో చండీయాగంలో స్టేషన్ ఘనపురం నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బోల్లంపల్లి నాగేందర్, గ్రామ సర్పంచ్ జయ రాజేశ్వర్, ఎంపీటీసీ తీగల సిద్దు గౌడ్, తదితులు పాల్గొన్నారు.

## జగన్ రెండోసారి సీఎం కావాలని సైకిల్ యాత్ర



**నవతెలంగాణ-బచ్చన్నపేట**


బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు ప్రవీణ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్ రెండోసారి సీఎం కావాలని సైకిల్ యాత్రను ఈ రోజున ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా కొడవటూర్ సిద్దేశ్వర స్వామి దేవస్థానం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి 11 కొబ్బరికాయలు కొట్టి జగన్ రెండోసారి సీఎం కావాలని మొక్కులు చెల్లించుకున్నారు.

## రవన్న కుటుంబానికి అండగా ఉంటాం : శ్రీనివాస్



**నవతెలంగాణ-జఫర్‌గడ్**

మండలంలోని హిమ్మత్ నగర్‌లో టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు రవి సంస్మరణ సభకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం, సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు ఏదునూరి నరేష్,కోలిపాక రాములు అధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు రవి సంఘానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.డిల్లీ నుంచి గల్లీ వరకు ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్న వారు నేటి యువతరానికి ఆదర్శం అన్నారు. రవన్న కలలు కన్న ఎస్సీ రిజర్వేషన్‌పై పోరాటాలు కొనసాగుతాయన్నారు.హస్తమించిన రవికిరణానికి ఇవే మా నివాళులు. రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ దివి నుండి నింగికేగిన మన "సాంబరాజు రవి" రజక సంస్మరణ సభ ఇలా చేసుకోవాల్సిన వస్తుందని ఎప్పుడూ ఊహించలేదని ఉద్వేగానికి లోనయ్యారు. మనతో ఉంటూ చేయి చేయి కలిపి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉద్యమానికి ప్రారంభం నుండి సారథ్యం వహిస్తూ.. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంఘం యొక్క నియమ నిబంధనలకు లోబడి, తను ఆచరిస్తూ సంఘ సభ్యులకు ఎంతో ఆదర్శంగా నిలిచిన మన సాంబ రాజు అకాల మరణం మనకి తీరని లోటు రవి సేవలను సంఘం ఉన్నంత కాలం స్మరించుకుంటామని అని అన్నారు. సంస్మరణ సభకు చిట్యాల రాంచంద్రయ్య, చిట్యాల సంపత్, ఉల్లెంగల యాదగిరి, కోడిపుంజుల చంద్రయ్య, కోలిపాక లక్ష్మణ్, సంగెం ఎల్లన్న, కంచర్ల కొమురయ్య, సిహెచ్. విజయ్ గణేష్, ఆత్మారి సంజీవ్ రాజ్, ఓరుగంటి వెంకటయ్య, ఏదునూరి వీరన్న, లకడంపల్లి నర్సిములు, బేగంపేట నర్సింహా, కిష్టంగారి సురేష్, ఉల్లెంగుల వెంకటేష్ జనగామ, బాలపూర్ బాల్ రాజ్ ,కోట్ల శ్రీనివాస్, మదర్, అల్వాల పాలకుర్తి ఐలయ్య, రాజు, చెన్నూరి విజయ లక్ష్మీ జంగపల్లి ఐలయ్య, బొమ్మరాజు కృష్ణ, సంగెపు లక్ష్మణ్, కొన్నె ఉపేందర్, అడ్డాల అప్పరావు, లొంక శ్రీనివాస్, సైనవరపు గురుమూర్తి, బొగరపు మల్లేష్, అల్వాల్ రాజు, కొండయపాలెం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



### కొర్రీలు పెట్టి... కొల్లగొట్టి...
## బస్తాకు ఐదు కిలోలు తగ్గిస్తున్న మిల్లర్లు

**నవతెలంగాణ-నర్సింహులపేట**

యాసంగి ధాన్యం విక్రయాల్లో తరుగు పేరుతో మిల్లర్లు కొందరు దోపిడీకి తెర తీశారు. అన్నదాత ఆరుగాలం కష్టాన్ని దోచుకుంటూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. నర్సింహులపేట మండలంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని, మరిపెడ మండలంలోని లక్ష్మీపారా బైల్డ్ రైస్ మిల్ నుంచి అధికారులు, పాలకులు స్పందించి ఆదిలోనే దీనిని అడ్డుకోవాలని కర్షకులు కోరుతున్నారు. నర్సింహులపేట పిఎసిఎస్ సెంటర్ నుండి 650 బస్తాల లోడుతో వెళ్లగా, లారీ కటింగ్ పోను 601 బస్తాలకు నికరం. మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నారు. అక్కడ మిల్లర్లు తరుగు, తాలు పేరుతో పెద్దఎత్తున కోత పెడుతు, క్వింటాకు 5-10 కిలోల వరకు తగ్గిస్తున్నారు. ప్రతి రోజు రైతుల నుంచి వందల క్వింటాళ్ల ధాన్యాన్ని తాలు పేరుతో స్వాహా చేస్తున్నారని, రైస్ మిల్లర్లు నిబంధనలను తుంగలో తొక్కుతున్నా పౌరసరఫరాల శాఖ మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. కొందరు అధికారులకు పెద్ద ఎత్తున నజరానాలు, మామూళ్లు పోతుండటంతో జిల్లా యంత్రాంగం చోద్యం చూస్తోంది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతు మందులు యాకూబ్‌కు చెందిన సుమారు 5 నుంచి 10 కేజీలు తరుగు తీస్తున్నట్లు, కళ్లెదుట రైతు దగాకు గురవుతుంటే కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని వాపోతున్నారు. ఇప్పటికే కర్షకులు అకాల వర్షాలు, వడగళ్ల వానలతో నష్టపోయారు. అయినా వ్యయప్రయాసలకు గురై ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్నారు. ధాన్యం తడిచిందని, కొంత తాలు రూపంలో మిల్లర్లకు వంత పాడుతున్నారని కర్షకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కేసీఆర్ పాలనలో ఆధ్యాత్మిక శోభ విరాజిల్లుతోంది : ఎమ్మెల్యే రాజయ్య



**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో దేవాలయాల పునరుద్ధరణ, శోభాతీమానంగా తీర్చిదిద్దడంతో ధార్మిక చింతన నెలకొల్పబడమే గాక, ఆధ్యాత్మిక శోభ విరాజిల్లుతుందని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దేవాదాయ శాఖ, దేవస్థాన చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవంలో విశిష్ట అతిథిగా కలెక్టర్ శివలింగయ్య పాల్గొని మాట్లాడారు. చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సుదర్శన యాగం, యజ్ఞ యాగాలు, హోమాలు, లోక కళ్యాణానికై ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతోటే చేస్తుంటామని, అందులో భాగంగా చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరుని దేవస్థానం, రాష్ట్రంలోనే రెండవ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిందన్నారు. ధూపదీప నైవేద్యాల పేరిట మంజూరైన దేవాలయాలకు అర్చకులకు ఇస్తున్న రూ. 6వేలను, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రూ. 10వేలకు పెంచారన్నారు. ముందుగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించబడిన వివిధ కళారూపాల సాంస్కృతి కార్యక్రమాలను అందరూ తిలకించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ క్రిష్ణవేణి, ఏసీపీ రఘుచందర్, ఆలయ కార్యనిర్వహణాధికారి లక్ష్మీ ప్రసన్న, జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రవి, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజు, సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్, నియోజక వర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం అన్నారు. బుధవారం మండలంలోని శివునిపల్లిలో నాయకులతో సమావేశం జరిగింది. అనంతరం నూతన గ్రామ శాఖ కమిటీ జిల్లా ఓబీసీ జాయింట్ కోఆర్డినేటర్ కోల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కుమ్మం ఉపేందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నీల రాములు,ఉపాధ్యక్షులు గుర్రం సోమయ్య, ప్రధాన కార్యదర్శి మేడ బోయిన సమ్మయ్య, సహాయ కార్యదర్శి పింగిలి బిక్షపతి, గుర్రం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి కొండ సమ్మయ్య,కోశాధికారి మేడ బోయిన యాదగిరి (మేస్త్రి), గౌరవ అధ్యక్షులుగా నీల బిక్షపతి, నీల వెంక టేశ్వర్లు (లింగం),గుర్రం దేవయ్య, గౌరవ సభ్యులుగా నాగ బండి వెంకట్రాం నర్సయ్య, పడకంటి కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, నీల రాజు, బైరపాక యాదగిరి, నీల సమ్మయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ షకీర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నీల రాకేష్, మండల నాయకులు సంపత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్ణ, గ్రామ శాఖ అధ్యక్షురాలు మేడబోయిన అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధికార ప్రతినిధిగా ఉదయ్ చందర్



**నవతెలంగాణ-మహబూబాబాద్**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా మహబూబాబాద్‌కు చెందిన చుక్కలు ఉదయ్ చందర్ ఎన్నికయ్యారు. మహబూబాబాద్ టిడిపి పట్టణఅధ్యక్షులుగా, ఎంపీటీసీగా కాంగ్రెస్‌లో వివిధ పదవులు నిర్వహించిన సీనియర్ న్యాయవాది చుక్కల ఉదయ్ చందర్ ఎంపిక పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ చంద్ర మాట్లాడుతూ తనను ఎంపిక చేసినందుకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం : శ్రీనివాస్ రావు

**నవతెలంగాణ-మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లాలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో 2023-24 సంవత్సరమునకు భర్తీ కాని సీట్లను భర్తీ చేయుటకు అర్హులైన విద్యార్థుల (బాలురు, బాలికలు) నుండి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి. శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్, డోర్నకల్, తొర్రూరు మైనార్టీ రెసిడెన్షియల్ (బాలురు, బాలికలు) పాఠశాలలో 5 నుండి 10వ తరగతులలో ఖాళీగా 127 ఉన్న సీట్లలో ప్రవేశం పొందుటకు దరఖాస్తులు చేసుకోగలరని, దరఖాస్తు ఫారాలు సంబంధిత మైనార్టీ రెసిడెన్షియల్స్ స్కూల్స్ నందు లభిస్తాయని అన్నారు. ఇతర వివరములకు 7331170852, 9550950343, 7995057927 మహబూబాబాద్ డోర్నకల్, తొర్రూరు మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రిన్సిపాల్ నెంబర్లను సంప్రదించవలసినదిగా తెలిపారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశాలకు జూన్ 23న డ్రా...

నవతెలంగాణ -మహాముత్తారం /మహాదేవపూర్

ఏటూరునాగారం ఐటిడిఏ పరిధి ములుగు భూపాలపల్లి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశం కొరకు ఈనెల 23న ఉదయం ఐటీడీఏ మీటింగ్ హాల్‌లో డ్రా తీయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఏటూరునాగారం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోశం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులందరూ ప్రవేశం కోసం నిర్వహించే డ్రా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండల కేంద్రంలో చీకట్ల మధునమ్మ ఇటీవల మరణించింది. ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కల్వచర్ల రాజు, మండల రైతు బంధు అధ్యక్షులు మార్క రాము గౌడ్, మాజీ జెడ్పిటిసి మందాల రాజిరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, మాహముత్తారం ఎంపిటిసి శ్రీపతి సురేష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చీకట్ల లింగయ్య గౌడ్, యమన్ పల్లి సర్పంచ్ రత్నం బక్కయ్య, ప్రధాన కార్యదర్శి జాడి రాజబాబు,బోడ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



నవతెలంగాణ- కోల్‌బెల్ట్

ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో బుధవారం సింగరేణి ఆధ్వర్యంలో గోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం అధ్యక్షత వహించగా, జీఎం బళ్లారి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. సంస్థ సీఎండి ఎన్ శ్రీధర్ సింగరేణి వ్యాప్తంగా యోగా ఆచరించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తెలుగులో భాగంగా అన్ని ఏరియాలలో యోగ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2016లో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి వ్యాప్తంగా 60 వేల మందితో సామూహికంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించడం జరిగిందని గుర్తు చేశారు. 2019లో సింగరేణి వ్యాప్తంగా 1,27,437 మందితో సామూహికంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఏడాది వసుదైక కుటుంబానికి యోగా అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, యోగా ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందడంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, సింగరేణి ఉద్యోగులంతా క్రమం తప్పకుండా యోగ, మెడిటేషన్ చేస్తూ రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం వెంకటయ్య, ఎజీఎం ఎస్. జోతి, పర్సనల్ మేనేజర్ శివకేశవర రావు, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, డివై పిఎం శ్యాంప్రసాద్, ఆయా విభాగాల ఉన్నతాధికారులు, జీఎం ఆఫీస్ సిబ్బంది, రెస్క్యూ ,ఎంవిటిసి, ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.

### కేటికే -6లో యోగా దినోత్సవం

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-6 గనిలో యోగా కార్య క్రమాన్ని నిర్వహించారు. గని వెల్ఫేర్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ అధ్యక్షత వహించగా గని మేనేజర్ రామ్ భరోసా మెహతో ముఖ్య అతిథిగా హాజరై యోగా గురించి కార్మికులకు వివరించారు. ప్రతి రోజు ప్రతిఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగా భాగం చేసుకోవాలని అన్నారు. అనంతరం టీబీజీకేఎస్ పిట్ సెక్రెటరీ బాసనపల్లి కుమార్ మాట్లాడుతూ పూర్వికులు మనకు ఇచ్చిన అద్భుతమైన సంపద యోగా అని , యోగా,మెడిటేషన్ మనిషి నాడీ వ్యవస్థ ,జీర్ణ వ్యవస్థ ,హృదయ స్పందన ను మెరుగు పరచి తద్వారా ఒత్తిడి లేని ప్రశాంత జీవితాన్ని అవలంబించడానికి దహనం చేస్తుందని కావున యోగాను ఆచరించాలని తద్వారా ఆరోగ్య కరమైన సమాజాన్ని నిర్మించాలని కార్మికులనుద్దేశించి కోరారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ నాగరాజు, ఇంజనీర్ శ్రీకాంత్ ,డిప్యూటీ మేనేజర్‌మహేందర్ , వెంటిలేషన్ ఆఫీసర్ శివ కుమార్ ,షిఫ్ట్ అండర్ మేనేజర్లు విక్రమ్ , రవికుమార్, సూపర్ వైజర్లు ,కార్మికులు పాల్గొన్నారు.

### కేటీకే ఓసిత్రీ లో

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజు పల్లి గ్రామంలో ఏర్పాటు అయినా సింగరేణి ఓసి త్రీ లో బుధవారం యోగ దినోత్సవ వేడుకలను ప్రాజెక్టు అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సూపర్వైజర్లు కార్మికులు అందరూ ప్రపంచ యోగాదినోత్సవం పురస్కరించుకొని ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది ఆరోగ్యాన్ని పెంపొందించడానికి చాలా ఉపయోగపడుతుంది అని, అందరూ తప్పకుండా యోగా ని వారి దినచర్య లో భాగం గా చేసుకోవాలన్నారు. యోగాతో శారీరక, మానసిక వ్యాధులను నయం చేసుకోవచ్చని.. ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ,పతంజలి మహర్షి ప్రపంచ మానవాళికి అందించిన అపురూపమైన వైద్యకానుక యోగా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్ , గని మేనేజర్ భానుప్రసద్, సంక్షేమ అధికారి సాయికష్ణ, రక్షణ అధికారి కుమారస్వామి, ఇతర అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు రాంచందర్ . జగతిరావు, శంకర్. విజేందర్. తదితరులు పాల్గొన్నారు.

### ఐఎన్ఓ సూర్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్వాయి లో బుధవారం 9వ అంతర్జాతీయ యోగ దినోత్సవం ఐ ఎన్ ఓ సూర్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్య నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంజా రాజేశ్వరరావు మాట్లాడుతూ యోగాభ్యాసం వలన ఏకాగ్రత,భౌతిక,బౌద్ధిక,శారీరక సంతులనం కలుగుతుందన్నారు. మానసిక వికాసానికి ప్రశాంతతకు దోహద పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు రోజుకు కనీసం అరగంట సమయం కేటాయించి యోగ అభ్యాసం చేసిన ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన మల్లయ్యను అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పుతల ప్రసాద్,మోలుగూరి రమేష్, దామరాజు సమ్మయ్య,బూత్కూరి శ్యామ్ సుందర్ రెడ్డి,ముడుంబై,వెంకటరమణమూర్తి,శ్రీరాముల శ్రీనివాసరావు,సుతారి మురళీధర్,అండె రమాదేవి, పూసం శ్రీదేవి,రాయబారపు దీప్తి కొత్త వెంకటేష్ పాల్గొన్నారు.

### ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో...













నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో భాగంగా బుధవారం ఉపాధి హామీ కూలీలతో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యోగాతో మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల రోగాలు దరిచేరమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేసి ఆరోగ్యాలను రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపీవో రాజు. టెక్నికల్ అసిస్టెంట్లు. శ్రావణ్ కుమార్. నవ్య. రాజశ్రీ. కుమారస్వామి. ఫీల్డ్ అసిస్టెంట్లు నరసయ్య. రామకష్ణ. శారద. తదితరులు పాల్గొన్నారు

### శిశుమందిర్‌లో ...

నవతెలంగాణ-మహదేవపూర్

మండలకేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఇంగ్లోలీష్ మీడియంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 2014 లో ఐక్యరాజ్య సమితిలో జూన్21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించాలని తీర్మానించారు. ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా సమయంలో యోగా అలవాటు కారణంగా ఎంతోమంది ప్రాణాపాయం నుండి బయటపడ్డారన్నారు. సనాతన భారతీయ యోగాను ప్రతీఒక్కరూ అలవాటు చేసుకోవాలని శిశుమందిర్ లో ప్రతీరోజు యోగా, ధ్యానం తప్పనిసరిగా విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ఆకట్టుకున్నాయి.



## యోగ ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పివిపి లలితా శివజ్యోతి

నవతెలంగాణ - ములుగు

యోగ, ఆసనాలు నిత్యజీవితంలో ఒక భాగంగా ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలనీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పివిపి లలితా శివజ్యోతి అన్నారు.ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం జిల్లా కోర్టు ప్రాంగణంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పీవీపీ లలితా శివ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ యోగ చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయనీ శారీరకంగా మానసికంగా దఢంగా మారుతాం, రోగనిరదశక్తి పెరగడానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా కే పోషన్న టీచర్, డి రామ మోహన్ రెడ్డి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి లు యోగ ఆసనాలు, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టి మాధవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె సౌఖ్య, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మేకల మహేందర్, న్యాయవాదులు ఆర్ బిక్షపతి, బి స్వామి దాస్, బి ప్రతాప్, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శారీరక మానసిక ఆరోగ్యానికి యోగ : డాక్టర్ సందీప్

నవతెలంగాణ -మహాముత్తారం

శరీరక మానసిక ఆరోగ్యానికి యోగ ఎంతో గానో ఉపయోగపడుతుందని స్థానిక పీహెచ్సీ డాక్టర్ సందీప్ అన్నారు. బుధవారం మండలం కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ యోగ దినోత్సవం సందర్బముగా ఆసనాలు వేయడం జరిగింది. యోగ పై అవగాహనా కల్పించారు. యోగ వలన మానసిగా ఉల్లాసం కలుగుతుందని, శరీరానికి వ్యాయామం ఎంతో పనిచేస్తుందనివారన్నారు డాక్టర్ అరుణ, కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

### మొట్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ప్రభుత్వం ఆదేశానుసారం పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్ నందన్ కందూరి , వరంగల్ ఆదేశాల మేరకు మండలంలోని మొట్లపల్లి జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్సీసి అధికారి మాట్లాడుతూ యోగా, శారీరక,మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి ఎంతగానో తోడ్పడుతుందని, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, జీవన ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. మనసును, శరీరాన్ని ఆత్మను ఐక్యము చేయడమే యోగ అన్నారు. భారతీయ సాంస్కృతి సాంప్రదాయాల లోని యోగ, వ్యాయామం మిళితమై ఉన్నదనిక్రమం తప్పకుండా యోగబ్యాసం చేస్తే ఆరోగ్యానికి సంబంధించిన అన్ని సమస్యలను అధిగమించవచ్చున్నారు. ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి, సీనియర్ ఉపాధ్యాయులు సదానందం కంప్యూటర్ ఆపరేటర్ వేణు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎన్సిసి క్యాడేట్స్ విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-మల్హర్‌రావ్

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిపి మల్హర్ రావు మాట్లాడారు.యోగాతో శారీరక, మానసిక వ్యాధులను నయం చేసుకోవచ్చని తెలిపారు. యోగా చేయడం ద్వారా సంపూర్ణంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వెల్లడించారు. పతంజలి మహర్షి ప్రపంచ మానవాళికి అందించిన అపురూపమైన వైద్య కానుక యోగని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్సీ జిల్లా ఉపాధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్, మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యర్శులు పాల్గొన్నారు.



## అధైర్య పడవద్దు : బీఆర్ఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతు సమితి మండల అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని చిన్నతుండ్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన పులిగంటి మల్లమ్మ కుటుంబాన్ని మంథని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, స్థానిక సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు పులిగంటి రాములు, నాయకులు పోట్ల రాజయ్య, పులిగంటి రవి, మంతెన సమ్మయ్య పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు బీజేపీ పరామర్శ

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం కోర్లకుంట గ్రామంలో ఇటీవల మరణించిన తైనేని సమ్మయ్య, చేరాల అశోక్ కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి మేడిపల్లి పూర్ణ చందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు సంజీవ్,మహేష్, యువ నాయకులు గుంటి మహేష్, విగ్నేష్,రాకేష్, సంతోష్, సుమన్, దుర్గయ్య, రమేష్, ప్రశాంత్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా వ్యక్తి మృతి

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీలో అనుమానస్పదంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం, ఎల్లాయగూడెం మాదన్నపేట కాలనీకి చెందిన కారు స్వామి (43) అనుమానస్పదంగా మర్మాంగాలు, తలపై బలమైన గాయంతో మృతి చెందాడు. మృతునికి ఎర్రగడ్డ కాలనీలో గత 15 ఏండ్ల నుంచి కరపతి విజయతో అక్రమ సంబంధం ఉంది. వీరిద్దరికీ ఇద్దరు కుమారులు శ్యామ్ కుమార్, అభిరాం ఉన్నారు. స్వామి తన భార్యతో కారు తోలేందుకు నర్సంపేటకు వెళ్తున్నా నని చెప్పి మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరారు. నేరుగా తాడ్వాయికి మంగళవారం సాయంత్రం చేరుకున్నాడు. రాత్రి మద్యం మత్తులో విజయ, స్వామి మధ్య తగాదా జరిగింది. దీంతో కోపంతో విజయ స్వామిని మర్మాంగాలపై కొట్టడంతో స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే బండరాయితో తలపై మోదటంతో మృతిచెందాడు. ఈ విషయం బుధవారం ఉదయం ఆయన ఫోనుతో వారి కుటుంబ సభ్యులకు విజయ సమాచారం అందించారు. మృతునికి భార్య స్వప్నతో మేఘన, ప్రేమ్ కుమార్ అను ఇద్దరు పిల్లలు బంధువులతో తాడ్వాయికి కి చేరు కొని సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుని భార్య స్వప్న పోలిస్ స్టేషన్‌లో కరపతి విజయతో పాటు మరో ఇద్దరూ హత్య చేశారని ఫిర్యాదు చేశారు. దీంతో పస్రా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్ రావులు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్ రావు వివరించారు . అక్రమ సంబంధం తమ కుటుంబ సభ్యులకు ఇంతవరకు తెలియదని మృతిని భార్య స్వప్నతో పాటు బంధువులు రోదిస్తూ కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఆగత్యానికి పాల్పడిన వారిని కటినంగా శిక్షించాలని బంధువులు డిమాండ్ చేశారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిఈఓకు వినతి

నవతెలంగాణ-ములుగు

ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జిపాణీనీకి వినతి పత్రం అం దించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ములుగు నగర కార్యదర్శి మమా న్‌యాదవ్ మాట్లాడుతూ కొట్లాడు పోరాడి తెచ్చుకున్న ఈ తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే పరిస్థితి ఈ తెలం గాణ రాష్ట్రంలో లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేవనీ కొన్నిప్రైవేట్ పాఠశాలల పేరుతో పేద విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా ప్రైవేట్ విద్య సంస్థలు అధిక ఫీజుల తో పాటు పాఠ్య పుస్తకాల పేరు అనేక రకాలుగా వారికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ములుగు జిల్లా లోని అన్ని ప్రైవేటు విద్య సంస్థలను మండల విద్యాశాఖ అధికారులతో అధికారులు తనిఖీ చేసి గుర్తింపు లేని పాఠశాలలపే సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సరైన వసతులు కల్పించాలని లేని ఎడల ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల్ వరుణ్, మహేష్, సోహెల్, శ్రీతన్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ పార్క్‌లో... బీరుసీసాలు ?

### కొరవడిన పోలీసులు, అధికారుల నిఘా
### పార్కుకు వెళ్లడానికి
### జంకుతున్న మహిళలు



నవతెలంగాణ- కోల్ బెల్ట్:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయశంకర్ పార్కులో తాగి పడేసిన బీరు సీసాలతో నిత్యం వాకింగ్ కు, ఆహ్లాదానికి వచ్చేవారు బెంబేలెత్తుతున్నారు. మంగళవారం ఉదయం పార్కులో వాకింగ్ కి వెళ్ళినవారు ఖాళీ బీరు సీసాలను చూసి అవాక్కయ్యారు. బుధవారం కూడా ఆ ఖాళీ బీరు సీసాలు అలాగే దర్శనమివ్వడం అక్కడి సిబ్బంది పనితనానికి నిదర్శనం. రోజు ఉదయం ఆరోగ్యం కోసం మహిళలు, పురుషులు వాకింగ్ కి వచ్చేవారితో రద్దీగా ఉండే ఉండే పార్కులో మందుబాబులు పార్టీలు చేసుకోని ఖాళీ సీసాలు వదిలేయడం చర్చనీయాంశంగా మారింది. సాయంత్రం వేళ అధికంగా మహిళలు, పిల్లలు ఆడుకోవడానికి, కాలక్షేపానికి అధిక సంఖ్యలో రావడంతో విపరీతంగా రద్దీగా ఉంటుంది. రాత్రి పార్కు 8 నుండి 8:30 గంటల వరకు తీసి ఉండే సమయంలో మందుబాబులు యదేచ్ఛగా బీరు సీసాలు తీసుకొని వచ్చి బహిరంగ ప్రదేశంలో, పబ్లిక్ పార్కులో పార్టీ చేసుకోవడం పార్కుకు వచ్చే సందర్శకులను కలవరపెడుతోంది. గతంలో కూడా కొంతమంది ఆకతాయి యువకులు అమ్మాయిలను వేధించిన సంఘటనలు నెలకొన్నాయి. ఇంత జరుగుతున్న అధికారులు, పోలీస్ నిఘా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఆకతాయిలు, పార్కులో మందుబాబుల విచ్చలవిడి వ్యవహారాలతో మహిళలు పార్కు వెళ్లడానికి జంకుతున్నారు. పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, నిరంతర పోలీసు నిఘా ఉండాలని పార్కుకు వచ్చే వ్యక్తులు అభిప్రాయపడుతున్నారు. పార్కుపై సింగరేణి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు దష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రైతుబంధు కోసం ఈనెల 16 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు

### జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్




నవతెలంగాణ- ములుగు

ఈనెల 16 వరకు పట్టేదారు పాస్‌బుక్కులు పొంది, సంబంధిత తహసిల్దార్ డిజిటల్ సైన్ ఉన్న రైతులు రైతుబంధు పొందేందుకు సంబంధిత ఏఈఓ లకు దరఖాస్తులను పెట్టుకోవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి ఏకే గౌస్ హైదర్ బుదవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు 2023 వానాకాలం రైతుబంధు పొందుటకు దరఖాస్తులు పట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కలిపిందని అన్నారు. కావున పట్టేదారు పాసుబుక్కులు ఉండి గతంలో రైతుబంధు పొందని రైతులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రైతులు దరఖాస్తు ఫారం తో పాటు పట్టేదారు పాసుబుక్, తాహసిల్దార్ డీఎస్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ లు జతపరచి ఇవ్వాలని ఆయన తెలిపారు.

# విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చాలి

### మాన్య తండా ప్రజలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని రాంనగర్ పంచాయతీ మాన్య తండాకు సిసి రహదారి మంజూరి అయింది. గతంలో ఎప్పుడూ వేసిన విద్యుత్తు పోల్స్ ఇప్పుడు రహదారి మధ్యలో వస్తున్నాయి. ఆ పోల్స్‌ను మార్చా లని మాన్య తండా ప్రజలు కోరుతున్నారు. బుధవారం గ్రామానికి చెందిన అజ్మీర సమ్మల్ మాట్లాడుతూ విద్యుత్ లైన్ మార్చేందుకు సర్పంచిని అడిగితే నిధులు లేవంటున్నారని అన్నారు. విద్యుత్ అధికారులను అడిగితే స్పందించడం లేదన్నారు. విద్యుత్ మీటర్లకు డబ్బులు కడితే మార్చడం సాధ్యమవుతుందంట దాటవేస్తున్నారని అన్నారు. గ్రామానికి సిసి రహదారి మంజూరు అయితే రహదారి మధ్యలో విద్యుత్ పోల్స్ ఉంటే ఎట్లా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో ఉన్నత అధికారులు కానీ ఉన్నత ప్రజా ప్రతినిధులు గాని స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతుఆన్నరు. గ్రామంలో సుమారు 30కి పైగా కుటుంబాలు తండాలో నివసిస్తు న్నాయని, సంబంధిత అధికారులు పట్టించుకుని సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు



మండలం నందనం గ్రామానికి చెందిన బుర్ర చంద్రమౌళి గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీదనుండి పడి మతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రాంనగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉల్లంగుల సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## విఘ్నేశ్వర పరపతి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని విఘ్నేశ్వర పరపతి సంఘం నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులుగా వంగ సాయిలు, అధ్యక్షులుగా దర్నోజు దేవేందర్ చారి, ఉపాధ్యక్షులుగా సూరినేని లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శిగా సూర్నేని సుధీర్ రావు, సహాయ కార్యదర్శిగా బోనాల సారంగపాణి, కోశాధికారిగా ధారావత్ వెంకన్న, ఆడిట్ కమిటీ సభ్యులుగా బతిని దేవేందర్, కోల చంద్రయ్య, కుడికాల మోహన్, గౌరవ ముఖ్య సలహాదారులుగా పల్లెపాటి ప్రభాకర్ రావు, గొర్ల సాంబయ్య క్యాషియర్ గా కోల రాజు, నీలం అశోక్, దెబ్బేట అనిల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కేసీఆర్ పాలనలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం







నవతెలంగాణ-పర్వతగిరి

సమైక్య పాలనలో ఆదరణ లేక ప్రాభవాన్ని కోల్పోయిన దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు నేడు కేసీఆర్ పాలనలో ఆలయాలకు పునర్వైభవం తో పాటు మహర్దశ ను సంతరించుకుంటున్నాయని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ హజ్రత్ సయ్యద్ యాకూబ్ షా వలి దర్గా లో బుధవారం ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని అన్నా రు. ఒకనాడు ఆధ్యాత్మికతకు ఆలవాలంగా వెలుగు వెలిగిన దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో సమైక్య పాలనలో చీకట్లు అలుముకున్నాయని, పట్టించుకునే పాలకులు లేక ప్రాశస్త్యాన్ని కోల్పోయే స్థితికి చేరుకున్నాయని తెలిపారు. కానీ, స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయాలకు పునర్జీవం పోశారని, చిన్న గుడి నుంచి పెద్ద ఆలయాల వరకు ధూపదీప నైవేద్యం పథకాన్ని వర్తింపజేస్తూ వెలుగులు నింపుతున్నారని వెల్లడించారు. అటు మైనార్టీ ప్రార్థనా మందిరాలకు సైతం పూర్వ వైభవం తెచ్చారని, సర్వమతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ సర్వమత సామరస్యాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కృషితో రాష్ట్రంలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని తెలిపారు. దూప దీప నైవేద్య పథకం ద్వారా ఆలయ అర్చకులకు 6వేల నుండి 10వేల రూపాయాలు గౌరవ వేతనాన్ని పెంచుతూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో 36 ఆలయాల్లో దూప దీప నైవేద్య పథకంఅమలు అవుతోందని వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సింగు లాల్,పర్వత గిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, మసీద్ కమిటీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సర్వమత సమ్మేళనంతో ఆధ్యాత్మిక తెలంగాణ : ఎమ్మెల్యే

**మట్టెవాడ :** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గీసుగొండ మడలం కొమ్మల లక్ష్మి నరసింహ స్వామీనీ దర్శించుకున్నారు. అనంతరం 26వ డివిజన్ సత్య హాస్పిటల్ సమీపంలోని గురుద్వార చర్చి మసీదులలో సందర్శించి సర్వమత ప్రార్థనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించినరూ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ సర్వమత సమ్మేళనంతో కొనసాగాలని,ప్రతి మతాన్ని కేసీఆర్ సర్కారు గొప్పగా గౌరవించుకుంటోందని ఎమ్మెల్యే అన్నారు. గురుద్వార కోసం ఏదైతే మాట ఇచ్చానో దానికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలిన సురేష్,డివిజన్ అధ్యక్షులు విజయ్ భరత్,జిల్లా మైనారిటీ అధికారి విక్రమ్,వల్లంగర్ సింగ్,మంజీత్ సింగ్,దాల్బీత్ సింగ్,హరిపాల్ సింగ్,అంజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**కాశిబుగ్గ :** తెలంగాణలోని అన్ని మతాలకు కెసిఆర్ ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం లేబర్ కాలనీలోని సిబిసి చర్చిలో ఎమ్మెల్యే నరేందర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వన అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు. ప్రజలందరూ ఎవరికి నచ్చిన దేవుళ్లను వారు మొక్కిన అంతిమంగా అందరూ బాగుండాలన్నారు. ప్రజలకు సేవ చేసి వారి ఎదుగుదలకు తోడ్పాటును అందించడమే తన మొదటి లక్ష్యం అని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ మందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షుడు గడ్డమీది రాజేష్ పాస్టర్ బాబ్జి సీబీసీ చర్చ్ అధ్యక్షుడు రాజ్ కుమార్, కార్యదర్శి మనోజ్, ప్రతినిధులు సాల్మన్, జడ్సన్ అబ్రహం, జిల్లా మైనారిటీ అధికారి విక్రమ్ పాల్గొన్నారు.

### ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం

**ఐనవోలు :** శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు నాటిన అనంతరం మండల, గ్రామ పార్టీ నాయకులతో బైక్ ర్యాలీలోపాల్గొన్నారు.

**పరకాల :** పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయంలో బుధవారం దశాబ్ది ఉత్సవంలో భాగంగా ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ గందే వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ షో ద అనిత రామకృష్ణ పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు .అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అర్చకులను, ప్రజాప్రతినిధులను సన్మానించి రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయాల అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నడం మనకు ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం పట్టణంలోని సి ఎస్ ఐ చర్చ్, మసీదులలో సంబంధిత మత పెద్దలచే ప్రార్థనలను దశాబ్ద ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సారంగపాణి, మున్సిపల్ కమిషనర్ శేషు, సిఐ పుల్యాల కిషన్ ,ఎస్సై ప్రశాంత్ బాబు, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### గట్లకానిపర్తిలో ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు

**శాయంపేట :** మండలంలోని గట్లకానీపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలను స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాలయ పూజారి గూడ వాసుదేవమూర్తి, శ్రీ ఆంజనేయస్వామి పూజారి గూడ రాఘవేంద్ర శర్మ, భోగేశ్వర ఆలయ పూజారి మధుసూదన్ లు స్వామివారికి అర్చనలు, అభిషేకాలు, గోపూజ కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో తులతూగాలని ప్రత్యేక పూజలను నిర్వహించారు.

అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బత్తిని రజని సత్యం, పంచాయతీ కార్యదర్శి నాగశ్రీ, ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ కుమార్, సంతోష్ బాబు, రాజా వీరాచారి, రమేష్, పూర్ణచారి, కర్ణాకర్, సంపత్, భజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## అక్కంపేటకు ఇచ్చిన హామీ ఏమైంది

### టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గన్నోజు శ్రీనివాసా చారి



నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గంలో బహుజనుల ఓట్లతో గెలిసి అందలం ఎక్కగానే బడుగు బలహీన వర్గాలను అనుచివేస్తున్నది నువ్వు కదా అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని పరకాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గన్నోజు శ్రీనివాసా చారి ప్రశ్నించారు.బుధవారం ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామంలో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి పాదాలను నమస్కరించారు.గడప గడపకు గన్నోజు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం శ్రీనివాస చారి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గాన్ని దోచుకుంటున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి పతనం మొదలైందని అన్నారు.తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు పదవులు ఇవ్వకుండా అణిచివేసింది నిజం కదా అని శ్రీనివాస చారి ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రైతు వేదికలను తన బినామీ ఐన చల్లా తిరుపతి రెడ్డి పేరుతో నాసిరకం పనులు చేసి భారీగా బిల్లులు తీసుకుంది ఎవరని అన్నారు. మిషన్ భగీరథ పైపు లైన్లు కాంట్రాక్టు తీసుకొని సబ్ కాంట్రాక్టు బహుజనులకు ఇచ్చి వారు పనులు చేస్తే బిల్లులు తీసుకొని వారికీ ఇవ్వకుండా చల్లా ధర్మారెడ్డి ఇబ్బందులు పెడుతున్నాడని మండిపడ్డారు. పరకాల నియోజకవర్గంలో ప్రజలు నీవు చేస్తున్న అక్రమాలను చూస్తున్నారని అన్నారు. మండలంలోని కొత్తగట్టు జాతీయ ఉపాధి హామీ పథకంలో సిమెంట్ రోడ్లు మంజూరు అయితే నాసిరకం పనులు చేస్తూ ప్రజాధనాన్ని దోచుకున్న దొంగ ఎవరని ప్రశ్నించినారు.తెలంగాణ సిద్ధాంత కర్త కొత్తపెల్లి జయశంకర్ జన్మస్థానమునకు సీఎం కెసిఆర్ ను తీసుకొచ్చి రాష్ట్రానికే ఆదర్శ మండలం గా ఆత్మకూరును అభివద్ధి చేస్తానని ఓట్లు వేయించుకొని ఇచ్చిన హామీలు మరిచిన కనీసం అక్కంపేట గ్రామాన్ని రెవిన్యూ గ్రామం చెయ్యని ఎమ్మెల్యే ధర్మారెడ్డిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలో అభివద్ధి చెందింది ఎమ్మెల్యేతో పటు తన బంధువులేనని ఉద్యమ కారులకు, బహుజనులకు ఏమి న్యాయం జరిగిందో ప్రజలు ఆలోచించాలని అన్నారు.నాకు అవకాశం ఇస్తే అక్కంపేట గ్రామాన్ని దత్తత తీసుకొని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని శ్రీనివాస చారి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు రేగుల సదన్న,గొనె మధుకర్, పిల్లి రమణ,కంచరకుంట్ల విజయపాల్ రెడ్డి,జంగం భిక్షపతి, ఎక్లితి రమేష్,రేగురి పోచయ్య, సిద్దోజు రాజమౌళి,కోరుకొండ పోషాలు పరకాల, నడికుడ మండల అధ్యక్షులు లక్కం ప్రకాష్, దెయ్యాల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శులు గంగ బోయిన రవీందర్, బందెల శివ, ఉపాధ్యక్షులు పూడిశెట్టి బ్రహ్మాచారి, రాష్ట్ర రైతు సంఘం నాయకులు వేగూరి వెంకట్ రెడ్డి, పరకాల పట్టణ సీనియర్ నాయకులు చిదురాల రామన్న, వీరాంజనేయులు, వరంగల్ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ మరియు పరకాల నియోజకవర్గ నాయకులు గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాలంటర్‌ల నియమక ప్రకటనపై హర్షం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యార్థి దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల పర్యటనలో భాగంగా విద్యా వాలంటీర్లను తీసుకోనున్నట్లు మంత్రి కేటీఆర్ ప్రకటనపై విద్యా వాలంటరీ నక్క ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం హనుమకొండ విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యా వాలంటీర్ల తరపున కృతజ్ఞతలు మంత్రి కేటీఆర్ కు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజిత, ఆశాజ్యోతి, దీపిక, సంధ్య, మాలతి, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న గోస పుచ్చుకుంటున్న ప్రభుత్వాలు

### హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల గోస పుచ్చుకుంటు న్నా యని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. పల్లెపల్లెకు ప్రవీణ్ అన్న...గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఎల్కతుర్తీ మండలం లోని, ఆరె పల్లే, గుంటూరుపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఆరెపల్లిలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. అనంతరం గుంటూరుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రవీణ్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువులు, నిత్యావసర, పెట్రోల్, డీజిల్ ధరలతో రైతులు, సామాన్యులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రుణ మాఫీ ఇవ్వక పోగా, ఎన్నో అవక తవక లతో కూడిన ధరణి పోర్టల్‌ను ప్రవేశ పెట్టి రైతులను ఇబ్బందుల్లో పడ వేసిందని అన్నారు .మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కేసీఆర్, తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్, ఇంటికో ఉద్యోగం, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు, రైతురుణ మాఫీ, నిరుద్యోగ భతి ఇస్తామని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ మాటలు కేవలం హామీల కు మాత్రమే పరిమితం అయ్యాయని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో తేమ పేరుతో తరుగు తీసి రైతుల పొట్ట కొడుతుందని, ధాన్యం విక్రయించి నెల రోజులు గడిచిన బిల్లులు పడక రైతన్న కష్టాలు పడుతున్నాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న తరహా లో మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. ఏక కాలంలో రూ. 2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తాం అని, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల సాయం చేస్తామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, ఇంట్లో ఇద్దరు వద్ధులు ఉంటే కనీస పింఛన్ రూ. 5000 ఇస్తామని, అధికారం లోకి వచ్చిన మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని, భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేల సాయం, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ. 12 వేల సాయం అందిస్తామని ప్రవీణ్ రెడ్డి అన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని అధికారం లోకి తీసుకువచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చిన సోనియా గాంధీ ఋణం తీర్చు కోవాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ లో చేరిన పలువురు యువకులు, మహిళలకు ప్రవీణ్ రెడ్డి పార్టీ కండువా ను కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి, బావు పేట్ ఎంపిటిసి ఇంద్ర సేనా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, సర్పంచ్ దాట్ల రాములు, మాటూరి సుదర్శన్, గణేష్ నాగేంద్ర, హింగే శ్రీకాంత్, ముప్పు శ్రీనివాస్, బత్తిని రవీందర్ గౌడ్, గొల్ల పల్లే సంపత్, బొక్క భాస్కర్, గూటం జోగి రెడ్డి, మంద సుమన్, దాట్ల ప్రవీణ్, పోలాటి వేను రావు, శనిగరపూ వెంకటేష్ , పాక రమేష్, పోలాటి సంపత్ రావు, కొమురయ్య, దాసరి తిరుపతి, గూడెం లింగయ్య, ముట్టినేని రాజేష్, నలజాల శ్రీనివాస్, పెనుమొచు చంద్రయ్య, కొలుగురి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతుల పోరాటంతో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు పనులకు బ్రేక్

### టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-శాయంపేట



రైతుల పంట పొలాలు, చెరువులపై నిర్మించడానికి మాస్టర్ ప్లాన్ తయారుచేసిన గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డును వ్యతిరేకిస్తూ రైతులందరూ కలిసి సమిష్టిగా కొట్లాడడంతో, పనులను నిలుపుదల చేయాలని కోర్టు స్టే ఇవ్వడంతో రోడ్డు పనులకు బ్రేక్ పడిందని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం చేపడుతున్న తెలంగాణ బచావో యాత్ర బుధవారం మండలంలోని గట్లకానీపర్తి గ్రామానికి చేరుకోగా, స్థానికులు యాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే పై ప్రజాభిప్రాయ బహిరంగ విచారణ కార్యక్రమానికి మొట్టమొదటిసారిగా వచ్చినట్లు తెలిపారు. బాధిత రైతులు తమ కష్టసుఖాలు తెలియజేయడానికి బహిరంగ విచారణకు వస్తే, పోలీసులు రైతులను అక్రమ అరెస్టులు చేసి తీసుకెళ్లడంతో చుట్టుపక్కల రైతులందరూ ఐక్యంగా కలిసి కొట్లాడడంతో రైతులను విడిపించడం తనకు ఆనందం కలిగించిందన్నారు. చుట్టుపక్కల గ్రామాలలో చిన్న, సన్నకారు రైతులు మక్కలు, వరి, మిర్చి పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారని, అలాంటి రైతుల భూముల, చెరువుల పై నుండి హైవే రోడ్డు నిర్మాణం చేపట్టడానికి ప్రణాళికల రూపొందించడంతో, రైతులు అడ్డుకోవడంతో విషయం తెలుసుకున్న మన నాయకులు ఢిల్లీలో కొట్లాడడంతో, కలెక్టర్ ను రిపోర్టు సమర్పించాలని ఆదేశించగా, రైతుల పరిస్థితి తెలియజేయడంతో, రోడ్డు పనులు నిలిపివేయాలని కోర్టు స్టే ఇచ్చినట్లు తెలిపారు. అధికార పార్టీ నాయకులకు మాత్రం సోయి లేక పట్టించుకోలేదని మండిపడ్డారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులలో భూములు కోల్పోయిన రైతులకు బహిరంగ మార్కెట్లో ఎకరానికి 50 లక్షలు ఉండగా, ప్రభుత్వం మాత్రం ఎకరాకు ఐదారు లక్షల మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటుందని, భూములను లాక్కునే ప్రయత్నాన్ని రైతులందరూ కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రోడ్డు నిర్మాణంతో అన్ని విషయాలలో నష్టం జరుగుతుందన్నారు. అకాల వర్షాలతో రైతులకు పంట నష్టం వాటిల్లిందని, డీజిల్ ధరలు పెరగడంతో ట్రాక్టర్ల కిరాయి పెరిగిందని, పంట పెట్టుబడి కూడా పెరిగిందని అన్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు పంట పెట్టుబడికి ప్రైవేట్ అప్పులను తెచ్చుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చదువులు, వైద్యం ప్రైవేటు పైనే ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరగడంలేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేలను గెలిపిస్తే పేదల భూములను గుంజుకుంటున్నారని, ఇసుక దందాలు చేసి నాయకులే ఎదుగుతున్నారని ఆరోపించారు.

ప్రజలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతల తయారయ్యారని అన్నారు ఎన్నికలలో నాయకులు ఇచ్చే డబ్బులను తీసుకోవద్దని, కష్టానికి ఫలితం దక్కే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. రాజకీయాలు మారకపోతే సమస్యలు పరిష్కారం కావని, అందుకోసమే తెలంగాణ బచావో యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకట నారాయణ, ధర్మార్జున్, అంబటి శ్రీనివాస్, బైరి రమేష్, డోలి సత్యనారాయణ, పిల్లి సుధాకర్, షేక్ జావిద్, బొనగాని రవిందర్, గోపగాని శంకర్ రావు, మారం లక్ష్మా రెడ్డి, పన్నాల గోపాల్ రెడ్డి, మారబోయిన శ్రీధర్, పల్లె వినయ్, ఎలిశాల రాజేష్, చిల్లా రాజేంద్ర ప్రసాద్, తిరుపతి, ఆశప్ప, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ద్వారం ఆక్రమించారని పోలీసులకు ఫిర్యాదు

### తెరమీదికొచ్చిన మరో కౌన్సిలర్ కుటుంబ నిర్వాకం..!



నవతెలంగాణ-నర్సంపేట

పీఏసీఎస్ సొసైటీ ద్వారాన్ని ఓ కౌన్సిలర్ మామా ఆక్రమించాడని చైర్మన్, సీఈవో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం..అంగడీ రోడ్డులోని సొసైటీ కార్యాలయానికి దక్షిణ భాగంలోని ద్వారాన్ని కౌన్సిలర్ మామా గంప రాజేశ్వర్ ఆక్రమించి కారు పార్కింగ్‌కు ఉపయోగించుకుంటున్నాడని పేర్కొన్నారు. ఈ ఆక్రమణ పై ప్రశ్నించి తొలగించాలని కోరగా రాజేశ్వర్ అతిని కుటుంబ సభ్యులు చైర్మన్ మురాల మోహన్ రెడ్డిని, సిబ్బందిని దుర్భాషలాడి బెదించారని తెలిపారు.ఇట్టి ఆక్రమణపై విచారణ చేయాలని కోరారు.ఈ సందర్భంగా చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, సీఈవో జక్కుల మధు మాట్లాడుతూ 2010లో మోతె జయపాల్ రెడ్డి చైర్మన్ పాలకవర్గం పదవీకాలంలో కార్యాలయానికి దక్షణభాగంలో దారి కోసం పక్కనే ఉన్న గంప రాజేశ్వర్‌తో భూ బదులు ఒప్పందం చేసుకొన్నారని ఈ మేరకు సంఘం 2010 ఏప్రిల్ 30న తీర్మాణం చేశారని తెలిపారు. సొసైటీకి చెందిన 45 చదరపు గజాల స్థలం రాజేశ్వర్‌కు అప్పగించారని రోడ్డు పక్కన ఉన్న ఇట్టి స్థలంలో రాజేశ్వర్ రెండు గదుల షట్టర్, పైఅంతస్తుతో ఇంటిని కూడా నిర్మించాడని గుర్తు చేశారు. అతిని వద్ద నుంచి బదులుగా తీసుకొన్న 35 చదరపు గజాల స్థలంలో సొసైటీ ద్వారం ఏర్పాటు చేసి గేట్ కౌంపోండ్ నిర్మాణం నిర్మించి ఉపయోగించుకుంటున్నామన్నారు. ఈ ఒప్పందాన్ని విస్మరించి రాజేశ్వర్ ఏకంగా గేట్ ఎదుట స్థలమే తనదంటూ బుకాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉత్తర భాగంలోని అంగడి రోడ్డు నుంచి దక్షణభాగంలోని వాసవీ కళ్యాణ మండపం వీధి రోడ్డు వరకు సొసైటీకి 1.6 ఎకరాల స్థలం ఉందని తెలిపారు. కొన్నేండ్లుగా సొసైటీ స్థలం చుట్టూ క్రమేపీ ఆక్రమణకు గురైతూ వచ్చిందన్నారు. కొందరు ఎలాంటి లింకు డాక్యుమెంట్‌లు లేకుండనే ఇంటి నెంబర్‌ల పేరిట రిజిస్ట్రేషన్ పత్రాలను సృష్టించుకొని సొంత ఆస్తులుగా మార్చుకున్నారన్నారు. పట్టణ నడి బొడ్డున ఉన్న ఇట్టి విలువైన భూమిని ఆక్రమించడంపై జిల్లా కలెక్టర్, డీసీవోకు ఫిర్యాదు చేసి పరిరక్షించే చర్యలు చేపడుతామని చైర్మన్ మోహన్ రెడ్డి తెలిపారు.

## దొంగ నోటుతో వృద్ధునికి కుచ్చుటోపి

నవతెలంగాణ-ఖానాపురం

దొంగ నోటు ఇచ్చి వద్ధునికి కుచ్చుటోపి పెట్టిన ఘటన మండల కేంద్రంలో నెలకొంది. బాధితుడు బండమీదతండాకు చెందిన బానోతు భద్రుతెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం మండలంలోని వైన్ షాప్ కెళ్ళి మద్యం కొనుగోలు చేసి రూ.500లు నోటు ఇవ్వగా వైన్స్ షాపు యాజమాన్యం చిల్లర చెల్లిస్తూ నాలుగువంద రూపాయల నోట్లలో ఒకటి పిల్లలుఆడుకునే వందరూపాయల నోటు కలిపి ఇచ్చినట్లు బాధితుడు తెలిపారు. తాను గమనించుకుండా వైన్ షాపు యజమాని ఇచ్చిన డబ్బులను జేబులో వేసుకొని తీసుకున్న మద్యం సేవించి తిరిగి ఇంటికి వెళ్లి బుధవారం ఉదయం పరిశీలించగా నాలుగు వంద రూపాయల నోట్లలో ఒక నోటు డమ్మీ నోటుగా గమనించినట్లు తెలిపారు. తిరిగి వెళ్లి అడుగితే ఏమంటారోనని భయపడి తన బాధను నవతెలంగాణతో పంచుకున్నారు.

## ఎమ్మెల్యే రాజయ్యతో సహా ముగ్గురిపై పోలీసు స్టేషన్‌లో సర్పంచ్ కవిత ఫిర్యాదు

నవతెలంగాణ-ధర్మసాగర్




స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య పై ఫిర్యాదు చేసిన జానకిపురం గ్రామ సర్పంచ్ కురుసపల్లి నవ్య ఎమ్మెల్యేకు సహకరించిన సొంత భర్త పై, స్థానిక ఎంపీపీ నిమ్మ కవిత రెడ్డి, ఎమ్మెల్యే పిఎ శ్రీనివాస్ పైన బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న విషయం విధితమే. ఇందుకు సంబంధించి మార్చిలో గ్రామ అభివృద్ధి కోసం రూ.25 లక్షలు కేటాయిస్తానని, తనపై ఎలాంటి ఆరోపణలు చేయకుండా రాజీ కుదుర్చుకున్న విషయం వాస్తవమే అయినప్పటికీ ఇప్పటివరకు గ్రామ అభివృద్ధి కోసం ఎలాంటి నిధుల కేటాయింపులు చేయలేదన్నారు. అంతేకాకుండా తన భర్తను పావుగా చేసి మరో రూ.20 లక్షలు అప్పుగా చెల్లిస్తామని అందుకు వేధింపులకు సంబంధించిన రికార్డ్ ఆధారాలను సంబంధించిన ఆడియోలను ఇవ్వాలని తీవ్ర ఒత్తిళ్లకు గురి చేయడమే కాకుండా రూ.7 లక్షలు ఎరగా వేశారని పేర్కొన్నారు. దీంతో తన భర్త రూ.100 అగ్రిమెంట్ పత్రాలపై సంతకాలు చేయాలని తనను మనోవేదనకు గురిచేయడం జరిగిందన్నారు.

దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, వారి పర్సనల్ సెక్రెటరీ శ్రీనివాస్, ఎంపీపీ నిమ్మ కవితారెడ్డి, తన భర్త కురుసపల్లి ప్రవీణ్‌లపై ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. వేధింపులకు సంబంధించి ఆడియో రికార్డులు ఇవ్వాలంటూ అనుచరులతో ఎమ్మెల్యే తనపై తీవ్ర ఒత్తిడి చేయిస్తున్నారని నవ్య తాజాగా ఆరోపించారు. ఫోన్‌లో రికార్డు చేసిన వేధింపుల తాలూకు సంభాషణలు తాను బయటపెడతానేమోననే భయంతోనే ఎమ్మెల్యే, ఆయన అనుచరులు తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చిలో ఇద్దరి మధ్య రాజీ కుదిరిన సందర్భంగా గ్రామాభివద్ధి కోసం ఇస్తానన్న రూ.25 లక్షలు కూడా ఇవ్వలేదన్నారు. పైగా ఆ మొత్తాన్ని తాను అప్పుగా తీసుకున్నట్లుగా, రాజకీయ లబ్ధికే రాజయ్యపై ఆరోపణలు చేశానంటూ పత్రంపై సంతకం పెట్టాలని తనపై తీవ్ర బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. ఎమ్మెల్యే వర్గం ఒత్తిడికి తన భర్త తలొగ్గారని, సంతకం పెట్టాలంటూ తనపై ఆయనా ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త ప్రవీణ్‌ను డబ్బులతో మాయ చేశారని, అప్పట్లో తనను ట్రాప్ చేయాలని చూసిన ఓ మహిళ తన భర్తను వలలో వేసుకొని ఒత్తిడి తీసుకొస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే రాజయ్యకు సంబంధించిన ఆడియో రికార్డులు ఇవ్వాలని బెదిరిస్తున్నారని, డబ్బు అప్పుగా తీసుకున్నట్లుగా పత్రంపై సంతకం చేయాలని ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే ఆడియో రికార్డులను మీడియాకు విడుదల చేస్తానని చెప్పారు. దీనిపై ఇప్పటికే తాను పోలీసులకు ఫిర్యాదు చేశానని, అయితే వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**నవలంగాణ-తాడ్వాయి**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య బుధవారం ఆకస్మితంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలోని సమావేశ గది, స్టోర్ రూమ్, వివిధ గదులను పరిశీలించారు. కార్యాలయాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా నీట్ మెయింటెన్ చేయాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్‌ఓలతో మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా ఎన్నికల దృష్ట్యా బిఎల్వోలు ప్రతి ఇంటిని తనిఖీచేసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు నమోదు చేయాలని సూచించారు. మృతిచెందిన వారి పేర్లు తొలగించాలని, ఇంటి నెంబరు ఏదైనా తప్పులుంటే సరిచేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట డిపిఆర్ఓ రఫిక్ తదితరులు ఉన్నారు.

## జన సంపర్క్ అభియాన్ గుర్తుగా మేడారంలో బైక్ ర్యాలీ

**నవతెలంగాణ- తాడ్వాయి**

మండలంలోని మేడారం వనదేవతల సన్నిధిలో మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం బీజేవైఎం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిజెపి, బిజెవైఎం శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మొదట వనదేవతలను దర్శించుకుని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బిజెవైఎం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో భారత క్రీడా విధానంలో చాలా మార్పులు చేసిందని, క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రదర్శన చేసేలా క్రీడా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం సాధారణ ప్రజ లకు ఎన్ని ప్రయోజనాలు పొందారనే అనేపై చర్చించారు. ప్రధాని మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల ప్రస్థానానికి సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను దేశవ్యాప్తంగా ప్రజలకు తెలియజేస్తారన్నారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్క్రీనింగ్ మొదలుపెట్టాలి : జిల్లా కలెక్టర్

**నవతెలంగాణ-ములుగు**



సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై వచ్చే సోమవారం నుంచి స్క్రీనింగ్ మొదలు పెట్టాలనీ జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులను ఆదేశించారు. ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య అధ్యక్షతన బుధ వారం సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పై అవగాహన సదస్సును వైద్యాధికారులకు, వైద్య ఆరోగ్య సిబ్బందికి, జిల్లాలోని లయన్ డిపార్టు మెంట్ల సమన్వయంతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ కృష్ణ ఆదిత్య హాజరై మాట్లాడుతూ జిల్లాలోని ట్రైబల్ విద్యార్థుల డేటాను 0-18 ఏండ్లలోపు వారి జాబితాను జిల్లా విద్యాశాఖ అధికారి సహాయంతో సేకరించి స్క్రీనింగ్ మొదలు పెట్టాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు సూచి ంచారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య మాట్లాడుతూ.. మొదటగా జిల్లాలోని ట్రైబల్ విద్యార్థులను మొదటగా స్క్రీన్ చేయాల్సి ఉందన్నారు. వారంలో నాలుగు రోజులు పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియా పరీక్ష చేసేందుకు 9500 కిట్స్ జిల్లాకు వచ్చాయని తెలిపారు. ఇందుకు ఎల్టీలు, డిఓలు ఈరోజు శిక్షణ తీసుకొని పరీక్షలు ప్రారంభించాలన్నారు. సికిల్ సెల్ రక్తహీనత పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ములుగు జిల్లాలో 11,315మంది ఎస్టీ పిల్లలు ఉన్నారని ప్రణాళిక బద్ధంగా వారికి పరీక్షలు చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ హాల్‌లో ఆరోగ్య సిబ్బందికి, సమన్వయ డిపార్టుమెంట్ అధికారులకు విద్యార్థులకు వీడియో ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా విద్యాశాఖ అధికారి పాణి నీ, ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రేమలత, మొదలగు జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్య అధికారి విపిన్, డాక్టర్ క్రాంతి, ప్రోగ్రాం ఆఫీసర్ (మాత ఆరోగ్య పోషణ) డాక్టర్ పవన్ లు, వివిధ పిహెచ్‌సీ నుంచి వచ్చిన వైద్యాధికారులు సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆఫీస్ సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు, హెల్త్ ఎడ్యుకేషన్ సంపత్, భాస్కర్, స్వరూప, మొదలగు వారు పాల్గొన్నారు.

## దశాబ్ది కాలంగా పోడు భూములకు పట్టాలివ్వలేదు

**కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క**

**నవతెలంగాణ-ములుగు**

పోడు భూములకు పట్టాలు ఇవ్వక దశాబ్ది కాలమవుతుందని, అటవీ హక్కుల చట్టం అమలు చేసి పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దని, హరిత హరం పేరుతో పేదల భూములను గుంజు కుంటున్న చరిత్ర మీది అని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు.వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ నాయకుపోడు కాలనీ ప్రజలతో బుధవారం సమావేశమైన ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనం వధా చేస్తున్నారని, ఉండడానికి ఇల్లు లేక తర్పాలు వేసుకొని ముఖ్య మంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇస్తాడు అని వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్న ప్రజలకు దశాబ్ది కాలములో నిరాశే మిగిలిందని అసెంబ్లీ సాక్షిగా కెసిఆర్ పోడు భూములకు పట్టాలు ఇస్తా అవసరం అయితే కుర్చీ వేసుకొని మీ సమస్య పరిష్కారం చేస్తా అని చెప్పడం కూడా దశాబ్ది కాలం అవుతుందన్నారు. కానీ పోడు భూముల సమస్య పరిష్కారం కాలేదు దళితులకు మూడెకరాల భూమి ఇస్తా, కేజీ టూ పిజి ఉచిత నిర్బంధ విద్య అమలు చేస్తా, ఏక కాలంలో రైతు రుణమాఫీ చేస్తా అని ముఖ్య మంత్రి చెప్పడం దశాబ్ది కాలం అవుతుందనీ కానీ ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు.మరి ఏమి సాధించారని కెసిఆర్ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నారో మాకు అర్థం కావడం లేదు. అభివద్ధి అంటే అద్దాల మేడలు రంగుల గోడలు కాదు ప్రతి పేద వాడి నైతిక అభివద్ధే రాష్ట్ర ప్రభుత్వ అభివద్ధి గా పిలువ బడుతుందని కెసిఆర్ పాలన లో ఏ ఒక్క పేదోడు సంతోషంగా లేరు. అమ్ముదాం అంటే అడవి కొందాం అంటే కొరివి అన్నట్లు ఉందన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చెయ్యరు కొనుగోలు చేసిన తరుగు తేమ పేరుతో క్వింటాల్‌కు 5 నుండి 10 కేజీలు కట్ చేస్తారు. ఇలా రైతులను ఇటు మిల్లర్లు, దళారులు పీల్చి పిప్పి చేస్తున్న పరిస్థితి ఈ రాష్ట్రం లో ఉంది. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు రైతుల బాధలు పట్టవా అని నేను అడుగుతున్న కెసిఆర్ పాలన పోవాలి కాంగ్రెస్ పాలన రావాలన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారం లోకి రావడం కోసం ఒక్క అవకాశం ఇవ్వండి ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తాం, 5 లక్షలతో ఇండ్లు కట్టిస్తామని 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తాం, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేస్తాం, కౌలు రైతులకు కూడా రైతు బంధు ఇచ్చి మా ప్రభుత్వం ఆదుకుంటుంది అని సీతక్క అన్నారు. నాయకుపోడు ల సమస్య లు త్వరలోనే పరిష్కారం చేస్తానని గ్రామస్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మిల్కూరి ఐలయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిలి రవి, ఎంపీటీసీ జంగిలి శ్రీలత, గ్రామ కమిటీ అధ్యక్షులు చేన్నోజు శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చక్రపు రాజు, గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు కొంపెల్లి రాజీ రెడ్డి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు రాజీ రెడి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుస సాంబయ్య మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు జకీర్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి నల్ల కోటి, మాజీ సర్పంచ్ రహిముద్దిన్ తో పాటు జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్ కుటుంబానికి అండగా నిలుస్తాం

**ఆయన మృతి జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు.. జగదీష్ జ్ఞాపకార్థం మల్లంపల్లి మండలం ఏర్పాటుకు కృషి**
**జగదీష్ సంస్మరణ సభలో.. మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావుల వెల్లడి**





**నవతెలంగాణ-ములుగు**

జగదీష్ కుటుంబానికి అండగానిలుస్తామని, ఆయన మతి జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, జగదీష్ జ్ఞాపకార్థం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు కషి చేస్తామని గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు క్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులు అన్నారు. కీర్తిశేషులు ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ బుధవారం మల్లం పల్లిలో ఏర్పాటు చేసిన సంతాప సభలో వారి చిత్రపటానికి రాష్ట్ర గిరిజన,స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, నీటిపారుదల శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ములుగు జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ స్మృతులను స్మరించుకుంటూ మంత్రి సత్యవతి రాథోడ్ భాగోద్వానికి లోనయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ములుగు జిల్లా జెడ్పీ చైర్మన్ కుసుమ జగదేశ్ మరణం దురదష్టకరమని వారి మరణాన్ని ప్రజలు జీర్ణించు కోలేకపోతున్నారన్నారు.పార్టీ శ్రేయస్సు. నాయకుడి శ్రేయస్సు గురించి ఒక లక్ష్యంతో కుసుమ జగదీష్ పని చేశారు. పార్టీ పదవుల గురించి ఏ రోజు ఆశించ లేదన్నారు.వారిని గుర్తించి గౌరవ సీఎం కేసీఆర్ పదవులు ఇచ్చారని, పార్టీ తం పున వారి కుటుంబ సభ్యులకు మేమంతా అండగా ఉంటామన్నారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థిస్తున్నానన్నారు. కుసుమ జగదీష్ ఆశయాలు, లక్ష్యాల వైపుగా మనమంతా మరింత బాధ్యతగా పని చేయాలని, మల్లంపల్లి మండలం చేయడానికి కషి చేస్తానని, ములుగు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా నేను జిల్లాకు వచ్చిన ప్రతిసారి గట్టమ్మ దేవాలయం వద్ద ఆత్మీయంగా అక్కా అంటూ పలకరిస్తూ ఆహ్వానం పలికేవారన్నారు. అభివద్ధి పనులు ముగించుకుని తిరిగి వెళ్ళే క్రమంలో అంతే జాగ్రత్తగా వీడ్కోలు పలికేవారు. అనంతరం మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ జగదీష్ కుటుంబానికి మేమంతా అండగా నిలుస్తామని ఆ కుటుంబానికి ఏ లోటు రాకుండా వెన్నంటే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్.రమణ, శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, శంకర్ నాయక్, రెడ్ కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ సోమ భరత్, మాజీ ఎంపీ సీతారామ్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, జిల్లా జడ్పీ చైర్మన్ లు కుమారి అంగోత్ బిందు, సంపత్, సుధీర్, గండ్ర జ్యోతి, ములుగు గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, జెడ్ పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**33 దేవాలయాలకు దూప దీప నైవేద్యం పత్రాల పంపిణీ: ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**
**కోడవటంచలో ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం**



**నవతెలంగాణ-రేగొండ**

దేవాలయ అభివద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొడవటంచ ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే గండ్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమ్మక్క సారలమ్మ , యాదాద్రి పుణ్యక్షేత్రం వైభోగం యునెస్కో గుర్తింపుతో రామప్ప ఆలయానికి తెలంగాణ రాష్ట్రం ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రేగొండ మండలంలో కొడవటంచ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరింహస్వామి స్వామి వారి కల్యాణ మండ పంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ శ్రీ దివాకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితుల ఆశీర్వదంతో స్వామివారిని దర్శించుకుని, కళ్యాణ మండపంలోపూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన పలువురు ప్రముఖులను సన్మానించిచారు. ఆలయ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సంబరాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ దేవాలయంలో పనిచేసే అర్చకులకు గౌరవ వేతనం అందించడంతో పాటు అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఆలయాలకు ప్రత్యేక శోభ సంతరించుకున్నదని అన్నారు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆలయాలకు ఎటువంటి నిధులు కేటాయించకపోవడంలో అభివద్ధికి నోచు కోలేదని అన్నారు. ముఖ్యమంత్రి సహకారాలతో రాష్ట్రంలోని పలు ఆలయాలకు తలమా నికంగా యాదాద్రి నిర్మాణం చేసుకొని రాష్ట్రంలో ఉన్న ప్రముఖ ఆలయాలకు నిధులు కేటాయించుకొని అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. ఆలయాలకు దూప దీప నైవేద్యం కింద నిధులు కేటాయించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు. గతంలో రూ.6000 కేటాయించగా ఇటీవల రూ.10వేలు దూప దీప నైవేద్యాలకు ఖరారు చేశారన్నారు. మిషన్ కాకతీయ కింద చెరువుల పూడిక తీశారని, మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో అభివృద్ధి చేశారని ఆసుపత్రుల్లో మౌలిక వసతులను కల్పిస్తూ ప్రభుత్వ వైద్య వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగించారన్నారు. అనంతరం బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ చెర్‌పర్సన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. కేసీఆర్ సీఎం అయిన తర్వాత దేవాలయాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, దేవా లయాలకు అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు చెప్పారు. తెలంగాణలో జరుపుకునే ప్రతి పండుగలో సర్కారు సాయం అందించడంలో ముందు వరుసలో ఉందన్నారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఆధ్యాత్మిక శోభను నలదిక్కుల ఇను మండింప చేసేలా రాష్ట్రంలో ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జిల్లాలో కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. అనంతరం జిల్లాలో నూతనంగా 33 ఆలయాలకు ధూప దీప నైవేద్య అమలు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దివాకరన్, ఆలయ కమిటీ చైర్మన్ మాదాటి అనిత కరుణాకర్ రెడ్డి, భూపాల్ పల్లి జడ్పీ చైర్మన్ కళ్ళెపు శోభ రఘుపతి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, ఎంపీపీ లక్ష్మీ రవి, మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, జిల్లా రైతు బంధు కోఆర్డినేటర్ మహేందర్, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్రావు, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, రేగొండ గోరు కొత్తపల్లి మండలాల అధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, ఆలయ ఈవో బిల్లా శ్రీని వాస్, ఎంపీడీవో సురేందర్ గౌడ్, తహసిల్దార్ షర్ఫోద్దీన్, వివిధ గ్రామాల సర్పం చ్‌లు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా ప్రక్రియ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

**నవతెలంగాణ-ములుగు**



ఓటరు జాబితా కు సంబంధించి, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ యస్.క్రిష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం తాడ్వాయి తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్, బూత్ స్థాయి సూపర్వైజర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బూతు లెవల్ ఆఫీసర్స్ నూతన ఓటర్ల నమోదు తొలగింపు సవరణలకు సంబంధించిన ఫారములు6,7,8 అందుబాటులో ఉన్నాయని, అలాగే ఆన్‌లైన్‌లో కూడా అందు బాటులో ఉన్నాయన్నారు. ఎక్కువ దరఖాస్తుల పెండింగ్ ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. డోర్ టు డోర్ వేరి ఫికేషన్ ప్రక్రియలో వేగం పెంచాలని, సేకరించాల్సిన విషయాలపై పూర్తి అవ గాహన ఉండాలన్నారు.అలాగే ప్రజలు ఓటింగ్లో ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా కూడా అవగాహన కలిగించాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ

**నవతెలంగాణ- ములుగు**



పాఠశాల విద్యాశాఖ తెలంగాణ ప్రభుత్వం వారిచే ములుగు జిల్లాలో ఎంపిక చేయబడినటువంటి 264 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 266 ట్యాబ్‌లు మం జూరు చేయబడ్డాయని, వీటిని తెలంగాణ విద్యా దినోత్సవంలో ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా ఐదు పాఠశాలలకు పంపిణీ ప్రారంభించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. ఎంపిక చేయబడినటువంటి మిగతా ఉపాధ్యాయులకు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం పాంశాల విద్య బలోపేతం చేయడానికి ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని వాటిలో మన ఊరు మనబడి ద్వారా 12 అంశాలలో మౌలిక వసతులు, ఉన్నత పాంశాలలో డిజిటల్ విద్యాబోధన, మధ్యాహ్న భోజనంలో వారానికి మూడుసార్లు రాగి జావా పంపిణీ, అదేవిధంగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు.అనంతరం సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు ఎంపిక చేయబడినటువంటి పాఠశాలల ఉపాధ్యాయులకు ట్యాబులు అందించి ఎలా వినియోగించాలో సూచనలు చేయడం జరిగిందన్నారు. ట్యాబ్‌లు వినియోగించడంలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే తనని సంప్రదించవచ్చని వారు తెలిపారు.

## సీఎం పీఎఫ్‌ను రద్దు చేయాలి

**సింగరేణి అద్దె వాహన యజమానులు**

**నవతెలంగాణ-భూపాలపల్లి**

భూపాలపల్లి ఏరియా సింగరేణి భూ నిర్వాసిత అద్దె వాహన యజమానుల సంఘ ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి సింగరేణి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివా సరావుకు కలిసి సమ్మె నోటీసు అంద జేశారు అనంతరం వారు మాటాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు పద్ధతిన అద్దె వాహనాలు నడుపుతూ భూ నిర్వాసితులు నష్టపోతున్నామని ఒకప్పుడు ఆరు సంవత్సరాల కాలపరిమితి ఉండేదని దానిని ప్రస్తుతం మూడు సంవత్సరాలకి తగ్గించిందని వాపో యారు డ్రైవర్లకు సీఎం పీఎఫ్ సమస్య కష్టమైందని దానిని రద్దు చేయాలని, వాహనకాల పరిమితిని కూడా మూడు సంవత్సరాల నుండి 6 సంవత్సరాలకు పెంచాలని సింగరేణిలో వాహనానికి లేదా డ్రైవర్ కు ఏదైనా ప్రమాదం జరిగితే సింగరేణి సంస్థ బాధ్యత వహించి నష్టపరిహారం అందజేయాలని వారు కోరారు. మాడిమాండ్లు వచ్చే నెల ఐదవ తేదీ లోపు పరిష్కరించాలని లేకుంటే అన్ని ఏరియాల్లో భూనిర్వాసిత అద్దేవాహన యజమానులు సమ్మెకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల వెహికల్ ఓనర్స్ అధ్యక్షుడు జాడి అశోక్ ప్రధాన కార్యదర్శి గోన రవీందర్ , కార్యవర్గ సభ్యులు జాపత్రి నరేష్, గుడేపు చందర్, నూనె సంజీవ్, పాత రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

# పకడ్బందీగా అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధ కార్యక్రమాల నిర్వహణ

**నవతెలంగాణ-భూపాలపల్లి**



అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం ప్రగతి భవన్ లో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధత, ఓటరు జాబితా పై జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఓటరు జాబితా రూపకల్పన పై సంపూర్ణ అవగాహన కల్గి పకడ్బందీగా ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న 7 మండలాలో(భూపాలపల్లి, ఘనపూర్, రేగొండ, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, చిట్యాల, శాయంపేట) ఎన్నికల నిర్వహణకు సంబంధించి సంపూర్ణ నివేదిక కల్గి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్ని గ్రామాలు, జనావాసాలు ఉన్నాయి, ఓటర్ల సంఖ్య, విద్య ఉపాధి నిమిత్తం తాత్కాలికంగా వలస వెళ్లిన వారికి వివరాలు, వివాహం చేసుకొని శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలు, 18 నుంచి 19 సంవత్సరాల వయసు ఉన్న ఓటర్ల వివరాలతో నివేదిక తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పకడ్బందీగా రెండో విడత ఓటర్ జాబితా రూపకల్పన కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక తయారు చేయాలని ఆయన సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనలో సర్వీస్ ఓటర్లు, తొలగించిన ఓటర్ల క్షేత్రస్థాయి ధ్రువీకరణ, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ పై ప్రత్యేక దష్టి సారించాలని అన్నారు. ఎలక్టోరల్ జనాభా నిష్పత్తి 70 నుంచి 90 మధ్యలో ఉండాలని, మహిళలు పురుషుల ఓటర్ల నిష్పత్తిలో 950 కంటే తక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాలు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, 1100 కంటే అధికంగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో మగవారి వలస వెళ్లారు అనే పరిస్థితిని పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. మన రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు భారత ఎన్నికల కమిషన్ జూన్ 23న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుందని, దీనికోసం సంపూర్ణ సమాచారంతో సిద్ధం కావాలని అన్నారు. రెండవ విడత ఓటర్ నమోదు కార్యక్రమం కోసం బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే జూన్ 23 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వే నిర్వహించి పోలింగ్ కేంద్రాల వారిగా ఉన్న ఇండ్ల సంఖ్య, సర్వే చేసిన ఇండ్లు, కొత్తగా నమోదు చేయాల్సిన ఓటర్లు, శాశ్వతంగా తొలగించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, ఓటరు కార్డు లో సవరణలు మొదలగు అంశాల పై నివేదికలను ఈ.ఆర్.ఓ నెట్ ద్వారా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాల, వారికి అందించిన నోటీసులు, తదితర పూర్తి సమాచారం సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ లో వచ్చిన దరఖాస్తులు, వాటి పై తీసుకున్న చర్యల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ద్వారా సేకరించిన వివరాలను బి.ఎల్.ఓ యాప్ లో నమోదు చేసేలా చూడాలని అన్నారు. ఓటరు జాబితా లో ఒక ఇంటిలో 6 కంటే అధికంగా ఓట్లు ఉంటే ప్రత్యేకంగా పరిశీలించి ధవీకరించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులు, సెక్స్ వర్కర్స్, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు కల్పన కోసం చేసిన ప్రత్యేక కార్యక్రమాలను వివరించాలని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల నుంచి ఇప్పటివరకు నూతనంగా నమోదు చేసిన ఓటర్ల వివరాలు, ఓటరు జాబితాలో వచ్చిన మార్పులు, తొలగించిన ఓటర్లను క్షేత్రస్థాయిలో జరిపిన ధ్రువీకరణ ప్రక్రియ వాటిపై నివేదిక తయారు చేసి సమర్పించాలని, బూత్ స్థాయి అధికారులకి, వీఆర్వోలకు ఓటరు జాబితా రూపకల్పన ఏరోనేట్ 2.0, బిఎల్. ఓ .యాప్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈసమావేశంలో ఆర్.డి.ఓ. శ్రీనివాస్ భూపాలపల్లి, ఘనపూర్, రేగొండ, టేకుమట్లా, మొగుళ్ళపల్లి, చిట్యాల, శాయంపేట తహసిల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, డి.టి.లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ పోస్టు భర్తీ ఎప్పుడు..?

## టీచర్ లేక మూడు సంవత్సరాలు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో అంగన్వాడీటీచర్ పోస్ట్ ఖాళీ అయి మూడు సంవత్సరాలు అవుతోంది. స్థానిక టీచర్ లేకపోవడంతో పక్క గ్రామాల అంగన్వాడి టీచర్లు నెలల వచ్చి పిల్లలకు, బాలింతలకు ఫీడ్ ఇచ్చి పోతున్నారు.కానీ రోజువారీగా పిల్లలకు నేర్పవలసిన ఆటలు, పాటలు ఇటీవలి కాలంలో ఐసిడిఎస్ వారు అంగన్వాడి పోస్టులు భర్తీ చేయుటకు నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీ ఉన్న చోట్ల భర్తీ చేశారు. కానీ తిరుమలగిరిలోని టీచర్ పోస్ట్ భర్తీ చేయలేదు. అంగన్వాడి టీచర్‌కు సరిపోయిన అర్హత కలిగిన వారు ఎవరు దరఖాస్తు చేయకపోవడం వలననే పోస్టు భర్తీ చేయలేదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం మరొకసారి నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



**అర్హతలు ఉన్న అభ్యర్థి లేకనే భర్తీ చేయలేదు :**

**జయంతి, సిడిపిఓ, కొడకండ్ల ప్రాజెక్టు**

గత కొద్ది కాలం క్రితమే నోటిఫికేషన్ జారీ చేసి కొడకండ్ల ప్రాజెక్టులోని ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టులన్నీ కూడా భర్తీ చేసినాము. పాలకుర్తి మండలములోని తిరుమలగిరి గ్రామమునకు అంగన్వాడి టీచర్ పోస్ట్ కు ఎవరు కూడా తగిన అర్హత గలవారు దరఖాస్తు చేయనందుననే అక్కడ టీచర్ పోస్ట్ చేయలేదు. కొద్ది రోజులలోనే నోటిఫికేషన్ జారీ చేసి తగిన అర్హత గలఅభ్యర్థిని నియమిస్తాం.



**టీచర్ లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉంది :**

**ఆయా, గాదరి ఎల్లమ్మ, తిరుమలగిరి**

టీచర్ లేకపోవడం వల్ల వంట చేయడం, గర్భిణీలకు బాలింతలకు సమాచారం ఇవ్వడంతో పాటు పిల్లలను క్రమశిక్షణగా కూర్చుండ పెట్టలేకపోతున్నా. టీచర్ లేక రెండు సంవత్సరాలు దాటింది.



**కోతి ఉమ, చైల్డ్ మదర్**

అంగన్‌వాడి సెంటర్లో టీచర్ లేకపోవడం వల్ల పిల్లలు రెగ్యూలర్‌గా సెంటర్ కు వెళ్లలేకపోతున్నారు. వెంటనే టీచర్‌ను నియమించాలి. పక్క గ్రామాల టీచర్లు ప్రతినెల వచ్చి ఫీడ్ ఇస్తున్నారు.



**చెరుపల్లి మమత, చైల్డ్ మదర్**

సెంటర్లో టీచర్ ఉన్నట్లయితే పిల్లలు రోజు పద్ధతి ప్రకారం ఉండేవారు. పిల్లలను వదిలి మేము పనులకు పోతే పిల్లలు గాలిగా తిరుగుతున్నారు. అధికారులు అంగన్ వాడీ టీచర్‌ను నియమించాలి.



**తగిన అర్హతలు ఉన్న అభ్యర్థి ఉన్నను నియమించలేదు :**

**బక్క పుల్లయ్య, సర్పంచ్, తిరుమలగిరి**

ఐసిడిఎస్ వారు నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు రిజర్వేషన్ ప్రకారం ఉన్న అభ్యర్థి దరఖాస్తు చేసింది. దరఖాస్తు చేసిన తర్వాత నాలుగు నెలలకు ఎంక్వయిరీకి వచ్చారు. దరఖాస్తు చేసిన నాటికి నిబంధన ప్రకారం మూడు నెలలు వయస్సు అభ్యర్థికి తక్కువ ఉన్నదని అన్నారు.వాస్తవంగా ప్రభుత్వము ఖాళీగా ఉన్న అన్నిచోట్లఅంగన్వాడి సెంటర్లలో భర్తీ చేసే నాటికి అభ్యర్థి వయసు సరిపోయింది. కావాలని తిరుమలగిరి పోస్టు భర్తీ చేయకుండా వదిలి పెట్టారు. ఇప్పటికైనా ప్రత్యేకంగా నోటిఫికేషన్ జారీ చేసి తిరుమలగిరి టీచర్ పోస్టు భర్తీ చేయాలి.

# సీఎం కేసీఆర్ చొరవతోనే ఆలయాలకు మహర్దశ

## దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్

నవతెలంగాణ-నర్సింహులపేట

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఆలయాలకు మహర్దశ సంతరించుకుందని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆలయ చైర్మన్ బొల్లం రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం దేవాలయాల ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సింహులపేట మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ రాజరాజేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ గోపయ్య అంకాలమ్మ తిరుపతమ్మ దేవాలయాల నందు మహబూబాబాద్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు నందనం కవిత ఆదేశాల మేరకు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నందనాచార్యులు, కుమారా చార్యులు, శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రధానార్చకులు దేవేంద్ర శర్మ,శ్రీ గోపయ్య తిరుపతమ్మ తల్లి ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మహేష్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రం సుభిక్షం కోసం ప్రత్యేక హెూమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితోనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ఆలయాలకు హిందూదేవాలయాలకు, చర్చిలకు, మసీదులకు ప్రత్యేక నిధులను సమకూర్చి అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు. అందుకు ఉదాహరణ యాదాద్రిలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని చాలా వైబోపేతంగా అభివృద్ధి చేశారని అన్నారు. అన్ని మతాలకు సమానంగా దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ చొరవ చూపిస్తున్నారని ఆయన అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో కొన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేసిన ఘనత ఒక ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు దక్కిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల రజితా రెడ్డి, ఆలయ పాలకవర్గ సభ్యులు కోదుమూరి వెంకన్న, తాడబోయిన వెంకన్న,మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు కాలసాని దామోదర్ రెడ్డి,తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త రవీందర్ రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ కాలసాని వెంకట్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,గ్రామ ఉప సర్పంచ్ కర్ల నాగన్న, మండల యూత్ మాజీ అధ్యక్షుడు బండి రమేష్, ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మంద వెంకన్న, మండల ఆర్యవైశ్య సంఘంఅధ్యక్షుడు చౌడవరపు శ్రీనివాస్,ఆలయ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, రికార్డు అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఎంపీడీఓ రామకృష్ణ హత్యలో రాజకీయ కుట్ర

## ఎంఎస్‌పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

దళిత రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణ హత్యలో రాజకీయ కుట్ర దాగి ఉన్నదని, దళిత అట్టడుగు పేద వర్గాల పక్షాన తమ వాయిస్ను వినిపిస్తూ చైతన్యం చేస్తున్న తనను తమ ఆగడాలకు అడ్డువస్తున్నారనే కుట్రతోటే సుఫారీ గ్యాంగ్‌తో కిడ్నాప్ చేసి హతమార్చడం దారుణమైన చర్య అని, హత్యకు కారకులైన సూత్రధారులను పాత్రధారులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, ఘటన జరిగిన చోటే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పరచి విచారణ జరపాలనీ మహాజన సోషలిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ డిమాండ్ చేశారు. బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో హత్యకు గురైన దళిత రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణ కుటుంబాన్ని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటి బృందం స్థానిక ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్, వీహెచ్‌పీఎస్ నాయకులతో కలిసి స్వగృహంలో పరామర్శించి ఘటన వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కిడ్నాప్‌కు గురైన రోజే కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు తీసుకొని సత్వరమే విచారణ జరిపితే అనుమానితులను అదుపులోకి తీసుకుంటే హత్య జరిగేది కాదని అన్నారు.

కుటుంబ సభ్యుల అభిప్రాయం మేరకు ఈ హత్య ఎమ్మెల్యే ప్రోద్బలంతో తన అనుచరవర్గం పాల్గొన్నారని, హత్యతో సంబంధం ఉన్న వారిని గుర్తించి శిక్షించాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించి హత్యకు పరోక్షంగా సహకరించిన ఎస్ఐ, సీఐలను స్పస్పెండ్ చేసి నిందితుల జాబితాలో చేర్చి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేసును ట్రాక్స్ ఫోర్స్‌తో నిష్పక్షపాతంగా విచారణ జరిపిన సీపీ రంగనాథ్‌కు ధన్యవాదాలు తెలిపారు. న్యాయం జరిగేంత వరకు రాజకీయ జోక్యాలకు తలోగ్గకుండ బాధిత కుటుంబానికి అండగా ఉంటారని విశ్వసిస్తున్నామని, బాధిత కుటుంబానికి భరోసా కల్పించేలా న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దళితులపై హత్యలు ఆగాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ పోరాటాలను ఉదతం చేస్తామని, ఉద్యమ కార్యాచరణ రూపొందించి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధపడుతామని హెచ్చరించారు.ప్రభుత్వ స్పందించి కఠినంగా వ్యవహరించాలని కోరారు.

ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మందకుమార్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో దళితులకురక్షణ లేకుండా పోయిందని, సుపారి ఇచ్చి పట్టపగలే కిరాయి హంతకుల చేత హంతమొందించే రోజులు వచ్చాయని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించి బాధితులకు న్యాయం జరిగేంతవరకు మహాజన సోషలిస్టు పార్టీ అండగా ఉంటుందని, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దళితులు, పేద ప్రజల పక్షాన హత్యలు, దాడులకు వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు.

ఈకార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్‌పీ పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తల్లపల్లి కుమార్,ఎంఎస్‌పీ జిల్లా నాయకులు ఆల్వాల నర్సింగరావు, గుర్రం శ్యామ్‌సన్, సందేన రవీందర్, జెరిపోతుల సుధాకర్, ఎంఆర్‌పీఎస్ జిల్లా కో కన్వీనర్లు బోట్ల మహేష్ మాదిగ, ఇనుముల అనిల్ మాదిగ, ఎంఎస్‌పీ మండల నాయకులు రాడపాక ఆదాం, అల్వాల అనిల్ కుమార్, అల్వాల రాజు,చిరంజీవి నల్ల అంజయ్య, తుర్కపల్లి శ్రీనివాస్, శ్రీపతి ప్రశాంత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం













నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రపంచ మానవాళి ఆరోగ్యానికి యోగా గొప్పవరం అని మహబూబాబాద్ సబ్ జైలు జైలర్ మల్లెల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సబ్ జైలులో యోగా తరగతులు నిర్వహించారు. జైలర్ మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో యోగా గురువు ఉమ్మగాని అరుణ్ కుమార్ విచారణ ఖైదీలకు, జైలు సిబ్బందికి యోగాశిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా అనేది మానవ దైనందిక జీవితంలో భాగం కావాలన్నారు. పూర్వకాలం నుండే మనదేశంలో ప్రసిద్ధిగాంచిన యోగాను ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన ప్రపంచ యోగ దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి గుర్తించడం భారతీయులందరికి గర్వకారణం అన్నారు. మానవ వ్యక్తిత్వ వికాసానికి, మానసికొల్లాసానికి, రోగనిరోధక శక్తి పెంపొందడానికి యోగా పరిపూర్ణమైన దివ్యఔషధం అని అన్నారు. ఈకార్యక్రమంలో సిటిజన్ ఫోరమ్ సభ్యులు శంతన్ రామరాజు, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు :** తొర్రూర్ పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం బిజెపి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ లో యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య మాట్లాడుతూ ఉరుకులు, పరుగుల జీవితంలో నేడు ప్రతి ఒక్కరూ తీవ్ర ఒత్తిడికి గురికావడం జరుగుతుంది అని, వృత్తిలో ఒత్తిడి,ఉద్యోగంలో ఒత్తిడికి గురై అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, పాలకుర్తి నియోజక వర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా నాయకులు జలగం వెంకన్న, అలిసేరి రవిబాబు, మంగళపళ్ళి యాకయ్య,పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్,గట్ల భరత్, కుమ్మరి కుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్, రిషికేష్, రాజగోపాల్, శశి పాల్గొన్నారు.

**లింగాలఘనపురం :** యోగాతో మనశ్శాంతి ఏకగ్రత లభించిందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రగతి నివేదిక యాత్ర, పల్లె నిద్ర, రచ్చబండ కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9 సంవత్సరాల చేపట్టిన అభివృద్ధి ప్రజలకు వివరించారు. గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలు అక్కడే పరిష్కరించారు.ప్రపంచయోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, నెల్లుట్ల గ్రామంలో ఎమ్మెల్యే రాజయ్య గ్రామస్తులతో కలిసి యోగా చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, నియోజకవర్గ మహిళా ఇన్చార్జ్ గుడుగుల భాగ్యలక్ష్మి, నియోజకవర్గ బీసీ సెల్ కోఆర్డినేటర్ గుర్రం బాలరాజు, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జగ్గం ఆనంద్, మార్కెట్ డైరెక్టర్ గువ్వల రవి, శాఖ అధ్యక్షులు మోటే వీరస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల రాహుల్, మారబో యిన సందీప్ గండి శీను, నల్ల కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

**గూడూరు :** అంతర్జాతీయ యోగాడే కార్యక్రమం సందర్భంగా గూడూరు మండల కేంద్రంలోని తెలంగాణ ఆయుష్ ప్రభుత్వ హెూమియో డిస్పెన్సరీలో ఘనంగా యోగ డే కార్యక్రమాన్ని నిర్వహించారు హెూమియో డిస్పెన్సరీ వైద్య అధికారి ఆర్.రజిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని పాలవూరు ప్రముఖులు హాజరయ్యారు యోగ వల్ల కలిగే ప్రయోజనాల గురించి వైద్య అధికారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్, గూడూర్ సర్పంచ్ నునవత్ రమేష్, గ్రామ కార్యదర్శి భీమా నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**నర్సింహులపేట :** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యమని పడమటిగూడెం గ్రామ సర్పంచ్ జొన్నగడ్డ యాదలక్ష్మి అన్నారు. బుధవారం నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం గ్రామంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని పాఠశాలలో యోగాసనాలను వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, అంగన్వాడీలు,ఏఎన్ఎంలు,ఆశాలు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

**పెద్దవంగర :** నిత్యం యోగ సాధనతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని బీజేపీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లందాసు బిక్షపతి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం, అవుతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాలో సూర్య న ఎస్కారాలకు ప్రత్యేకత ఉందన్నారు. మనిషిలో తేజస్సు, కండర పుష్టి ధడత్వం, రక్త ప్రసరణ, చర్మ సౌదర్యం, అతి బరువు తగ్గిస్తున్నదని, నరాల వ్యవస్థను క్రమబద్ధీకరిస్తుందన్నారు. ఇళ్లల్లో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, సాయిని ఝాన్సీ రవి, తలారి సోమయ్య, జలగం ఆనంద్, కట్టోజు భాస్కర్, కోట కుమార్ తదితరులు పాల్గొన్నారు.